శ్రీ

చింతామణి.

ఇది మాసమునకొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౫.] రాజమహేంద్రవరము. మన్మథసంవత్సర చైత్రమాసము. [సంచిక. ౧౦.

లక్ష్మీనారాయణవిలాపము. (౪౫౬-పుట శేషము)

బ్ర— (తనలో) అయ్యయ్యో! భార్యయందలి మోహాతిరేకంబున నిట్లువచ్చితి. ఈపాటి కోట్లకొలఁది జీవరాసులు సృష్టింపఁబడవలసియున్నను నా యాలస్యముచేతనే నిలిచిపోయినవి. నాకొక్క నిమేషమైనను దెఱపిలేదు. రాత్రియందైనను దీనితోనే సరిపోవుచున్నది. నా హృదయేశ్వరితో నొక నిమిషమైన స్వేచ్ఛగా నుండ వలనుపడకున్నది. నేను జన్మించినదిమొదలు వనితా సౌఖ్యమెట్టిదో యెఱుఁగను. నాతోడివాఁడగు మహేశ్వరుం డెప్పుడును భార్యతోఁ గలిసియుండును. ఎవరి కెద్ది ప్రాప్తమో యద్దియేకాని రెండవది లభింపదు. ఇట్టివానికి నాకు సృష్టికర్తృత్వ మేమిటికి! (ప్రకాశముగా)

గీ. తండ్రి! నీయాజ్ఞ దాఁటంగఁదరమె నాకు । నైన నీ ముద్దుకోడలు కాననమును
బట్టిపోవుచు నుండంగ నెట్టకేల । కూఱడించి నేఁ గొనివచ్చుచున్నవాఁడ.

వి— (ఆశ్చర్యముతో) సరస్వతీ! అడవులవెంబడి పోవునంత కష్టము నీకేల సంభవించెనమ్మా?

స— (నమస్కరించి)

క. మామా! యేఁ బడుబాధల। నేమని వచియింతు నగల నిడెద మటంచున్
మామకదేహంబిప్పటి। ధీమహితులు గాయపఱచి తిరుగుదు రెలమిన్.

వి— అవును. నిజమే. నీవరుఁడేమనుచున్నాఁడు? తనయా—!

బ్ర— ఆఁడుబుద్ధి యగుటచే వెఱ్ఱియూహ నైకొనినదని యిట్లంటి.

"గీ. కటకటా! నీదుబుద్ధి బంగారుగాను । బోసఁగఁజూపితి వీవాఁడుబుద్ధితుదకుఁ
గానికారణ కిదియొక్క కారణంబె। తొడవులిడుట కష్టముగానివిడుచు టెంత."

వి— గీ. పుత్ర! యెంతటి వెఱ్ఱి విభూషలిడుట । సాధ్యమైనంతమాత్రాన స్వల్పముగ ని
డవలెఁగాని బంగారుగొడ్డలియు నగయె। యంచు నిదుదురె మానవులంగనలకు.

నిజముగా విచారించినయెడల నలంకారములు స్వభావ విరుద్ధములుకాక యొప్పిదముగా నుండవలయు—

స— (దీనత్వముతో)

"రమణీయోక్తులచేత నర్థగుణ సారస్యంబు గల్పించుచుం
దమి నా యంగచయంబున స్సహజసౌందర్యంబు పెంపొందఁ గొం
చె మలంకారములుంచి తొల్లిటికవుల్ చేష్టాచమత్కార భా
గ్యము హెచ్చింపుచుఁ గొంతకాలము ననున్ గాపాడి రర్థక్రియన్.

చ. అటు సుఖియింపుచుండఁగ మదాస్యమునందు నిరర్థకంబులై
పటపటలాడు శబ్దములు బల్మినిబెట్టి రసంబు నెట్టి యు
క్కుటికములే కలంకరణకైతవముంగొని మేనుకుట్టి యి
ప్పటిఘను లార్తిఁబెట్టెదరు ప్రాణముదీసి ననున్ గలంచుచున్.

వి— వీనింగూర్చి నీ యభిప్రాయమేమి? పుత్రకా!

బ్ర— "ఉ. ఇప్పటి చిత్రవస్తుతతు లిప్పటి రాజదలంక్రియావళుల్
నిప్పటి వాక్యధోరణులు నిప్పటి నవ్యవిశేషవర్ణనల్
నిప్పటి చారుశయ్యలును నిప్పటి భవ్యపదార్థసంతతుల్
నిప్పటి పాకవైభవము లేర్పడఁ బూర్వు లెఱుంగనేర్తురే!

(నగల విషయంబున)

గీ. తనువునిండను భూషలు దాల్చితిరుగు । కాంత కించుకకష్టంబె కానుపించు
గాని కన్నులపండువుగాఁగఁ జూచు । జనులకద్దాన సంతోషఖనిలభించు."

వి—గీ. సుత! యెఱుంగవె యిప్పటిచోద్యములనె। నూతనజలంబు బరుగుదెంచి ప్రాఁతనీటిఁ
దోడుకొనిపోయి నట్లయ్యెఁ దొంటిరమ్య । కల్పనలుగూడ నవిధేయకవులకతన.

ఎట్లంటివేని, పూర్వకవు లప్పటికాలము ననుసరించి మనోహరముగా స్వల్పాలంకారములతోడనె నిండించెడివారు. ఇప్పుడు, నీవు చెప్పినట్లు చిత్రము లెక్కుడైనకొలఁది నా చిత్రముల నిముడ్చుటకై యిప్పటి కవులు వాణిచెప్పినట్లు 'పటపటలాడు శబ్దములు బల్మినిబెట్టుట' చేఁ గవిత్వము రసహీనమగుటయేకాక యీ సరస్వతి యిట్లు బాధపడుచున్నది. ఇదిగాక, ఓ బ్రహ్మ! నీవు చెప్పిన పద్యములోనే యసమర్థతయు, కు సంధులనుగూడఁ గాన్పించి రసిక పురుషుల చెవులనే వేధించుచున్నవి. ఇఁక వాణికి నొప్పి కలిగించుట యబ్రమా? ఇఁక నగల విషయమై నీవు చెప్పినమాట విచారించఁగా,

క. పరిశుభ్రంబగు వస్త్రం। బు, రవికయు సముచితములగు భూషలుగల సుం
దరితో నెనయగుదురె మే । న రహించెడెదు నట్లు పెక్కునగలుగల సతుల్.

ఈ భేదము నీవు చెప్పినట్లు 'కాని కన్నులుగలవారు' తప్ప జ్ఞానదృష్టిగలవారెవ్వరు నామోదింపరు.

స— చ. వలియగుటన్ దడాఙ్గఁగడువన్ వెనుదీసి మనోవిచార సం
గతి విడనాడియున్నటులు గన్పడి వచ్చుచునుంటిఁ గాని మా
మ! తనువుడస్సె, సంతసము భ్రమ్గ్గెను, దుష్టులచేతఁ జిక్కితిన్,
ధృతియడఁగెన్, భవత్కరుణ యేర్పడఁబోవును నన్ను మాధవా!

వి—తనయా! నీవు చెప్పుమాటలు సయుక్తికములుగా నుండలేదు. ఇఁకఁ జెప్పఁబోవు మాటలు వినుటకు నాకును, జెప్పుటకు నీకునుగూడ నాలస్యమగును. కావునఁ దుదకేమిచెప్పితివో వాకొనుము.

బ్ర— ఓ తండ్రీ! ఈ నాతి నవనాగరికులచెంత కేగఁ బ్రయత్నించినందున నేను వారించి వారినిగుఱించి కలిగెడి బాధలు కొన్ని చెప్పి తుదకిట్లంటి,

తే. గీ. తెలివియుండిన నిప్పుడే తేజమొప్ప। నవ్య వైభవసంపాదనంబుసలిపి
లోకమెల్లను మెచ్చంగఁ బ్రాకటముగ। నేలవచ్చును నేలను నెలఁతనీవు.

వి— (చెవులుమూసికొనుచు)

ఓరి బ్రహ్మా! నీవుచెప్పిన పద్యములోనే తురీయపాదమున యతి నీమతి గతించుటచేఁ గాఁబోలు నియతిదప్పి, యతివలెఁగాన పాలైనది. నీమాటలు వినఁగూడదు. నీవు చెప్పినవానిలో విశేషముగా నిట్టి యపప్రయోగములే కానంబడుచున్నవి. చేతఁ గానిపనికిఁ బూనుకొననేల? ఇట్టి యపూర్వప్రయోగములచే వాణిని బాధింపనేల? ష్టడైన నిట్టి పనుల జోలికిఁబోక నీ యుద్యోగమును జూచుకొనుము. పూర్వ ాగరికులు పూర్వనాగరికులే కాన నవనాగరికులచెంత నుంటయే మేలు. వారి లన నేకదా, పత్రికాపుత్రికలు, నాటకనర్తనములు, బహు దేశభాషాభ్యాసములు, వివిధశాస్త్ర వ్యాపనములు, హాస్యరస విశేషములు, వచనకావ్యములు బయలు వెడలినవి! ఇఁక నేమియుఁ బలుకక నీస్థానంబునకుఁ బొమ్ము.

— (తలవాల్చి యూరకున్నాఁడు.)

వి— (అధికానుకంపతో)

కుమారకా! నీకుజ్ఞానముకలుగనిట్లుపదేశించితినుమీ! మఱియొకలాగున నెంచకుమీ!

బ్ర— (విచారముతోఁ బోవుచున్నాఁడు.)

న— మామా! నా కేమియాజ్ఞ?

వి— సీ. భారతీ! నీకు నికారంబులేకుండ నవనాగరికులచెంతనె వసింపు,
పటువైన నీకు సౌఖ్యం బమితంబుగాఁగలుగు నింతియెకాక ఘనులువారు,
శారీరశాస్త్రముల్ సలిపి నరాళి కారోగ్యమొసంగెదు రూఢమతులు,
ప్రకృతిశాస్త్రంబులు వ్రాయనేర్పరులు జ్యోతిశ్శాస్త్రముల్ వ్రాయు ధీరమతులు

సర్వజన సుబోధసరణి సరసవచన । కావ్యములు నాటకంబులు భవ్యహాస్య
భాషణగ్రంథములు దైవభక్తిఁదెలుపు । పాత్రములు చేయుచుందురో పుణ్యశీల!

స— (సంతోషముతోఁ బోవుచున్నది)

వి— (నారదునివంకఁజూచి)

గీ. పౌత్ర! సహచరమానుల వదలినావు । కీర్తనంబులుమాని యిట్లార్తితోడఁ
గానసంబున నొంటరిగాఁ దిరుగుచు। నుంటివేల? శుష్కించె నీయొడలిపెంపు!

నా— (విషాదముతో)

క. తాతా యిప్పుడు నా సం । గీతము వినువారులేరు కృత్రిమవేశ్యా
గీతములె స్వాదువచనము । లైతగఁ జిక్కితిని దాన నత్యంతంబుగ.

గీ. దీనిఁగూర్చి యమిత దీనత్వమున నావు । తండ్రితోడఁజెప్పఁ, దగినశిక్ష
చేయనేర కెవ్వియో యసందర్భపు । మాటలల్లిచెప్పి మగుడఁబుచ్చె.

వి— ఏమిచెప్పినాఁడు?

నా— "గీ. కలదె సంబంధమేట మానగానములకు
మాని యఱచినమాత్రాన గానమగునె—"ఇంకను జెప్పఁబోవుచుండఁగా,

వి— చాలు. చాలు. వానిమాటలు వినినచో దేశము బాగుగా వృద్ధియగునని తోఁచుచున్నది. మానము కాపాడుకోలేనివారి గానములందు దృష్టియుంచిరేని దుర్గఁసహ్యకరములగు వారల మానములయందును దృష్టి తగులునను మాట మఱచిన భక్తులు సయితము వారలవలలలోఁ జిక్కి చెడిపోవుదురని యతనికిఁ దోఁపఁగాఁబోలు! కన్నులు మూసికొని సత్యలోకమందున్న యతనికిఁ దెలియనిచో మలోకంబునకువచ్చి, వైజయంతీవిలాసము, గణికాగుణ ప్రవర్తనతారావళి, లోఁగ్రంథములఁ జూచికొమ్మని చెప్పుము. పడుపు పడఁతులపాటలవలననేగాని వాఁరక్తిగలుగదాయేమి? రక్తికై పాడెదరో లేక తమ్ముఁ జూడవచ్చిన జనులను బాడచేయుటకై పాడెదరో వానికిఁదెలియదయ్యెను. పూర్వము ఋషీశ్వరుల తపస్సులు చెడఁగొట్టుచుండిరని విని మఱచెనా? అయ్యయో! వానికి మతి భ్రమించినదిగాఁబోలు! సరస్వతి నెవ్వియో వెట్టి మొట్టిమాటలచే నూరార్చితిమిగదా, వీనిఁగూడ నట్లే యూరార్చెదమని చెప్పిన మాటలుగాని దూరదృష్టి విచారించి చెప్పిన మాటలుగావు. వెలయాండ్ర మాయలు బ్రహ్మకును దెలియ శక్యములుకావుగాఁబోలు! ఓరి బ్రహ్మ! నీకా రసికత్వమం దిష్ట మెక్కుడైనట్టున్నది! వేశ కెంతమాత్రమును సంగీతమునం దాసక్తియుండునే? వారాంగన లెంతసేఁ జూడవచ్చినవారిని దమ వలలలోనం బడవైచి నిర్ధనులఁ జేసి విడువనేచూ

అట్టి కులటల నాటపాటల కేర్పఱచి శుభకార్యములయందు గౌరవించేచుట నిట్టి యవస్థ యీదేశంబునకు సంభవించెను. నీ బోధలు వినినయెడల జనులు దుర్మార్గులగుట కెంతమాత్రము సందియములేదు. ఓ బ్రహ్మా! ప్రతిప్రచారములోను నీవే కల్పించుకొని వచ్చుచున్నావు! ఏమి నీ మందబుద్ధి! చిత్రముగానున్నది! కల్లుఁద్రాగఁగూడదనియు, జూదమాడఁగూడదనియు, నబద్ధమాడఁగూడదనియు, దొంగతనము సేయఁగూడదనియు నెవ్వరైన ననినచో నిఁక నవన్నియుఁ గూడునని యుపదేశింతువేమో! ఓ నారదా! మతిమాలిన వానితోనేమి? కొద్దికాలములోనే దేశము బాగుపడఁగలదు. అప్పుడు నీవు సుఖింపవచ్చును. ప్రస్తుత మెక్కడికైనఁ బొమ్ము. నేనును బోయెదను. మిమ్ముల నందఱిని జూచివచ్చితినని నా ప్రాణనాయకియగు లక్ష్మికిఁ జెప్పవలయును. లేనిచో నాపె విచారించుచుండును.

(అని యిరువురును నిష్క్రమించుచున్నారు.)

కృతివిమర్శనము.

బాలిక:— గంజాము మండలములోని శ్రీకాకుళము పట్టణమునందు క్రిందటి నెలలో నుద్భవించి బయలువెడలుచున్న "బాలిక" యను మాసపత్రికయొక్క ప్రథమ సంచిక మా కార్యస్థానముంజేరినది. ఈపత్రిక మండల న్యాయస్థానములో న్యాయవాదిగానుండు మ-రా-శ్రీ సంగీతరావు బాపిరాజు పంతులుగారిచేఁ బ్రచురింపఁబడుచున్నది. విజ్ఞాపనయందు 'స్త్రీల కనుకూలమగు వృత్తాంత పత్రికలు మనదేశములో మెండుగా లేవు. ఇట్టి కొరత నివారింపఁ దలఁచి మేము 'బాలిక' యను పేరిట నొక వృత్తాంతపత్రిక యీనెల లగాయతు ప్రచురింపఁ బూనుకొంటి' మని పత్రికాధిపతులు వ్రాసియున్నారు. వీరి యుద్యమములు నిర్విఘ్నములుగాఁ గొనసాగుఁగాత! మాకందిన సంచికయందు నూతనాంశము లెవ్వియును గానరావు. జంతుస్వభావచరిత్రము, నీతి కథలు పండిత రామాభాయి మొదలగు ఘనతకెక్కిన స్త్రీలచరితలు మొదలగు విషయము లిదివఱకే చింతామణి మొదలైన పత్రికాముఖంబులఁ బ్రకటింపఁబడి యున్నవి. వర్తమానమందుఁగూడఁ బ్రచురింపఁబడుచున్నవి. ఇట్టి స్థితిలో నవీన పత్రికాధిపతులు నూతన విషయములఁగూర్చి వ్రాయుచున్నయెడల నెక్కువ లాభకారి యగునని మా యభిప్రాయము హిందూసుందరుల విద్యాభివృద్ధికై బయలువెడలిన యీ 'బాలికా' రత్నంబు దినదినప్రవర్ధమానమై నిండుజవ్వనమునంది తేజరిల్లుఁగావుత!

నష్టదిన ప్రకటన.

గీ. పోయెఁబోయెను బోయెను బోయెఁబోయె । స్వర్గమున స్థాపితంబయి వరలుచుండు
జీవగిరిఁ ద్రవ్వితెచ్చిన చిత్రమైన । విలువలేనట్టి యామణి వెడలిపోయె.

గీ. అమ్మణికిఁ దేట వజ్రమ్ము లఱువదియయి। యొప్పెఁ బెద్దవి యందు నొక్కొక్క వజ్ర
మున కఱువదేసి చంచలమ్ములును జిన్న। చిన్నవియునైన వజ్రముల్ చెలఁగుచుండె.

గీ. పోయెఁబోయెను బోయెను బోయెఁబోయె। వెదుకఁగా దానికొఱకది వృథయవృథయ
అకటకట విల్వలేనట్టి యట్టిమణి యిఁక । నెన్నఁడును నాది కానేరదేమిసేయ.

గీ. దానికై పారితోషమ్ము నీను నేన । దెట్టులంటేని యీయసు వేగుదాఁక
మరల రాకుండ దొంగిలింపంగఁబడియె । దివ్యకృపలబ్ధమైన యా భవ్యమణియు.

గీ. ఐనను జీర్ణవస్త్రంబు లకటవేడు । తెఱఁగునను దేహములువీడి దేహులెల్ల
మృతిగనిన జీవులను విమర్శించువాని । చేతిలో నాదుమణిఁ గందుఁ జిత్తములుఁక.

గీ. ఏమిచేసితి నీమణి నెందుఁబాఱ । వైచితివి సాధ్యమదికాద వసుధవారి
కనుచు నాజీవునడిగిన నతని కాతఁ। డేమి ప్రత్యుత్తరంబప్డు డియ్యఁగలఁడు.

తా. ల. న.

సంస్కృతాంధ్రపండితుఁడు.

[పండితుఁడును కపటశిష్యుఁడును ప్రవేశించుచున్నారు.]

పండి—మన పాండిత్యముం గనఁబఱిచి పరివృఢుని మెప్పించి సింధురముం బడసితిమికదా?

శిష్యు—పరివృఢుడేమిటి? సింధూరమేమిటి?

పండి—పరివృఢుఁడన్నం బ్రభువు. నీవు వట్టి శుంఠవు. సింధూరమూకాదు సింధురము;
సింధురమనఁగా దంతి.

శిష్యు—ఓహెూ! మీరు రాజుగారివద్ద యేనుఁగును బహుమానం పొందినమాటా చెప్పతూవున్నారు? పెళ్లిచేసుకునీ బ్రహ్మచర్యమే అన్నట్టు, మీకింత పాండిత్యం వుండీ యితరలకు తెలిసేటట్టుగా మాట్లాడలేరేమయ్యా?

పండి—నీవు పరమశుంఠవు. పాండిత్యప్రభావము నీకుం దెలియదు. రసజ్ఞులైనవారే మా వాక్యసారస్యమును గ్రహించి యానందింతురు. మన సంతోషవార్తను వేగిర మేగి గృహిణీరత్నము కర్ణముల కుపాయనముగాఁ దెల్పఁగలవాఁడను.

శిష్యు—(తనలో) పాపము! భగవంతుఁ డీయనకు భాషను ప్రసాదించినా కానీ దాని ప్రయోజనమును చెరిచి యితరులకు మూగవాళ్ళతో మాట్లాడుతూవున్నట్టు తోపిస్తూవున్నాడు.

పండి— ఓసీ! ఓసీ! కవాటంబు తెరువుము.

భార్య— (తలుపుతీసి సంతోషముతో) రాజుగారి దర్శనము చేసినారుగదా యేమి బహుమతీచేసినారు?

పండి— హస్తి హస్తి.

భార్య— (అర్థము తెలియక) మీకెక్కడి హత్యవచ్చింది? ఏమిటో తిన్నగాచెప్పండి.

పండి— చేగల మెకము. చేగల మెకము. ఇదిగో నావెంటవచ్చినది.

భార్య— మెకమంటే పెద్దపులికదా? ఇది యేమిచెయ్యఁగల మెకము? మిమ్ము హత్య చేయునా? ఆ దుష్టమృగము హత్యచేయడానికై మీవెంటపడ్డదా? (అని తత్తర పడసాగెను.)

పండి— గజము గజము.

భార్య— ఇక యేమిచేతును? ఆ మృగము గజముదూరములోనే వున్నదా?

పండి— భద్రము. భద్రము.

భార్య— (జాగ్రత్తగా నుండుమన్నాఁడనుకొని జడిసి మాటాడ నోరురాక నిశ్చేష్టితు రాలై నిలుచుండెను.)

పండి— కరి. కరి.

భార్య—అయ్యో! మిమ్ము కరిచిందా? కరిచిందా? ఇక విధవరికం నేనెట్లాభరిస్తాను? (అని పెద్దపెట్టున నేడ్చెను.)

[ఆ యేడుపు విని చుట్టుపట్లవారందఱును పరుగెత్తుకొని వచ్చుచున్నారు.]

పండి— ఏమియు భయములేదు. వారణమే; వారణమే.

భార్య— (తెలివితెచ్చుకొని) యింతమంది రావడంచేత భయం నివారణమయినదా? మిమ్మల్నెక్కడ కరిచింది? పెద్దగాయం కాలేదుకదా?

పండి— ఓసి నిర్భాగ్యురాలా! నీకింకను తెలియలేదా? రాజుగారు మన కేనుఁగును బహుమానమిచ్చినారే.

భార్య— ఓహో! యీమాట మొదటనే చెప్పరాకపోయిందా? ఆరునెలలు సాము చేసి మూలనున్న ముసలిముండను కొట్టినట్టు చిన్నప్పటినుంచీ నేర్చుకున్న మీ పాండిత్యం అంతా వంటయింట్లో కుండలకాడ చదువేమో యెఱుఁగని నాముంద ఱనే కనఁబర్చినారు.

పండి— కానిమ్ము. వేగము పాదప్రక్షాళనమునకు నుదకముం గొనిరమ్ము.

[వ్యాకరణజ్ఞానమునంతను స్త్రీలవద్దనే కనఁబఱిచినందునకు సంతోషించుచు నందఱును నిష్క్రమించుచున్నారు.] వివేకవర్ధని....౮౦.

ప్రాఁతత్రాడు.

గీ. బాలురిద్దఱు ముష్టికై బైలువెడలి
పొలములో నీవలావల బురదతోడ
నిండియున్నట్టి గట్టుపై నుండి చనఁగఁ
గంటి కొకత్రాడు ముందఱఁ గానఁబడియె. ౧.

గీ. దారి నడుమను గనఁబడ్డ త్రాటికొఱకు
నుభయులును ముందువంకకు నొక్కసారి
పాఱి గిరిగహ్వరంబులు మాఱుమ్రోయ
నాది నాదని యఱచుచు వాదులాడి. ౨.

గీ. త్రాడు చెఱియొక్క కొనను హస్తమునఁబట్టి
యొండొరులఁ దిట్టుకొంచును హుమ్మటంచు
బలముకొలఁది నిద్దఱుఁ దనవంక కద్ది
లాగి పెనఁగంగఁజొచ్చిరి లావుమెఱసి. ౩.

గీ. ఇట్లు రోషంబుచేఁ ద్రాడు నీడ్చుచుండఁ
బ్రాఁతదగుటచేఁ దెగిపోయి త్రాడు రెండు
తునకలై పడ వారును వెనుకకొరిగి
యపుడె తలక్రిందుగాఁబడి రడుసులోన. ౪.

గీ. అప్పుడాపాద మస్తకం బడుసులోన
మునుఁగ వడిలేచి క్రమ్మఱఁ బోరఁగడఁగు
వారిఁ గన్గొని దాని యాదారిఁబట్టి
యేగుచున్నట్టి యొకపాంథుఁ డిట్టులనియె. ౫.

గీ. "చాలు. పోరాటముడుగుఁడో సరసులార!
యింక రాలేదె బుద్ధి మీకింతనైన?
ఎందు నల్పవస్తువులకై పృథివి నిట్లు
కయ్యమాడెడువారి కీగతియెపట్టు. ౬.

గీ. కలహములఁ బ్రొద్దుపుచ్చెడు ఘనులకెపుడు
మేలురాఁబోదు; వచ్చును మేటి కీడు.
పనికిమాలిన తగవులవలన నెవరి
కాపదలెకాక మఱియేమియావహిల్లు?" ౭.

వ. మఱియుఁ గొందఱిందీవరాక్షులక్షీణప్రభావంబున భావసంభవుని పట్టపుటేనుంగుల
చందంబున మందమంద గమనంబులుమీఱ మిక్కిలి చలంబున మక్కువలెక్క
లెక్క మిగిలి పిక్కటిలిన చొక్కపుఁజేనియ లొక్కపెట్టదొరఁగం దిరుగుడుపడి
పరిమళంబులు మరగి పరిభ్రమించు తుమ్మెదలు తండోపతండంబులై యుండ ఘనా
ఘన నీలమేఘ ఘటాచ్ఛన్న చంద్రబింబ సహస్రంబుల నవ్వుమవ్వంపుఁ బువ్వ
గుత్తులుచేరఁ దదలికఫలకలులితచికుర నికరంబులం దమపిల్లలని యుల్లంబుల
నుల్లసిల్లి మాటిమాటికిం జేరు తేఁటిదాంట్లఁ జూపంజాఁపు కరంబులు గిసలయవిసరంబు
లనెడు నాసమెసవం జేరి కోకిలంబుల చీకాకుపఱప వెఱపునం గడఁగినదువ నమ్మురి
పంబుఁజూచి యచ్చటచ్చటఁ దిరుగు తమ కొదమలని రాయంచలు ముంచుకొనినం
బోలేక నిలిచి పయ్యెద చెఱంగుల విసరఁ గవిసి చెన్నుగల గబ్బిగుబ్బలఁ దమ
కులంబువారలని ప్రేమం జక్కవలు చుట్టుముట్టిన నలయికలఁ జెమర్చి వణఁకు
నంగంబుల నిష్యందమాన మరంద బిందుసందోహమందపవనచలిత లలిత లతా
నికరంబు ననుకరించిన వేడుకఁ దమ తమ యిచ్చల విచ్చలవిడి సంచరించి యలరు
నలరుం దెచ్చి యొక్కచో నిలిచి యొకర్తు నుద్దేశించి.

చ. ఫలరసపూర్ణవాహినియు భవ్యమరంద మహాస్రవంతియున్
జలజవిరోధి కాంతమణి జాలును గూడి కడంగి యుచ్చటన్
గలఁకలు దేఱిపాఱుననఁగా నదిఁ జూచి త్రివేణిసంగమ ౧౪౯.
స్థలమని మాధవుండు విడఁజాలఁడు సంతత సమ్మదంబునన్.

గీ. కీరవారంబు మెప్పడ్డేఁ గీరవాణి । వాణిఁ జేరంగ నేప్రొద్దు వదరుచున్న
దకట ద్విజకులమనుచుఁ బాంథాలి నేచు । నతివ బలుగూళ్ళఁ బెరిగిన కతన నేమొ.

క. ఈ కోకిలములు విరహులఁ । జీకాకుపడంగఁజేయుఁ జెలియా యివి ప
ల్గాకులు పెంచినకతమున । నో కడుఁబుల్లాకు మేఁతనో వివరింపన్. ౧౫౧.

వ. అని యానందరసపూరిత హృదయారవిందలై సరసాలాపంబు లాడుకొనుచు ౧౫౨.
నందఱుంగూడి.

సీ. సతులవరోన్నత స్తనమండలంబులు మహనీయ కుంభికుంభములు గాఁగ
నునుసోయగంబులఁ దనరెడు నూరుకాండంబు లనూనతుండములు గాఁగ
ధవళాంశుసంకాశ దశననిర్యత్ప్రభా సముదయం బతుల దంతములు గాఁగఁ
గరఁగి చెక్కులవెంట దొరఁగు కస్తురిబొట్టు తతదాన వితత ధారాళి గాఁగ
శంబరారాతి పట్టపు సామజముల । పోల్కిఁ బరిణతిమీఱంగఁ బొతరించి
మందగమనంబు లెసఁగ నమందలీల । వనములోపల విహరించి వచ్చివచ్చి. ౧౫౩.

క. చందనగిరి భవపవన । స్యందిత కల్హార కమల సందోహ రసా
సంద భరపరిభ్రమ దిం । దిందిరమగు కొలను గనుఁగొనిరి సురతరుణుల్. ౧౫౪.

వ. అని శుకయోగీంద్రుం డిలావంతునకుఁ జెప్పినవిధంబు దప్పకుండ నెఱింగించిన విని
యట మీఁది వృత్తాంతం బేమని యడుగుటయు. ౧౫౫.

శా. ముగ్ధాంభోరుహలోచనామదన శంభు ప్రాభవోపేత స
మ్యగ్ధాత్రీ ధర ధీర భోగికుల సమ్రాడ్బంధుర ప్రజ్ఞ శ్రీ
దుగ్ధాంభోధి గభీర దాన ఘనసింధు శ్రీదతారేట్సుధా
భుగ్ధేను ప్రతిమాన భోగకలనా భూమండలాఖండలా. ౧౫౬.

క. భూరి పరిపంథి నిచయా । వారణ కుంజరఘటా నివారణలీలా
ఘోరపరాక్రమ ఘనకం । ఠీరవ సుగుణాఢ్య సత్య నిత్యాభరణా. ౧౫౭.

భుజంగప్రయాతము. సరోజాత విద్విడ్భుజంగేంద్రతారా
హరస్త్యాధరాజాశ్రయామేయహారా
మరన్మోణిజాతద్యుమత్తేభదుగ్ధా
బ్ధిరమ్యోల్లసత్కీర్తి దీప్తిప్రచారా. ౧౫౮.

గద్య. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరికొండ తిమ్మనామాత్యపుత్ర సకలవిద్యా
పారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మన నామధేయ ప్రణీతం
బయిన చిత్రభారతంబను పురాణకథయందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

క. శ్రీరమణీ రమణపదాం । భోరుహ షట్చరణ కల్పభూమీరుహ దా
నా రామాజనమదన ద । యారస రఘురామ పెద్దనామాత్యనిధీ. ౧.

వ. అవధరింపుము మృదుమధురవచన రచనా పరితోషిత మునిజాతుండగు సూతుండు హరికథాశ్రవణాసక్తులగు శౌనకాదులకు నిట్లనియె నట్లా కోలను గనుంగొని యద్దరి నిలిచి యావేల్పు ముద్దియలు తద్దయు వేడుకచేఁ దమలో నిట్లనిరి. ౨.

సీ. తనసొమ్ములై యున్న ఘనతరపద్మరాగ ప్రభాపటలి నల్గడలఁ బర్వఁ
దనజీవనస్థితి మనియెదనని రాజ హంసమండలము నెయ్యమునఁ గొల్వఁ
దన నిత్య మధురత్వమునకుఁ దక్కినవారిఁ జౌకసేయుచుఁ గవీశ్వరులు పొగడఁ
దనకు నీడై సంతతంబును వికసించి పుండరీకంబులు దండిమెఱయఁ
దన్నుఁ బాయని సిరిఁ జూచి తలఁగలేక । వేడ్కఁ బ్రమదాళులెల్ల సేవింపుచుండ
సరసులకునెల్ల మేటియై సార్వభౌము । చందమున నుల్లసిల్లె నీ సరసి మెఱసె.

చ. సరసిజనేత్ర చూడు జలజాత దళంబులపైఁ బయఃకణా
లి రమణమీఱ మారుఁడు చలింపని ధైర్యమున న్విరోధులం
బోరిగొని చేరవచ్చినను బుత్రుని శౌర్యము మెచ్చి లచ్చి దా
మరకతరత్న పాత్రికల మౌక్తికసంఘము సంగు నైవడిన్.

చ. అలరెడి తన్నెఱింగి కమలాకృతి నీటఁ దపంబుఁ జేసి ని
ష్కలుషవధూ జనాననతఁ గాంచిన నాశ్రయ హైన్యజాత వి
హ్వలులనుదక్క మీ కువలయత్వము నొంది విధుంగుఱించి యుం
దులఁ బటు నిష్ఠమై నిలిచెనో తరుణీ నయనత్వసిద్ధికిన్. ౫.

క. తన పతియగు ద్విజరాజున । కును దన రాగంబుఁ జూపఁగోరియొ యతఁడిం
పునఁ దారలతోఁ గూడిన । నును మొగమునఁ గెంపు గదిరెనో తొగకమికిన్. ౬.

మ. మకరందంబున దానముల్సలిపి జిహ్వాప్రక్రియల్మాని కోం
జక పుష్పాళ్లు విభూతిగా నలఁది యైశ్వర్యంబుతోఁ బుష్ప వి
ట్పరికరంబుల్ హరుఁడంగజాతునిహరింపన్నాని దేహాప్తికై
ప్రకట ప్రేమఁ దపంబుఁ జేసె విలసత్పద్మాసనస్థేమతన్. ౭.

గీ. కందమూలంబులు భుజించి కమలవనము । లందు నెఱవొప్పఁ జేరి ద్విజాళి పొగడ
భువన సంచార మహిమచేఁ బొలిచె రాజ। హంసకులమెల్ల హంసాలి ననుకరించి.

వ. ఇట్లు తదీయవిశేషంబు లీక్షించి యది యంభోనిధియుంబోలెఁ గమలోదయ స్థానంబై చంద్రమండలంబునుంబోలె లక్షణానందకరంబై కౌరవ సభయుంబోలె ధార్తరాష్ట్రనివాసంబై మించి నేత్రోత్సవంబు గావించెనని సంతసించి సలిలక్రీడా సంసక్తచిత్తలై యుత్తరుణులు తత్తీరంబున. ౯.

చ. వలదురు భూషణంబులు జవంబున డుల్చి చెఱంగి వస్త్రముల్
గలయబిగించి పెన్నెరులు గట్టిగఁ గొప్పుల దిద్ది మందయా
నలు వనవీథిఁ గ్రుమ్మరి మనంబుల నిండిన నేదదీఱ మె
చ్చులు దిలకించు నా సరసిఁజొచ్చిరి సంతస మెచ్చరించఁగన్. ౧౦.

వ. అయ్యవసరంబున. ౧౧.

సీ. అంగుష్ఠములు ముట్టి యంఘ్రితలంబులఁ జెంది గుల్ఫంబులనంది యూరు
వులఁజేరి జఘనస్థలులు సోఁకి నాభిరంధ్రములను నుడిసి కక్షములనూది
చన్నులుపట్టి వక్షంబులనొరసి కంఠములు నిమిరి కపోలములు పుణికి
యధరంబులాని నయనములనొరసి ఫాలములఁ జుంబించి శీర్షములనంటి
క్రమముమీఱఁగ నిరతాభిరతిదలిర్పఁ । గళల నెళవులు పరికించు కాంతులనఁగఁ
జారుసీరేజపత్రలోచనల నెల్ల । సారసామోదయుత సరోజలము లలమె. ౧౨.

చ. జలములుచొచ్చి యాడునెడ సారసనేత్రల మోముఁ దమ్ములుం
జలజములుం గనంగ నొక చందమున న్వెలసిల్లఁ దుమ్మెదల్
దలఁచఁగలేక పిల్లలని తార్కొని వే కురులందుఁ జొచ్చి మేఁ
తలుగ మరందముల్గురినెఁ దక్కని ప్రేమల ముద్దుగుల్కుచున్. ౧౩.

ఉ. పాటలగంధులెల్ల మురిపంబులఁ బంతములెక్కఁ జల్లుఁ బో
రాటము లాడుచు న్నువలయంబులఁ దమ్ముల వేఁటలాడుచున్
గూటువగూడి కేకిసలు గొట్టుచు నోలలు వెట్టి యాడుచున్
సాటికి నీఁదుచున్మునిఁగి చయ్యన నొండొకచోటఁ దేలుచున్. ౧౪.

క. కరకమలము లానన పం । కరుహంబులు నేత్ర పద్మగణమున్ బాదాం
బురుహంబులుఁ జూపడనా । తరుణులు పద్మినులెయనుట తథ్యంబయ్యెన్. ౧౫.

గీ. అధరరాగంబు గన్నులయందుఁజేరె । నడల యలసత తలఁపులఁ గడలుకొనియెఁ
గేళిరుచిమెప్పు లూర్పులఁ గీలుకొనియె । సరసిలో నోలలాడెడి సతులకెల్ల. ౧౬.

వ. ఇవ్విధంబున జలక్రీడా వినోదంబులు సలిపి యలసతంజెంది చాలించి యయ్యిందు
వదన లుదకంబు వెడలివచ్చు నవసరంబున. ౧౭.

చ. తడిసిన మే(నియంగముల తళ్కుబెడంగు)ల సోయగంబు వె
ల్వడు నెడఁజూడ నొప్పెఁ జనవల్లభ చిత్తజ రాజ్యలక్ష్మి (సాం
పడర సమస్త పాం) థహృదయంబులకున్ గడు నద్భుతంబుగా
నెడపక విశ్వరూపము వహించిన కైవడి నేమిచెప్పుదున్. ౧౭.

ములు జాఱఁగాఁ జికురజాలము మించె సుధాంశు మ్రింగి త
గించుకో వెరపు గానక క్రక్కెడు రాహురీతి వా
నప్పటి ఘనంబు తెఱంగునఁ బుప్పొఁదేనియన్
గ్రోలి తిరుగన్వెడలించు నళి ప్రజాకృతిన్. ౧౮.

చూపుల కింపొనర్ప । మేనితడియొత్తు వెడలించి మించు దుప్ప
కురుల నీరముల జార్చి । వేడ్కఁ గైసేయఁ దొడఁగి రావెలఁదులెల్ల.

నఁ జాలఁగఁ బన్నీరు పోసి మంచి క
మ చొక్కపు మేనుల మెత్తుకొన్న నె
చెఁ గుసుమాయుధుఁ డుర్వి సువర్ణకారుఁడై
పటిక మెత్తిన హేమశలాకలో యనన్. ౧౯.

కమ్మలు ముంగరలును । జల్లిబొట్టులు బవిరెలుఁ జంద్రికలును
మె వెలుఁ గంకణంబులు సరంబులును మొదలుగాఁగ సొమ్ములెల్లను ధరించి.

క. కురులు కొనగోళ్ళచే దు । వ్వి రసంబులు చిలుక కమ్మవిరులం బరపా
నరవిరులు బాగుగా ని । ల్పిరి కొప్పులు దిద్ది యా నిలింపాబ్జముఖుల్. ౨౩.

వ. ఇవ్విధంబున నవ్విలాసినులు చీనిచీనాంబర సుగంధానులేపనానర్ఘ్యమణి భూషణ మనోహరమాల్యంబులు ధరించి. ౨౪.

సీ. ముఖచంద్రరోచులు మోహరించినఁ జూచి వేనలి చీఁకట్లు వెనుకఁ దొలఁగఁ
గాను సింగంబులఁ గనుఁగొని కుచకుంభికుంభముల్ అవికల కొంగులీఁగఁ
బలుకు కోకిలకూఁత లలరిన నధరంపుఁ బల్లవంబులు ద్విజపఙ్క్తిఁ జేర
దరహాసచంద్రికల్ తళుకుచూపినఁ బాద సరసిజాతంబులు సంచలింప
వఱలి నట్టియలంధియల్ సరవి మొరయఁ । గాంచికాదామ కింకిణిక్వణన మెసఁగ
నీరజాక్షులు సురపొన్న నీడఁ దపముఁ । జేయుచున్నట్టి తుల్యఁ గాంచిరి ముదమున.

వ. అయ్యవసరంబున. ౨౫.

క. ఒక్క కమలాక్షి యలసతఁ । జిక్కితివని యుత్తరీయ చేలమునఁ గడున్
గ్రిక్కిఱిసిన నును గుబ్బలఁ । జిక్కిన గంధంబు గ్రమ్మఁ జెమటల నార్చెన్. ౨౬.

గీ. నెలఁత యొక్కతె పాపట నెరులుదిద్ది । బాహుయుగమెత్తి తనకక్షభాగసీమఁ
బొడమి బంగారు తళుకులఁ బోలునట్టి । వాల్మెఱుంగుల మునికి నివాళిఁజేసె.

క. ఒకకోమలి యమ్మునినా । యకు డగ్గఱి తపముఁజేసి యలసితి వింకఁ గొం
చక మోవిఫలము ఖితుఁగ । బ్రకటితగతిఁ గొనుమటంచుఁ బకపక నవ్వెన్.

గీ. జపము సన్నంపు మెఱుఁగున జరుపునతనిఁ । జేరి వేలాక వికచరాజీవనేత్ర
మొగము మొగమునఁ జేరిచినగవులొలుక । బ్రాయఁగారాని పలుకులు

ఉ. వేలాక కొందఱింతులు ప్రవీణతతో మునినాథుఁడున్న య
భ్యూరుహ మల్లడాయఁ జని పువ్వులఁగోయుదమంచుఁ గొమ్మలన్
మీఱిన వేడ్క నెక్కుతఱి నీవులుజాఱఁగఁ గానవచ్చె నూ
గారులు మేలునాభుల నయంబులు నూరుల సోయగంబులున్

వ. అయ్యవసరంబున నమ్మునిచంద్రుండు తన మనఃకమలపీఠ
కిరీట సంస్థాపితానర్ఘ్యమణి ఘృణి పరివేష్టిత పాదా
సనకసనందనాది పురాతనయోగిజన సంస్తూయమాన
కౌస్తుభమణిహారుండును లక్ష్మీకఠోరస్తన సంఘట్టనజాతకిణ
కుండును రూపనిర్జిత సహస్రకోటి మిహిరతనుండును బీతాంబర
చక్రగదాది లాంఛన కలిత కరకమలుండును సకల భక్తపరాయ[illegible] నగు
శ్రీమన్నారాయణుని నిలిపి బాహ్యేంద్రియంబులఁ గికురుపెట్టి నిశ్చలుండును నిర్వి
కారుండునునై స్థాణువు చందంబున నుండుట నెఱింగియును రంభ తన సౌందర్య
గర్వంబు పెంపున ముందటికీడెఱుంగక యతనిం జేరి. ౩౨

గీ. చెలియ తెచ్చిన వీణఁ గెంజేత నంది । కొని మెఱుఁగు గవియఁగ గవిసెనయెడల్చి
తీఁగెలుబిగించి సారెలుదిద్ది శ్రుతులు । గూర్చి యుత్తరతుంబికకుచముఁ జేర్చి. ౩౩

సీ. తనభూషణంబులఁ దనరెడు మాణిక్యగణము లొక్కుమ్మడిఁ గరఁగిపాఱ
నీరసాకృతిఁ బొల్చినిల్చిన స్థాణువుల్ భాసురలీలఁ గ్రొమ్మోసులెత్త
నాసమీపంబున నల్లల్లఁ జరియించు మృగపక్షిజాతంబు మేఁతలుడుగఁ
జైతన్యమొంది వస్త్రంబులఁ గనుపట్టు చిత్రరూపంబులు శిరములూఁచ
నొళవు చెమరింప దివ్యపయోజనేత్ర । గ్రామములు మూడు నిఖిలమూర్ఛలతెఱంగు
మంద్రమధ్యమతార క్రమంబు మెఱయఁ । బాడె రెండవశారదభంగిఁ బొంగి. ౩౪

క. అనిమిషనాథుని బన్నము । మునివరు తపముడుపఁగోరి మును డా నేతెం
చిన మదనుఁడుఁ దన బలములు । గను నెలవిడి చెఱకువింటగుణమెక్కించెన్.

క. కోయిలలంతయుఁ గనఁగొని | కోయని కూయంగఁ జిలుక గుంపులు కినుకం
బాయని నెమ్మిగములఁ గెం | జాయలు దులకింప వెక్కసంబుగఁ బల్కెన్. ౩౬.

వ. అంత. ౩౭.

శా. నారదబ్రహ్మయు లక్ష్యమై మునుపులోనన్మ్రోయుచుండంగ నా
హ్లాదంబొప్ప సుఖింపుచున్న మునికై యారంభపాడంగఁ ద
న్నాదం బాత్మవశంబుఁ జేయుచు మహానాదామృతాంభోనిధిన్
స్వాదోత్కర్షము దాల్ప నాతఁడు తపోవశ్యత్వమున్వీడు నే. ౩౮.

క. తనమనమున నిలిపినయ | వ్వనజాక్షుని పాదములకు వందనమిడి ప్రా
ల నిలిచిన దానిఁ దా ను| య్యనఁ గనుఁగొనె నతఁడు లోచనానందముగాన్. ౩౯.

వ. ఇవ్విధంబున నప్పూబోఁడిం దప్పక చూచి తనలో నిట్లనియె. ౪౦.

ఉ. కారుమెఱుంగులెల్ల నొకచోఁ గాయము గా సవరించి మేలి బం
గారపు నిగ్గుతోఁ గలిపి కమ్మని వెన్నెలతేటఁ దీర్చి శృం
గార రసంబునం గరుపుకట్టి మనోజ సువర్ణకారకుం
డీ రమణీ శిరోమణిని నింపున మున్నొనరించె బాపురే. ౪౧.

పలుక విహరింప నేర్చిన పసిఁడిబొమ్మ | రూపు గైకొని మెలఁగు మెఱుంగుఁదీఁగె
పొసఁగఁ జైతన్యముందిన పుష్పలతిక | గాని యిది కాంతయని నమ్మగాదు మదిని.

గీ. చంద్రమండలిమీఁద నక్షత్రపంక్తి | యుండు నంద్రది చూడ నయుక్తమయ్యె
వనితపదనేందు మండలంబునకుఁ గ్రిందఁ | బాద నఖతారకలు గానఁబడియెఁ గాన.

చ. ఎలమిఁ గుశేశయ ప్రతతినెల్లను గెంజిగురాకుగుంపుతోఁ
గలిపి మనోజధాత దన కౌశలమేర్పడఁ గ్రొత్త లత్తుకల్
చిలుకుచు దీనిపాదములు చేసిన నీగతి నొప్పెఁగాక కెం
పులఁ దులకించు నచ్చెలువముం గనునే యటుగాక తక్కినన్. ౪౪.

గీ. సోగపత్రుపు వాగున సొబగులైన | కంజ దళనేత్ర రదముల కాంతిదనరెఁ
బంచబాణుని లేమ చేపట్టినట్టి | దాసనపుఁ బువ్వుబంతుల వాసి మెఱసి. ౪౫.

క. మానినిజంఘాయుగ మిల | లోనం దూణులకు గాహళులకుం బరువై
యూనని పరిగర్భములకు | నీనని సంపదలఁ దావహించెదళముగాన్. ౪౬.

ఉ. నిండిన వేడ్కమీఱ నిట నీరరుహాయతనేత్ర రత్నపుం
బెండెము పెట్టుటెల్ల మదిబెగ్గిలి పెన్నులయల్కవేళలన్
దండము పెట్టినట్టి మగతండము నూరులఁ జేరకుండఁగాఁ
బెండెముఁ బెట్టి యుంచుచుఁ బేర్చి నుతింపఁగ బుద్ధిపుట్టెడున్. ౪౭.

గీ. కమలముల మేలుఁ జెందావగముల చెలువు । మత్స్యకచ్ఛపరేఖాసమగ్రతయును
గలుగనీయింతి పదములుకోలనులయ్యె । మరిపములహంసకంబులు మొరయునపుడు.

చ. కరభములీడువచ్చుననఁగాఁ దగునెప్పుడు చేతులంబహి
ష్కరణమునందవే ననఁటికంబములెన్నఁగసాటియా బల
స్ఫురణనశింపదేనిఁ గరిపోతకరంబుల జోడుదూఁగ బ
ర్బరతవహించదేని సురభామినియూరుయుగంబుతోడుతన్. ౪౯.

గీ. అమృత మథరంబునన్ దేజమాననమునఁ । గమ్మతెమ్మెరయూర్పుల ఖమ్మునడుమ
నుండుటీక్షించిరో యాపయోజముఖికిఁ । బృథ్వియయ్యెను గాకటి పెంపుకతన. ౫౦.

గీ. రత్నకీలితకాంచన రశనచేత । నింతి కటిచక్రమొప్పె మహీస్థలమునఁ
గమ్మయెక్కించి చొక్కము గానమర్చి । యున్నమన్మథు రథ చక్రమోయనంగ. ౫౧.

క. వనితజఘనంబు మీఁదుగఁ । గనుపట్టి మనోజ్ఞరత్నకాంచీదామం
బనుపమగతి నొప్పెడుఁ గం । తునివాస ద్వారబంధతోరణమనఁగన్. ౫౨.

ఉ. కౌనునభంబుగాని హరిక్రమవలగ్నముగాదుచూడ న
శ్లైనను దానిమీఁదఁబోడవైన పయోధరమండలంబు శో
భానిధియైనచందురుఁడు భాస్వరతారకలుంగ్రమంబునన్
గానఁగవచ్చునే పోలుపుగానిఁక సందియమేల దీనికిన్. ౫౩.

సీ. కుటిలవర్తనమయ్యెఁ గుంతలదేశంబు దలకూడె సుమనోవితానమహిమ
నిష్ఠురత్వంబున నెగడెడు చోళమండల మతి సౌభాగ్యములవహించెఁ
దప్పకచూడంగ నుప్పతిల్లెడు నంగరాజ్యంబు బంగారురాశియయ్యెఁ
గడువెక్కసంబైన కాంచీప్రదేశంబు సకలసంపదల సంస్థానమయ్యె
శంబరారాతియనుమేటి సార్వభౌముఁ । డతివయావన భూమినెయ్యమున నేల
మధ్యరాష్ట్రంబునంద గ్రామంబుమిగుల । నయ్యెనచ్చటివివరంబు దయ్యామెఱుఁగు.

క. చనుఁగవయును జఘనంబును । ఘనతమునై పోరుచుండఁగాఁ గలఁబడ కుం
డను మదనుఁడు నడుమను ద్ర । వ్వినఖాతమనంగ నాభివివరము పొల్చెన్. ౫౫.

గీ. తనరునూగారు త్రివళులనెనరుమించె । ఘనపయోధర భరముమోర్వనినడుముకు
శంబరారాతినీలకీలంబుతోడఁ । గూడబంగారుకట్లు గీల్కొలిపెననఁగ. ౫౬.

గీ. పసిఁడికుండల దంతికుంభములఁ జక్ర । వాకములఁ బుప్పగుత్తుల వసుమతీధ
రములఁ బరిహారమొనరించి రాయిడించి । చెన్నుమీఱెడు నీయింతిచన్నుదోయి.

క. ఈ లలనబాహుయుగ్మముఁ । బోలుటకై యీమృణాళములు వల్లికలున్
హేళివసంతులఁగూర్చి వి । శాలవనములందుఁ దపము సలుపుచునుండెన్. ౫౭.

క. అది మొదలుగ సంజీవకు । వదలక మృగనాథుఁ డధిక వాత్సల్యంబిం
పొదవఁగఁ దనయొద్దనె విద । పదవికిఁదగు విభవమిచ్చి పనిగొనుచుండెన్. ౧౬౨.

మాలిని. కరటకదమనకాఖ్యుల్ గాఢ చింతాంతరంగ
స్ఫురితబహువిధోక్తుల్ శోకమూలంబు గాఁగన్
బరఁగఁగఁ దమలోనన్ బల్కుచున్నట్టి వేళం
గరటకుఁ డనె వానిం గర్జ శూలంబు గాఁగన్. ౧౬౩.

గీ. సరవి నిన్నాళ్ళు నీమహైశ్వర్యుఁడను మనలఁ । బ్రజల నాక్కఁగ తేకుండ భక్తిఁబ్రోచె
వెనుక సంజీవకుండు వచ్చినది మొదలు । విడిచె నిది భవత్కృతదోష విధిన కాదె.

వ. అనిన వానికి దమనకుం డిట్లనియె. ౧౬౪.

ఉ. వాహిరిరాజు ప్రాఁత పరివారము నెల్లఁ బరిత్యజించి సం
జీవకుఁబట్టి సేవకులు చెచ్చెర గ్రాసము లేక చిక్కి రేఁ
జూ వవిచారదూరమతి చొప్పడ నిద్దఱఁబొందు చేసితిన్
దైవము కర్త గాకమతి తక్కినవారివశంబె చెప్పుమా. ౧౬౫.

వ. అని దమనకుం డస్మత్కృతదోషంబునకు వగవంబని లేదు వినుమని యిట్లనియె.

గీ. మేషయుద్ధమధ్యంబున మెలఁగి యొక్క । శివయు నాషాఢభూతిచే సిద్ధమునియుఁ
దొడరి సాలీనిసతి చేత దూతికయును । నాత్మకృతదోషమున కాదె హానిఁబడిరి.

వ. అనినం గరటకుం డవ్విధం బెఱింగింపుమనిన దమనకుం డిట్లనియె. ౧౬౬.

ఉ. కల్లఁడిల దేవశర్మ యనఁగా నొకయోగి యతండు పెక్కు ది
క్కులఁ జరియించి నేర్పునఁగఁ గూర్చిన యర్థము కంథలోపలం
బొలుపుగఁ బోసి చుట్టుకొని పోవఁగ నత్తెఱఁ గెల్లఁ గాంచి క్రమ
చ్చిలుటకు శిష్యభావమునఁ జేరియె కానొక దుర్జనుండొగిన్. ౧౬౭.

గీ. నాను మాషాఢభూతి నా నటన మెఱసి । కదిసి భయభక్తులతనికిఁ గానఁబడఁగ
బరమవిశ్వాసమెసఁగంగఁ బనులు చేసి । మెలఁగునంతటఁ దపసియు మిగులనమ్మె.

క. ఈకంథ నాకు ప్రేఁగని । చేకొన నాషాఢభూతి చేనిచ్చి యతం
డాకందువ వనమధ్యత । టాకముఁ బొలుపారఁ జూచి డాసి కడంకన్. ౧౬౮.

క. ఆచమనంబొనరింపఁగ । నా చేరువ మేషయుగళ మత్యుగ్రముగాఁ
బ్రోచియును మస్తకంబులఁ । దాఁచియుఁ దమలోనఁ బోరఁ దాన [illegible]న్. ౧౬౯.

గీ. తగరుదోయి తలలు దాఁకంగఁ దాఁకంగఁ । బగిలి రక్త మొలికి పడుచు గట్టి
కరఁ దుకట్టు మాంసఖండంబు గాఁ జూచి । ఘోరవంబు మిగులఁ జేరవచ్చె. ౧౭౦.

వ. ఆరక్తంబాస్వాదింపఁగోరి మేషయుద్ధమధ్యంబని తలంపనెఱుంగక దుర్బుద్ధియగు జంబుకంబు జిహ్వాచాపలంబునఁ దద్రక్తం బుపయోగించు సమయంబున. ౧౬౧.

క. మునుపాసి వెనుక వెనుకకుఁ। జనితాఁకుతగళ్ళనడుమఁ జచ్చిననక్కన్
గనుఁగొని వగచుచు భిక్షుకుఁ। డెనయఁగనాషాఢభూతి నెలమింబిలువన్.

వ. వాఁడంతకమున్న వసుభరితంబైన యాకంథ నపహరించి చనిన నెఱింగి మోసపోయితినని భిక్షుకుండు దనమనంబున మేషయుద్ధమధ్యంబున జంబుకంబునకును నాషాఢభూతివలనఁ దనకును ననర్థకంబులయ్యెననుచుం జింతింపుచు నస్తమయసమయంబునఁ దత్సమీప నగరంబుఁ బ్రవేశించి యందొకతంతువాయ గృహంబునకుం జని సుహృద్వార్తగోష్ఠింజెంది సుఖోపవిష్టుండై యుండెనంత. ౧౬౨.

క. ఆసాలీని కులాంగన। దోసంబన కన్యవిటులతోఁ దిరుగంగా
నాసరసిజాక్షివలనన్। గాసిల్లుచు దానివిభుఁడు కన్నిడియుండెన్. ౧౬౩.

సీ. ఉన్నచో నారాత్రి యొండుబాలికగూర్చి మగఁడు వోవఁగఁ జూచి మది నెఱింగి
తనమదూతికయైన తరుణిరమ్మనిపిల్వ నదియుఁ దానును నన్యసదనమునకుఁ
జనునంత నెదురుగా సాలీఁడు వచ్చిన దూతికఁ దొలఁగించి తోయజాక్షి
పురుషుముందఱ నేగి భోరుననిలుచొచ్చి గరగతోయముఁ దెచ్చి కాళ్ళుగడుగఁ
దఱియభావజ్ఞుఁడై దానిధౌర్త్యమెఱిఁగి। విసువకొడవెల్లఁ జెడఁగొట్టవిఱిచికట్టి
తెల్లవాఱంగఁ జూడుమనీ తెఱఁగటంచు। నిండుమనమున నాతండు నిదురవోవ.

వ. అయ్యవసరంబున. ౧౬౪.

ఉ. దూతికవచ్చి నీపతి మృతుండనుబోలెను నిద్రవోయెడున్
భీతకురంగనేత్ర యితనింగను బ్రామి సుఖింపఁబొమ్మి నీ
వీతఱివచ్చునంతకు సహించెదఁ గట్టినరజ్జుబంధముల్
నాతనువల్లినుంచుకొని నాకుఁ బ్రియంబిది పద్మలోచనా. ౧౬౫.

ఉ. కంతునిఁబోలునట్టి యుపకాంతునితోడ రమించినాపయిన్
సంతసమందెదంచు విలసద్గతినీకడ కేగుదెంచితిన్
గాంత పురాతనుండయిన కాంతుఁడు మేల్కనెనేని వీఁడు కా
లాంతకుఁడైనసుందలఁకు నచ్చటికిం జనిరమ్ము పొమ్మొగిన్. ౧౬౬.

వ. అని దాని రజ్జుబంధబులూడ్చి దానికిం బ్రియంబుగాఁ దన్నుంగట్టించుకొని యయ్యువతీరత్నంబుననిచిన నదియు నర్థరాత్రసమయంబున నిబిడాంధకారంబునఁ బుష్పకోదండసహాయయగుచునుపనాథుమందిరంబుఁ బ్రవేశించెనిటఁ దంతువాయుండునంత మేల్కాంచి యంధకారంబు కతంబునఁ దన నుకాంతయున్న రూపెఱుంగకిట్లనియె.

ఉ. ఓసిగులామ నన్నెఱుఁగకుండఁగ నెయ్యెడకేగితిప్పుడే
వాసియువన్నెయుంగలుగు వాఁడఁ గులంబున నిందతెచ్చి పేఁ
ద్రోసితలంప నీకరణి దుష్కృత మెవ్వరుచేసినారు నీ
పైసితొలుఁగఁ దొత్తువలెఁ బాపెదఁ గూటికిఁ జీరకుం జెడన్. ౧౪౯.

వ. అని మఱియును

క. నిను విడువలేక పలికెదఁ । గనికరమున నిదియు మొదలుగా నెందేనిన్
జననని శపథముఁబలికిన । వినువిడిచెద సమ్మతంబె వినుతేందుముఖీ ౧౫౦.

క. అనియిట్లు పలుకుచుండఁగ । విని దూతిక యెలుఁగుచూప వీఁడెఱుఁగునాయుం
చొనగఁగఁ బలుకకయుండిన । మనమునఁ గ్రోధానలంబు మండుచునుండన్.

వ. ఆతంతువాయుండంతటసముద్ధతుండైయిద్దురాత్మికనాకుంబ్రమాణంబుసేయుమనినఁ
బలుకకూరకున్నయది యిట్టిధార్ష్ట్యంబింకను జేయుతలంపు గావలెనని యగ్గలంపుఁ
గోపంబునదిగ్గనలేచి తీక్ష్ణశస్త్రికంగొని దూతిక నాసికాచ్ఛేదంబుఁజేసి క్రమ్మఱ
శయ్యాతలంబునకుంజని నిద్రించుసమయంబునఁదంతువాయుకాంతయుపకాంతుతో
నలరువిల్తుకేళింగలసి వేగంబ వానివీడ్కొని యంతంతనాలకింపుచుఁ జనుదెంచి
దూతికంగదిసి యిట్లనియె. ౧౫౨.

క. పురుషుఁడు మేల్కనినన్నుం । బరుషంబులు పల్కనంచుఁ బఱతెంచితిఁ దా
మరసాక్షి వాఁడు మేల్కని । యరయండుగదా విచారమయ్యెడు నాకున్. ౧౫౩.

వ. అనిపలుకఁ గన్నీరొలుక నల్లన నల్లన యిట్లనియె. ౧౫౪.

గీ. నీవువోవఁదడవ నీనాథుఁడప్పుడె । నిదురమేలుకాంచి నీవటంచు
ముక్కుఁగోసె నింక నెక్కడిసంసార । మమ్మనన్నువిడువు మరుగవలయు. ౧౫౫.

క. అనియొయ్యఁబలుక దానిం । గనికరమొప్పంగవిడిచి ఘనబంధములన్
దనతనువునఁగట్టించుక । వనజాననయుండె దాని వల్లభుఁడంతన్. ౧౫౬.

వ. ప్రబుద్ధుండగుచు నాసన్నుండై యోదురాత్మికాయేమిచేసెదవనిననమ్ముగువనిట్లనియె.

ఉ. నన్ను నకారణంబ సరినాతులలోఁ దలవంపుచేయుచున్
మిన్నక ముక్కుఁగోసితివి మిక్కిలినాకడ నేరమేదియేన్
గన్నది విన్నదింతయునఁ గల్గెను యొల్లని వాఁడవైక దా
పిన్నతనంబుచేసి వగపించితి వేమితలంపు చెప్పుమా. ౧౫౭.

ఉ. దేవమహాత్మ్యవంబని సతీమణులందఱు నేగ నేనునుం
బోవఁగ నీవునాకెదురు ఘోరనవచ్చినఁ బోక చిక్కితిం

గావునఁ దప్పునావలనఁ గల్గమి నీవు దలంపకుండినన్
దైవమె యుండఁడే తగనిదండము దండధరుండు చేయు వే. ౧౮౯.

క. ఇలువాఁడుండ గరగరగాఁ । దలవాకిలెఱుంగఁ బోరుగు తరుణులఁ గూడన్
గలనైన నన్యపురుషులఁ । దలఁపదుమువా పతివ్రతామణిగాన్. ౧౯౦.

వ. అనిసురమునీంద్రుల నుద్దేశించి యిట్లనియె. ౧౯౧.

ఉ. ఓసురలార యోమునివరోత్తములార భవత్పదాబ్జ వి
శ్వాసము నాకుఁగల్గుట నిజంబగు నేని మదీయ కాంతుపైఁ
జేసినభక్తి యొన్నఁడును జిందిలదేని వినుండు నేఁడు నా
నాసికవచ్చుఁగాత జతనంబుగఁ బూర్వగతిం బ్రకాశమై. ౧౯౨.

వ. అనిపలికి నిజనాథు నుద్దేశించి యిట్లనియె. ౧౯౩.

చ. ఎఱుఁగక చేసినట్టి నినునేమనవచ్చుఁ బతివ్రతాగుణం
బెఱుఁగుటఁ జేసినాకు సురలిచ్చిరిముక్కుటు చక్కఁజూడు ప
ల్లఱపులుమాని యాకసమునందు సురేంద్రుఁడు లోకపాలురుం
దఱుచుగ నన్నుఁజూచుటకుఁ దార్కొనిగందఱుఁ గాననయ్యెడున్. ౧౯౪.

క. అనితనవల్లభ పలికిన । విని విస్మితుఁడగుచు లేచి విభుఁడతిశీఘ్రం
బున దివియఁగొనుచుఁ గదియం । జని కనియెం దనదుభార్య చక్కనిముక్కున్.

క. పొడగని తనభామినికిన్ । దడయక పదయుగము చేరి దండంబిడి యు
ప్పడ తొఁగట్టిన పెడకే । ల్విడిచి ప్రియుఁడు ప్రియమువల్కి వేగినపిదపన్.

వ. భిక్షుకుండును నిద్రావిరహితుండై సర్వ వృత్తాంతంబునుఁ జూచుకొనియుండె నటు దూతికయును వస్త్రాచ్ఛాదిత ముఖకమలయై తన గృహంబునకుం జని శయ్యాతలంబున నాసీనయై తనపురుషుండెఱింగిన నేమనిమొఱుంగుదు నేమిసేయుదు నెక్కడఁ జొత్తునని చింతించుచున్న సమయంబున దానివల్లభుండైన క్షౌరకుండును మేల్కని ముఖప్రక్షాళనంబు చేసికొని తనభార్యం బిలిచి యిట్లనియె. ౧౯౫.

గీ. కత్తులున్న సంచి కడువేగఁ గొనిరమ్ము । పోయి యూడిగమ్ము సేయవలయు
రాజు పిలువఁబంపె రమణిరో తెమ్మన్న । నదియుఁ గత్తి యొకటి యతనికొసఁగ.

వ. అదిపుచ్చుకొని నాపితుండగ్నికణంబు లొలుకఁ గన్నుల దానిం జురచురం జూచి.

ఉ. కత్తులతిత్తిఁ దెమ్మనినఁ గానక నాకిది యొంటికత్తి నీ
వి త్తటి నేల యిచ్చి తిది యేమి పరాకున నున్నదాన వో
తొత్తులతొత్త పెసడను దూలపిసాచి యటంచు నాత్మలో
నెత్తిన తీవ్రకోపమున నింతిపయింబడఁ గత్తివైచినన్. ౨౦౦.

గీ. వాటుదాఁకి ముక్కు వ్రయ్యఁబడెనంచు । ముదిత కోకకొంగు మూసికొనుచు
వాడవాడలెల్ల వడివెంటఁదగులంగఁ । బోయి రాచనగరఁ గూయుచుండ. ౨౦౧

గీ. అప్రతిమదౌవారికులువిని యవ్విధంబు । నృపునికెఱిఁగింపఁబిలిపించి నెలఁతఁజూచి
యిత్తెఱంగున కేమినిమిత్తమనిన । జనపతికి విన్నవించె నిజంబులోఁప. ౨౦౨

ఉ. తప్పొకయింత లేదు తను దైవముగాఁగఁ దలంతు నేను దా
నొప్పక నాయెడం గినియుచుండు నకారణవైరమూని నేఁ
డిప్పుడు ముక్కుఁ గోసె ధరణీశ్వర యీదురవస్థ నేమిగాఁ
జెప్పుదు నీవ దిక్కనుచుఁ జేరితి నామొఱ యాలకింపవే. ౨౦౩

వ. అనిన విని భూమీశ్వరుండు నాప్రౌఢనాపితుం బిలిపించి వానికిట్లనియె.

గీ. ఓరి నీభార్య నేలరా యీరకిట్లు । వికృతవేషంబు చేసితి వెఱపుమాలి
యనిన వాఁడు భయంపడి మనుజపతికి । నొండుపలుకంగనేరక యూరకుండె.

క. ధరణీశ్వరుండు నంతటఁ । బరిజనులం జూచి వీనిఁ బట్టుకొనుచు మీ
రరిగి నగరంబు వెలుపల । నరణ్యదేశమునఁ జంపుఁడని పనుచుటయున్. ౨౦౪

వ. అంతభిక్షుకుండు తద్వృత్తాంతంబంతయు నెఱుంగుంగావున నమ్మహీశ్వరుసమ్ము
ఖంబున నిలిచి యాశీర్వాదపురస్సరంబుగా నతనికిట్లనియె. ౨౦౫

గీ. మేషయుద్ధమధ్యంబున మెలఁగియొక్క । శివయు నాషాఢభూతిచేఁ జిక్కె నేనుఁ
దొడరి సాలీనిసతిచేత దూతికయును । ముప్పగనుటాత్మకృతదోషములనెయనుచుం

ఉ. చెప్పిన నద్భుతంబెసఁగ శీఘ్రమె నాపితుఁ బిల్వఁబంచి యే
తప్పును లేదు పొమ్మనుచుఁ దత్తగుణిం బురి నుండకుండఁ బం
పొప్పఁగఁ దోలఁబంచి సుజనోత్తము భిక్షుకు నిచ్చ మెచ్చెఁ దాఁ
జొప్పడ భూమిపాలుఁడని సొంపెసఁగం గథ చెప్పినంతటన్. ౨౦౬

వ. కరటకుండు నీవింకఁ జేయఁదలఁచిన కార్యంబెయ్యది యనిన నతం డతనికిట్లనియె.

గీ. దృష్టముగఁ గార్యమంతయుఁ దెలియకొఱకు
నెసఁగు లోకప్రవర్తనం బెఱుఁగు కొఱకుఁ
మది ననర్థకార్యంబులఁ ద్రోచుకొఱకుఁ
దగిన దెయ్యది యదియ మంత్రంబు సుమ్ము.

ఉ. కావున మంత్రభిన్నమయి కార్యము దప్పక యుండ నిష్టసం
జీవక పింగళాఖ్యులకుఁ జేరక భేదము పుట్టునట్లుగా
నేవెరవైనఁ జేయక సహించిన నవ్విభుఁ జేరవచ్చునే
సేవకకోటికిన్ మనను సీమఁ దొలంగుట గాక యిత్తఱిన్. ౨౧౧

వ. అనినం గరటకుండది యెట్లుసాధ్యంబగుననిన నతనికిట్లనియె. ౨౧౨.

చ. చెనసి యుపాయమూలమునఁ జేయఁగ శక్యములైన కార్యముల్
మొనసి పరాక్రమంబున నమోఘముగా నొడఁగూర్ప శక్యమే
కనక విభూషణంబుఁగొని కాకము సర్పముఁ జంపె నేర్పుతోఁ
గనఁగ నుపాయసాధ్యములుగాని పనుల్ గలవే తలంపఁగన్. ౨౧౩.

వ. అనిన నక్కథ వినవలతుం జెప్పుమనిన దమనకుండిట్లనియె. ౨౧౪.

ఉ. వాయసదంపతుల్ తగు నివాసముగా నొకవృక్షశాఖపైఁ
బాయక యున్నచో నునికిపట్టునఁ జేరువ పుట్టపట్టునం
దాయత రోషభీషణ మహాభుజగేంద్రుఁ డెఱింగి కాచి వా
లాయముగాఁగఁ జంపుచుఁ జలంబునఁ గాకము కన్నపిల్లలన్. ౨౧౫.

వ. ఇవ్విధంబునం జంపి తినుచున్న కృష్ణసర్పంబునకుం దలంకి చేయునది లేక నిరంతర క్లేశంబునఁ జింతింపుచు వాయసంబు తనకాంతకుం బ్రసవకాలంబగుటయుఁ గనుంగొని తనకు నత్యంత మిత్రుండైన గోమాయువు కడకుం జని కుంభీనసంబు సేయు నపకారంబు చెప్పి యేమి సేయుదుననిన జంబుకంబిట్లనియె. ౨౧౬.

గీ. తగిలి యుత్తమ మధ్యమాధమములైన। మత్స్యములనెల్ల భక్షించి మలయు బకముఁ
గపటమునఁ దొల్లి కర్కటకంబు చంపె। నట్లు నీవును బగఁ దీర్పు మనువుపడఁగ.

వ. అనిన వాయసంబు తనకక్కథ వినిపింపుమనిన జంబుకంబిట్లనియె. ౨౧౭.

చ. గురుసరసీతటంబునకుఁ గొక్కెరవృద్ధొకఁ డేగుదెంచి ని
ర్భర నియమవ్రతాచరణ భావము దోఁపఁగ మోము వాంచి కం
ధరముఁ గుదించి కన్మొఁగవ దార్కొనమూసిన దానిఁ జూచి య
చ్చెరువునఁ గర్కటంబు చటఁ జేరి మృదూక్తుల నల్ల నిట్లనున్. ౨౧౮.

గీ. మిగుల నాఁకంటి పెల్లున నాఁగిలి నీవు। చిక్కియును మీను గదిసినఁ జేరకునికి
యద్భుతంబయ్యెఁ జెప్పుమాయని కుళీర। మడుగ దానికి బకవిభుఁ డనియె నపుడు.

సీ. ఏకొలంకుల నైన నిట్టట్టు మెలఁగెడు మీనుల భక్షించి మేను పెంతుఁ
బెంచుచో నొకనాఁడు పిడుగుఁబోలెడు వార్త నా చెవి నాటిన నాఁటనుండి
కడుపు విచారింపఁ గడు విచారంబునఁ జిక్కితి నేమని చెప్పవాఁడ
ననినఁ గుళీర మేమని వింటి వీవన్నఁ గొక్కెర కన్నీరు గ్రుక్కుకొనుచు
ననియెఁ గైవర్తులిచటికి నరుగుదెంచి। వలలు నూఁతలు మొదలుగా వలయునట్టి
సాధనంబులు గొని జలజంతుకోటిఁ। బొరిగొనఁగ నత్తుమనఁగను బొసఁగవింటి.

గీ. అనికుళీరంబుతో బకమపుడుపలుక । నచటి మీనంబులన్నియు నాలకించి
యోబకంబ మమ్మిందఱ నుద్ధరింపఁ । గలిగితివి నేఁటియాపద గడపవలయు. ౨౨౦.

వ. అనినఁగొక్కెర యొక్కింతప్రొద్దు చింతించి మీకు నేఁజేయందగిన కార్యంబెద్ది యనిన నామత్స్యంబులిట్లనియె. ౨౨౧.

క. ఇంకని జలములుగలిగిన । నింకొక్క యగాధసరసి నిడినంజాలుం
సంకోచింపక మమ్మునీ । యంకిలి వాపుటకునీవ యర్హుఁడ వెందున్. ౨౨౨.

వ. అనిన నాబకంబిట్లనియె జాలరులవారింప నశక్తుండఁగాని మిమ్ము నొక్కొక్కరినె గ్రక్కునముక్కునం గబళించుకొని పోయి మీకు ననుకూలంబైన తావునఁ గ్రమక్రమంబున నందఱను బెట్టివచ్చెదననిన నవి సమ్మతించుటయు. నాబకంబు. ౨౨౩.

ఉ. ముక్కున నొక్కటింగఱచి మొక్కలమేమియు లేకపాతి తా
నొక్కశిలాతలంబుపయినుండి రయంబున మెక్కివచ్చి వే
ఱొక్కటిఁగొంచుఁబోయి యదియుండిని క్రమ్మఱఁబాఱుతెంచి దా
నక్కఱదీఱ మత్స్యముల నన్నిటిఁజంపెను గొంతుమీఱఁగన్. ౨౨౪.

వ. ఇట్లు క్రమక్రమంబునం గతిపయదినంబుల నాసరోవరంబునంగల మత్స్యంబులనెల్ల భక్షించి మఱియుం దనివిచనక మత్స్యంబులవెదకుచున్న బకంబుంగనుంగొని కర్కటకం బొక్కటి కదియంజనుదెంచి యిట్లనియె. ౨౨౫.

క. ఇమ్మడుపు మీనములతో । నిమ్ములఁగూడాడి పెరిగి యున్నాఁడను బ్రే
మమ్మున నుండితి నొంటిగఁ । గ్రమ్మర లేనింక నన్నుఁ గొనిపోవఁగదే. ౨౨౬.

క. నావుడుఁ గుళీరమాంసం । బేవెనుకను నమలియెఱుఁగ నిది నేఁడొసఁగెన్
దైవంబెయనుచు దానిని । వేవేగం గఱచిపట్టి విహగంబెలమిన్. ౨౨౭.

క. మునుమత్స్యంబుల భక్షిం । చినయెడకుం గొంచుఁబోయి శిలపైఁదా వా
లిన మత్స్యమాంసమేదో । ఘనగంధంబెఱిఁగి యెండ్రికడుఁజకితంబై. ౨౨౮.

వ. ఇద్దురాత్ముండు కపటోపాయంబున మీనంబులనెల్ల నిచ్చోటవధియించెనని యెఱింగి తనలో నిట్లని వితర్కించె. ౨౨౯.

క. సాహసము లేనివానికి । నూహింపఁగ బ్రతుకుగలదె యొకట ధరిత్రిం
బాహు విజృంభితశత్రు । వ్యూహంబులఁజంపుఁ జచ్చునొండెఘనుఁడిలన్. ౨౩౦.

వ. అనిమఱియుం గుళీరంబు దన మనంబున. ౨౩౧.

ఉ. ఏలాగొ యుద్ధభూమి నొకయింతుక నిల్చి జయంబుఁగైకొనన్
జాలుటలేకపాఱునరు చావుశరీరము దాఁచఁ దప్పునే

కాలవశంబుగాక యదిగానకహీనుఁడు పాఱుఁ బ్రాజ్ఞుఁడా
వేళఁ దొలంగిపోక ననుభవించును నింపున నందుసౌఖ్యముల్. ౨౩౨.

వ. అదియునుంగాక. ౨౩౩.

సీ. వైరంబుకొలఁ గాదు వసుధనెవ్వారికి శక్తిబలవంతమయ్యేనేని
తగినసాహాయ్యంబు దలగూర్చుకొని పగసాధింపవలయు నుత్సాహలీల
బలముఁగూడకయున్న పగతుండుతలిపేచి గొందగొనిచిక్కించు కొనియెనేని
నొడుగక పగరపై నుతికిచంపుటయొండె రణమున వారిచేఁ జచ్చుటొండెఁ
బాటి కలకాలమెవ్వాఁడు బ్రతుకనంచుఁ। బ్రాణసందేహమునఁ దెగుఁ బ్రాజ్ఞుఁడెఱిఁగి
సాహసము చేయునాకును సమయమనుచు। నుతికికొక్కెరకంఠంబుఁ గొఱికిచంపె.

వ. ఇట్లు చంపి యాకులీరంబెటకేనియుంజనియె నట్లనీవునుగృష్ణసర్పంబు భంజింపుమని యుపాయంబుం జెప్పినఁ దెలిసి వాయసంబు జంబుకంబు ననిచి నిజనివాసంబునకుం జనియెఁ దదనంతరంబ. ౨౩౪.

ఉ. ఆమఱునాఁడు వాయసము నాపురమేలు మహీశు మందిరా
రామములోనఁ గ్రుమ్మరఁగ రాజపురంధ్రులు వచ్చియచ్చటం
గోమలపుష్పమంజరులు గోసిపదంపడి యంబుకేళికిన్
బ్రేమదలిర్పఁ డిగ్గుతఱి భీతమృగేక్షణ యొక్కతెవ్వడిన్. ౨౩౫.

చ. తనమెడ హేమసూత్ర మొకదారువునం దగిలించి గ్రక్కునం
జనిననెఱింగి వాయసము చంచుపుటంబున దానిఁ గ్రుచ్చి యం
గనలు గనుంగొనంగ వడిగాఁగ మదూరము పోవ కొయ్యనా
య్యనఁ జన నత్తెఱంగు వసుధాధిపు వద్దకుఁ బాఱి చెప్పుటన్. ౨౩౬.

క. వినియానరపతి భృత్యులఁ। గనుఁగొని వాయసముగొన్న కంఠాభరణం
బనువుగఁ దెమ్మనిపనిచినఁ। జనివారలు వాయసంబు జక్కటినరుగన్. ౨౩౭.

గీ. వాయసంబును నెలయించివారుచూడఁ। గనకసూత్రంబుఁ గొనిపోయి కాలసర్ప
మున్న వల్మీకవివరమం దునుచితొలఁగ। నరభసంబున నాపుట్టఁ దిరుగువాఱ.

గీ. గడ్డపారలఁ బారలజెడ్డతోడ వ। వెడఁదగుద్దళ్ళ నాపుట్టవిడియఁ ద్రవ్వ
నందునిద్రించుచున్న కాలాహి కెరలి। తూలిపాఱంగఁ గొందఱుఁ దోలితోలి.

వ. కఱచియెటయేని యుంబఱచు నమ్మహాహిం బొదివిపోనీక కొందఱు కోదండధరులు డాసియేసి కృష్ణసర్పంబును మృతిఁబొందించి యాకంఠాభరణంబు గైకొని చనిరిగావున నుపాయంబున సాధింపరాని కార్యంబులు గలవేయని దమనకుండు వెండియు నిట్లనియె. ౨౩౮.

కొండమడుగు- పురుషోత్తమకవి.

ఈ కవి సానంద గణేశ్వరమను మూడాశ్వాసముల గ్రంథమును రచించెను. పుస్తకము దీబగుంట వీరేశ్వరస్వామి కంకితము చేయఁబడినను, కవి తన గ్రంథమును కుంచెటి బుచ్చయ్య యను కోమటియొక్క ప్రార్థనమీఁద రచియించి యందుఁ గోమట్ల నీవిధముగా వర్ణించెను—

శా. సాలంకాయనమౌని పూర్వమున భాస్వద్దివ్యతేజోధనుం
డా లీలానిధి వంశసంభవులలో నత్యుజ్జ్వలోదార వా
గ్జాలు రత్యర్థధనుల్ కుబేరసదృశుల్ సౌభాగ్యభాగ్యోదయుల్
మేలింపొందిన వైశ్యవర్థనులు గాంభీర్యామితౌదార్యులున్.

కవి నియోగిబ్రాహ్మణుఁడు; భారద్వాజగోత్రుఁడు; గిరియప్ప నందనుఁడు. కవి తన కయ్యలూరు మొదలయిన యగ్రహారము లుండినట్టు వ్రాసికొనియున్నాఁడు. ఈతని కాలము సరిగా తెలియదు. నూఱుసంవత్సరముల క్రిందటివాఁడయి యుండును. సానందగణేశ్వరములోని రెండుపద్యము లిం దుదాహరింపఁబడుచున్నవి—

ఉ. ఇంటికి నేగుదెంచి తనయింతినిగాంచి ప్రపంచవృత్తి నై
కొంటకుఁ బొంచి రత్నరుచికుండల మండిత గండయైన వా
ల్గంటికి శంభుఁడిచ్చిన వరంబు కరం బనురక్తిఁ జెల్పి క
న్గొంటి భయంబుఁ దక్కుమికఁ గోమలి కాముని లీల నేలెడన్.— ఆ. ౧.

ఉ. మీనము లెల్లలంగడిమి మ్రింగుచు గాలములందు డించు నెం
చేని పరాంగనారతికి దీకొని యేమిటులైతి మింతె కా
చా నలినాయతేక్షణల యబ్రపు గుబ్బల గోరులుంచఁగా
సోనగ నల్లవా రినుపసూదుల గ్రుచ్చిరి మచ్చరంబునన్.— ఆ. ౩.

నాగులూరి - శేషనాథాచార్యుఁడు.

ఈకవి శ్రీ పర్వతపురాణమనెడి యాఱాశ్వాసముల గ్రంథమును రచియించెను. ఈ పుస్తకమునకు శ్రీ శైలమాహాత్మ్యమని నామాంతరము గలదు. ఇతఁడు గ్రంథాదిని తెలుఁగు నిట్లు పొగడియున్నాఁడు—

చ. జనని సమస్తభాషలకు సంస్కృతభాష ధరాతలంబునన్
ఘన లలితార్థ గౌరవ వికాసి తెనుం గభిరమ్య మంతకున్

గనుఁగొనఁ జూతబీజమునకంటెను గోమల పత్త్రపుష్పశో
భన మృదుపల్లవాభినవ బాలరసాలము సొంపునింపదే.

అధునికుఁడే యయినను గవి యేకాలమునందుండినవాఁడో సరిగా తెలియదు. ఇతఁడు నూటయేఁబది సంవత్సరముల క్రిందటనుండి యుండవచ్చును. ఈతని కవిత్వము సరసమయినది. శైలిని జూపుటకయి శ్రీపర్వతపురాణమునుండి రెండు పద్యముల నిందుదాహరించుచున్నాను —

ఉ. శ్రీనగకంధరంబున వసించి చరించు పుళిందబృందముల్
భూనుత భోగమోక్షములఁ బొందఁగఁ జూచి నిలింపసంఘముల్
శ్రీ నిలయాభిరామమగు శ్రీగిరిమీఁదఁ జరింతురిట్లు య
మ్మానిత నాకసౌఖ్యమహిమంబుల నెల్లఁ దృణీకరింపుచున్. — ఆ. ౩.

శా. పాటింపందగు మజ్జగంబులఁ బుర ప్రత్యర్థి జూటాటవీ
కోటీకోటర పావనామరధునీ ఘూర్ణాంతరంగావళీ
వ్యాటీకాయత వేణికానికర సమ్యక్స్పృశ్యతోయచ్ఛటా
చాటుత్వంబువహించు శ్రీనగముపైఁ జంచజ్జలశ్రేణికల్. — ఆ. ౬.

గుడిపాటి - కోదండపతి.

ఈకవి శృంగారరసమంజరి యనుపేర భానుమిశ్ర విరచితమైన రసమంజరిని మూఁడు గుచ్ఛములనుగాఁ దెనిఁగించెను. ఈగ్రంథము శృంగారనాయికా నాయక లక్షణములను దెలుపునది. కవి నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. పూర్వకాలమునందు నంబుఁడను చంద్రవంశపురాజొకఁడు కర్ణాటకదేశమును పాలించుచుండెనఁట. అతఁడు స్వీయమహిమచేత "యోగవాగ"ముల నెక్కి రహస్యముగాఁ బోయి ప్రతిదినమును కాశికాపురములో గంగాస్నానమును జేసి వచ్చుచుండెనఁట! ఈ రహస్యము నతని భార్య కనిపెట్టి యొకనాఁడు తన్నుఁగూడ వెంటఁ గొనిపొమ్మని భర్తను నిర్బంధపెట్టెనఁట. అతఁడామె నిర్బంధమును మానుపుకోలేక భార్యను వెంటఁ గొనిపోఁగా, కాశీపురమును జేరిన తరువాత నామె బహిష్ఠయయ్యెనఁట. అందుచేత యోగవాగములు మయిలసోఁకి నడవకపోయినందున నతఁడు స్వపురమును జేరుట కుపాయము తోఁచక పరితపించి గంగాతీరమునందున్న బ్రాహ్మణులను బ్రార్థింపఁగా వారు తమకుఁ గర్ణాటక రాజ్యమునందు వృత్తులనొసఁగునట్లు చాముడేశ్వరీ సన్నిధానము నందాతనిచేతఁ బ్రమాణము చేయించుకొని స్నానము చేయించి యాతని భార్యనప్పుడే

తమ మంత్రప్రభావముచేత శుద్ధురాలినిజేసి యోగవాగములను నడిపించి యా రాజ
సంపతులను స్వరాజధానికిఁ బంపివేసిరఁట. అటు తరువాతఁ గొన్ని సంవత్సరములకు
దేశమున క్షామముసంభవింపఁగా నాశ్వలాయన సూత్రులయిన యాబ్రాహ్మణు
లు కుటుంబములవారు బైలుదేరి పదుమూడు గోత్రములవారు నందునిరాజధానికి
వచ్చిరఁట! అప్పుడు రాజు తాను జీవనములు కల్పించెదనన్న బ్రాహ్మణులు వీరేయని
చూపుటకయి సాక్షులను దేవలయనని కోరఁగా వారు కాశికాపురమునుండి చాము
ండేశ్వరీ మహాదేవినే గొనివచ్చి యామెచే సాక్ష్యమిప్పించిరఁట! అంతట రాజు వారి
మ కద్భుతపడి తననేరిట నందవర మను గ్రామమునుగట్టించి వారికగ్రహారముగా
నఁట. నందవరమునందుండిన బ్రాహ్మణులగుటచే వీరు నందవరీకులనఁ బడు
వీరినే కరణకమ్మలనియుఁ జెప్పుదురు. ఈయోగవాగములకథ యెట్టిదయినను,
కాటకము సంభవించినప్పు డార్యావర్తమునుండి దక్షిణహిందూస్థానమునకు
తెలుఁగుదేశములో వృత్తులను సంపాదించుకొన్న విషయములో సందేహ
డదు. ఈ తెగబ్రాహ్మణు లిప్పుడు కృష్ణా కర్నూలు బళ్ళారిమండలములలో నధిక
గా వ్యాపించియున్నారు. వీరిలో నల్లసాని పెద్దన, రాయని భాస్కరుఁడు
మొదలయిన వారు మహాప్రసిద్ధులు. కవి మూడవగుచ్ఛము యొక్కకడపటఁ దన్ను
గూర్చి యిట్లు వ్రాసికొనియున్నాఁడు—

సీ. శ్రీకరనందవరీకాగ్రగణ్యుండు వహిమీలు గుడిపాటివంశభవుఁడు
బిరుదుగానవఖండ సురతాణిపేరంది మహితుఁడౌ వేంగళమంత్రిపౌత్రుఁ
డతులితుఁడౌ రంగయామాత్య తనయుండు వీరమాంబానంద వృద్ధికరుఁడు
సింగన్న వెంగళ శ్రీనిధు లనుజులై భాసిల్లు కోదండపతి ఘనుండు
సరసకవితాచమత్కార సార్వభౌముఁ । డవని శ్రీరంగధామదయాశ్రయుండు
నెలమి రసమంజరిని రచియించెనందు । సరవిగాఁగఁ దృతీయగుచ్ఛంబు తనరు.

ఈ పద్యమునుబట్టి కవి వేంగళమంత్రి పౌత్రుఁడనియు, రంగయామాత్యునకును
వీరమాంబకును బుత్రుఁడనియుఁ దెలియవచ్చుచున్నది. ఇతఁ డాశ్వలాయన
సూత్రుఁడు; భారద్వాజగోత్రుఁడు. ఈతఁడే కాలమునందుండినవాఁడో నిశ్చయముగాఁ
దెలియదు. ఇన్నూఱు సంవత్సరముల క్రిందటనుండి యుండునేమో! ఈతని కవిత్వము
నందుఁ గొన్నిదోషము లున్నను గవిత్వము రసవంతమయినదే. రసమంజరిలోని
యొక్కొక్కగుచ్ఛమునుండి యొక్కొక్క పద్యము నిం దుదాహరించుచున్నాను—

చ. జలదము నాథులంగురియఁ జాలెనె నీళ్ళనె చిన్కుఁ, బచ్చికల్
కలయఁగ నించెఁగా గిరులు కాంతుల నీనెనె, యెల్లవృక్షముల్

ఫలములొసంగుఁగాని పతిపంక్తులనిచ్చెనె, నిర్దయాత్మ హా
కులటకుఁగాఁగ నేమి యొనఁగూర్పఁగ నేర్చితి వంబుజాసనా. — గు. ౧.

చ. పదరుచు నీవిటూరికిని శైనము పోయెదనన్నమాత్రలో
నదటున మేనుచిక్కి వలయంబులు జాఱెను నీది యంగరం
బదిర యొసంగినం గరమునందు ధరించెదఁ గంకణంబుగాఁ
జెదరక యిమ్మటంచు వెలచేడియదోచు నెటుస్వాటుంబటుల్. — గు. ౨.

చ. ప్రతిఫలితామృతాంశువును భామ ముఖంబనిగొంచి నాయకుం
డతులిత లీలమీఱఁ బరిహాసము చేసిన నింతయేనియున్
బ్రతివచనంబు లేమిఁగని పైదలి మౌనముఁ జెందెనంచుఁ దా
నతిపులకాంకితంబయిన హస్తముచేఁ దడవుం బ్రియంబునన్. — గు. ౩.

వీరేశము - లక్ష్మీపతి.

ఇతఁడభిమన్యు పరిణయమనెడి యైదాశ్వాసముల ప్రబంధమును రచియించె. ఇతఁడు సృష్టికరణవంశజాతుఁడు. వీరేశము కృష్ణరాజునకును రంగమాంబకును జనియించినవాఁడు. ఇతఁ డభిమన్యు పరిణయములోఁ దన్నుఁగూర్చి యిట్లు చెప్పుకొనుచున్నాఁడు—

ఉ. మాగధవంశసంభవుఁడ మానిత వీరేశకులావతంసుఁడన్
భోగబిడౌజుఁ డార్యజన పూజిత వేంకట కృష్ణరాజుకున్
బాగుగ రంగమాంబకును నౌరసపుత్రుఁడ లక్ష్మణాఖ్యుఁడన్
శ్రీ గలుగన్ రచించెదను నే నభిమన్యుచరిత్ర వేడుకన్.

ఇతఁ డెప్పు డెక్కడనున్నవాఁడో తెలియరాలేదు. దాదాపుగా నితఁడు నూఱు సంవత్సరములక్రిందటివాఁడయి యుండును. ఈతని కవిత్వ మంత మంచిది కాదు. అందు ఛందో వ్యాకరణదోషము లనేకములు కానఁబడుచున్నవి. అభిమన్యు పరిణయములోని రెండు పద్యముల నిం దుదాహరించుచున్నాను—

ఉ. పన్నిన వీరయోధులను బాహుబలంబున నుగ్గుసేయు సం
పన్నుఁడ వార్య సత్వుఁడవు పాండవ పౌత్రుఁడ వైన నిన్ను నన్
జిన్నెల పువ్వులు న్సరులుఁ జెన్నుగఁ గూర్పను నేరనట్టి యీ
కన్నియలెల్లు నీమనసు కాంతుఁ గరంగఁగఁ జేయువారలో. — ఆ. ౧.

ఉ. నారదమౌనిమాట మదినమ్మితి నేఁడది కానిచందమై
దూరము నాట కానఁబడెఁ దూర్వ్యరవాదులఁ జుట్టుపక్కముల్
వారును వీరెమర్కొనుచు వచ్చుట కియ్యదివేళ పోవుచు
న్నారిఁక విఘ్నముల్గలవె నన్నిట దైవము నోసప్రచ్చునే. — ఆ. ౪.

అజ్జరపు - పేరయలింగము.

ఒడయనంబివిలాసమనెడి స్థలపురాణ గాథను దెనుఁగున నాలాశ్వాసముల గ్రంథమునుగా రచియించిన యీకవి శైవుఁడైన యాఱువేల నియోగిబ్రాహ్మణుఁడు. ఇతఁడు పదునెనిమిదవ శతాబ్ద మధ్యమునందనఁగా నిప్పటికి నూటయేఁబది సంవత్సరములక్రిందట నుండినట్టు కనుపట్టుచున్నాఁడు. ఒడయనంబి విలాసముయొక్క యవతారికయందున్న

ఉ. బమ్మెరవంశమందునను బ్రౌఢసరస్వతి పట్టుగాంచి తా
నెమ్మెదలిర్పఁ గేసనకవీశ్వరు లప్పమనామసాధ్వియం
దిమ్మహిఁ గూర్మిఁ గన్న సుత యెల్లమయందును బేరయాఖ్యుఁడౌ
న్నమ్మతిఁ గంటి వీరనరసమ్మను గంగనమంత్రి యుగ్మమున్.

అను పద్యమునుజూచి భ్రమించి యొకరీకవీశ్వరుఁడు బమ్మెర పోతరాజుగారి బావమఱఁదియని వ్రాసియున్నారుగాని యీయంశమంత విశ్వాసార్హమయినదిగాఁ దోఁచదు. పయిపద్యము నాయొద్దనున్న వ్రాఁతపుస్తకమునందిట్లున్నను ముద్రితప్రతిలోఁ దప్పుల కుప్పఁగా నచ్చొత్తింపఁబడియున్నది. ఇందుఁ జెప్పఁబడిన కేసనకవీంద్రుఁడు బమ్మెర పోతనామాత్యుని తండ్రియైన కేసనకాఁడు. తన తండ్రి కవీశ్వరుఁడయినట్టు పోతన భాగవతమునఁ జెప్పుకొనియుండలేదు; తనకన్న యొకఁడుండినట్టు చెప్పుకొననేకాని తోఁబుట్టిన పడుచున్నట్టును జెప్పుకొనియుండలేదు. అంతేకాక "తనకు లక్కమాంబ ధర్మగేహినిగాఁగ" అని పోతన తనతల్లి లక్కమయైనట్టు చెప్పుకొన్నాఁడు. ఈ కేసన్నభార్య లక్కమాంబగాక యప్పమయైనట్టు కవియే వ్రాసియున్నాఁడు. అయినను గవి మామగారు పోతనామాత్యుని తండ్రియైన కేసనయని సమర్థించుటకయి యొకరు పద్యములోని "కేసన కవీశ్వరు లప్పమనామసాధ్వి" యన్న భాగమును "కేసనకవీంద్రుఁడు లక్కమనామసాధ్వి" నని దిద్దుటకయి సహితము ప్రయత్నము చేసినారు. ఈ కవికి బమ్మెర పోతనామాత్యుని వంటి కవి శ్రేష్ఠుఁడే బావయయి యుండినపక్షమున, అతఁడా బంధుత్వమును దెలుపు

కొనకుండఁడు. కవి యీ గ్రంథమును వ్రాయునప్పటి కీతని మనుమఁడుకూడ పెద్దవాఁడయి యున్నందున, ఆకాలమునకుఁ బోతన కవిత్వ మారంభింపని పిన్నవయసువాఁడగుటచేత నాతనిఁ జేర్పఁ గానలేదని చెప్పుటకు సహిత మవకాశము లేదు. ఈ కవి తన వంశ మూలపురుషుఁడైన కొండన గజపతియైన వీరనృపాలునిచే గోదావరి మండలములోని యజ్జరపుగ్రామము నగ్రహారమునుగాఁ బడసిన ట్లీ క్రింది పద్యమునఁ జెప్పియున్నాఁడు—

శా. శ్రీరంజిల్లఁ జెలంగుచున్న గజరాట్సింహాసనాధ్యక్షునిన్
ధారాళంబుగ వేదశాస్త్ర బహువిద్యారూఢి మెప్పించి యా
వీరాగ్రేసరుఁ డియ్యఁ గొండన మహావిఖ్యాతిగా గౌతమీ
తీరక్షోణిని నజ్జరంబనఁగఁ దాఁ జెచ్చెన్మహాగ్రామమున్.

ఇందుఁ జెప్పఁబడిన వీరాగ్రేసరుఁడు

మ. ధర కెందూళులు కృష్ణరాయలచమూధాటీగతి న్వింధ్యగ
హ్వరముల్దూఱఁగఁ జూచి తారచటఁ గాపైయుండుటం జాలన
చ్చెరువై యెట్టని వింత చీఁకటులువచ్చెం జూడరే యంచు వే
సొరిదిం జూతురు వీరరుద్రగజరాట్శుద్ధాంత ముగ్ధాంగనల్.

అని మనుచరిత్రమునందుఁ గృష్ణరాయనిచే నోడింపఁబడినట్టు చెప్పఁబడిన వీరరుద్రగజపతి యేమోయని యూహ పుట్టుచున్నది. ఆ యూహయే నిజమయినచోఁ గవివంశమునకు మూలపురుషుఁడయిన కొండన పదునాఱవ శతాబ్దాదియం దుండియుండవలెను. కవి కొండన కేడవపురుషుఁడయినందున నొక్కొక్కపురుషునికి ముప్పదేసి సంవత్సరములచొప్పునఁజూచినచో నీపేరయకవి ౧౭౫౦ వ సంవత్సర ప్రాంతములయం దుండియుండును. పలివెల మొదలయిన గ్రామములయం దిటీవలఁ జేరిన వేశ్యలను వర్ణించియుండుటచేతను, పదునేడవశతాబ్దమునందలి కవుల గ్రంథములలోని పద్యములనుజూచి యటువంటి పద్యములను జేసియుండుటచేతను, మఱికొన్ని కారణములచేతను బేరయకవి పదునెనిమిదవ శతాబ్దమువాఁడని నిశ్చయముగాఁ జెప్పవచ్చును.

చ. మొదలను బద్మసూతి నవమోహినులౌ తెలుగంటి కొమ్మలన్
ముదమునఁ దా సృజించి సుమనోహరమూర్తుల దక్షవాటికా
సుదతులఁ దా నొనర్చి యట సొంపునఁ బల్వెల వారకాంతలన్
గదలక తా సృజించెఁ గరకౌశల మొప్పుచునుండ మానినీ.

అని పలివెల వారకాంతలు వర్ణింపఁబడిరి. పదునేడవ శతాబ్దారంభమున సారంగు తిమ్మన వైజయంతీవిలాసమున

ఉ. ఒక్కనిఁ బిల్వనంపి, మఱియొక్కనిచేతఁ బసిండిపట్టి, వే
ఱొక్కనినింటికేగుచు, మఱొక్కని నా నడుచక్కి నొక్కచోఁ
బొక్కి కలంచిచూడ భ్రమఁబొంది విటుల్తెలియంగ లేరుగా
కెక్కడి సత్య మేడ వల పెక్కడి నేమము వారకాంతకున్?

అని వ్రాసినపద్యము ననుసరించి యీ పేరయకవి

ఉ. ఒక్కని డాయరమ్మని మఱొక్కనిఁ గన్గొని ముచ్చటించి వే
ఱొక్కనిఁబొంది రొక్కము మఱొక్కని చేఁగొని వేడ్క వారికిన్
ఎక్కుడు ప్రేమలుండ వలపించుట ధర్మము గాక యయ్యయో
యొక్కనియందె తా వలచియుండుట న్యాయమె వారకాంతకున్.

అని వ్రాసియున్నాఁడు. ఈ యొడయనంబివిలాసమను స్థలపురాణము విప్రనారాయణ చరిత్రమునుజూచి దానిని మించునట్లుగా కల్పింపఁబడిన కథయే యయినను, ఇందలి కథ వైజయంతీ విలాసములోని కథకంటెను నెక్కువ నీతిబాహ్యమైనదిగానున్నది. కవిత్వమునం దందలి సారస్యమును నిందుఁ గానరాదు. ఇందుఁ దండ్రియే యొడయ నంబికి వలసినంత ధనమిచ్చి యది వేశ్యాపాలుచేసి దాని నెప్పుడును విడువవలదని కొడుకునకు బుద్ధిచెప్పెను—

చ. నగవుదలిర్ప మోమున ఘనంబగు వేడుక నివ్వటిల్లఁగా
నగపతి ధైర్యు నయ్యొడయనంబిని గాంచి బుధేంద్రుఁ డిట్లనున్
బగలును రేయి నిమ్మగువఁ బాయక యుండుమటంచు నీకు నిం
పుగ నిరతవ్యయంబునకుఁ బొందుగ నిచ్చెద నూఱు నిష్కముల్.

ఇందుఁ బాతివ్రత్యమునకంటె వేశ్యావృత్తియే మేలయినదని యీశ్వరుఁడే బోధ చేసెను—

సీ. సర్వస్థలంబుల సరసమాడఁగరాదు వలసినప్పుడు రతిఁ గలయరాదు

* * * *

ధాత్రిపై దంపతులకెల్లఁ దలిరుబోఁడి.

* * * *

సీ. మగనిచే బాధలు మామచేఁ బీడలు నత్తచే నాడిక లరయ లేవు
మఱఁదులచేఁగోట్లు మఱఁదండ్రచేఁదిట్లు వదినెల సరిపోట్లు బావపోట్లు
బంధుల కగపడు బాధలింతయు లేవు * *

* * * *

కావునను వేశ్యతనువాంఛ * * *
నిహముఁ బరమును దగఁ గల్లు నిడువంచన. *

ఇందు వేశ్యవాటికలో అంకని పలికినవారి నందఱినిబట్టి యముఁడు దండించునని చెప్పఁబడినది.—

ఉ. పంకజపత్రనేత్ర విను పట్ట్వెలలోపల వేశ్యవాటిలో
నంకని యెవ్వఁడేఁ బలుకు రంగుగ వానినిబట్టి మీఁద ని
శ్శంకను సారెబూత లురుచంద్రకఠార కఠోరశూల బా
ణాంక విశాలతోమర మహత్తరహేతులఁ గ్రుంతురెంతయున్.

ఇఁక జగత్తున దుర్నీతి యింతకంటెను బయిక్కిఁబోవుట సాధ్యమగునా? ఈ పుస్తకము నందు దుర్నీతి పారమును కడముట్టినదనియే చెప్పవచ్చును. భక్తుల మహిమలను జూపెడి యిటువంటి పుస్తకములే లోకమున కనంతమయిన చెఱుపును గలిగించు చున్నవి. ఈ స్థలపురాణమునం దీశ్వరుఁడు బోగముదాని చంటిలోనే ప్రత్యక్ష మయినట్టు చెప్పఁబడినది.

ఈ పేరయకవి భారద్వాజసగోత్రుఁడు; కొండనకును బాపమాంబకును బుత్రుఁడు. అక్కడక్కడ వ్యాకరణదుష్టములైన ప్రయోగము లనేకములు కానఁబడు చున్నను మొత్తముమీఁద నీతని కవనచాతురి శ్లాఘ్యమైనదిగా నేయున్నది. ఒడయనంబి విలాసమునుండి మఱి మూఁడుపద్యముల నిం దుదాహరించుచున్నాను.—

ఉ. ఎక్కి మహేశుఁ డప్పరము నెక్కువమీఱిన ఫాలదృష్టి చే
నొక్కటిగాఁగఁజూచుచు మహోజ్జ్వలరూఢిఁ బసిండికొండఁ దా
నెక్కుగఁజెట్టి దేవత లహీనగుణుండని సన్నుతింపఁగాఁ
దక్కరి దైత్యులందునుము తత్సమయంబున శంభుకన్నులన్.— ఆ. ౨.

చ. ప్రియతనయామణీ! చదువు ప్రీతిని జెప్పిన బాపనయ్యనున్
నయముగ నాటపాటల ఘనంబుగ నేర్పిన గాయకోత్తమున్
జయముగ సత్కవిత్వమును జక్కఁగ నేర్పిన సత్కవీంద్రునిన్
నయమునఁ బారితోషికమునం దనియించిరి వ్యర్థమయ్యెఁగా.— ఆ. ౪.

ఉ. కమ్మనిగోఘృతమ్ము తెఱగంటికి నర్పితమైన యన్నమున్
దిమ్మనము బ్రసాదములుఁ దేనెతోనల బహుశాకపాకముల్
కమ్మని పిండివంటలును గాంచనవర్ణముగల్గు పప్పుమో
దమ్ముగ వారలుం గుడిచి తద్దయు సన్నుతిచేసి రందఱున్.— ఆ. ౬.

అదినముననే నేను మీ కుమారుఁడనై మఱలఁ బుట్టితిని. మీవంటి గొప్పవారి బిడ్డనికిఁ దగిన రూపమును ఉద్యోగమునుఁ గలుఁగుట కేమి యాశ్చర్యము.

ఇట్లిద్దరు నన్యోన్య దర్శన జనితానంద రసమగ్నులగుచుం గొంతవరకు నొకరి క్షేమసమాచారము లొకరరసి యిష్టగోష్ఠినుండిరి. అప్పుడు—

మాలతి— నేను మీవలనఁ గోరెడి యుపకార మెద్దియనఁగా, ఈ రాజ్యము నాకుఁ బరమాప్తులగు బంధువులది. ఇంత యేల. నే నా జన్మాంతము నిచ్చటనే నిలువవలసినవాఁడను. ఈరాజ్యము పరాధీనమైనయెడల నాకు జీవనభంగము గలుగును కాఁబట్టి—

మాలికాఫరు— ఓహో! అలాగా! అట్లయినయెడల నే నిప్పుడే యీ రాజ్యమును విడిచెదను.

మాలతి— అట్లు విడిచినచో మీ పైవారివలన మాటరాదా?

మాలికాఫరు— ఆ భయము లేదు. చక్రవర్తికి నేనీరాజ్యమును జయించుట తెలియనీయక నచ్చటచ్చట దోచుకొనివచ్చితినని చెప్పెదను.

మాలతి— మిక్కిలి సంతోషమైనది. నేను మీకుచేసిన మేలు కొద్దియేయయిన నిప్పుడు నా ప్రాణములును నా బంధువు లందరిప్రాణములును సంరక్షించుట మీ యౌదార్యమును దెలియఁజేయుచున్నది.

మాలికాఫరు — ఇది యౌదార్యము కాదు. మీ బంధువుల రాజ్యమని తెలియక చేసిన యపరాధము క్షమింపుఁడు.

మాలతి— మీ సజ్జనత్వమును వర్ణింపఁజాలను. మీ కిచ్చట పట్టుపడిన యపరాధులను నా కొప్పగించి యీరాత్రి తెల్లవారునప్పటికి మీరందరును బయలుదేరి ముందు మకామునకుఁ బోవలయును. ఇంతే నాకోరిక. నన్ను మన్నింపుఁడు.

మాలికాఫరు మిక్కిలి హర్షమునొంది వెంటనే యొక భటునిఁ బిలిపించి యచ్చట పట్టుపడిన యపరాధులను దెప్పించి మాలతి కొప్పగించెను. ఆమె వారి నందరిని మిక్కిలి మర్యాదలతోఁ దనయింటికిఁ గొనిపోయి, సావటియందు వారి వారికిఁ దగిన యాసనములఁ గూర్చుండఁజేసెను. మాలతియు మాలికాఫరును మాటలాడిన విషయములు, మాధవి తప్ప మరి యెవ్వరు నెఱుఁగరు. రాజు ప్రధానియుఁ దమ్మితరులు దెలిసికొనకుండునట్లు నటించుచుండిరి. కాని మాలతియు, మాధవియు మాత్ర మెఱుఁగుదురు.

ఈ చరిత్రముతో మాలికాఫరు చరిత్రము సంబంధించియున్నంతమట్టుకుఁ దెలుపఁబడియున్నను స్వకాయకష్టములచే వృద్ధిలోనికివచ్చిన యీతని చరిత్రము విన

నింపుగ నుండుసుగాన కొంచెము సంగ్రహముగ వివరింతము. ఈతఁడు మొట్టమొదట దక్షిణ హిందూస్థానముమీఁదికి దండెత్తివచ్చిన మహమ్మదీయులలో మొదటివాఁడు. హిందువుఁడైనను ఢిల్లీ చక్రవర్తియైన అల్లాయుద్దీనుచేత బానిసగాఁ బట్టుపడుటచే మహమ్మదీయమతమునందుఁ బ్రవేశించెను. ఐనను నవాబీతని "కాఫర్" అనియే పిలుచుచువచ్చెను. మహమ్మదీయులు కానివారిని కాఫరులని తురకలు వాడుదురు. తరువాత నా బానిసవానికిఁ బూర్వపు నామధేయము మల్లియనియు, తురకలు వాడెడు కాఫర్ అనునదియుఁ జేరి మల్లికాఫర్ అని పేరేర్పడినది. ఈతఁడు ద్వారసముద్రమును జయించెను. ఒరంగల్లు రాజును ఢిల్లీకిఁ గప్పమిచ్చునట్లు చేసెను. కాంచీపురమును జయించుట చక్రవర్తికిఁగాని అచ్చటి గొప్ప యుద్యోగస్థులకుఁగాని తెలుపక రహస్యముగ నుంచెను. రామేశ్వరమువరకు యుద్ధయాత్రచేసి యచ్చట పూర్వము తాను మృత్యుముఖమునుండి తప్పించుకొని వచ్చిన తావుననే తన జయసూచక వ్యాజమును గల్పించి యొక కట్టడమునుఁ గట్టించెను. ఇప్పటికిని ఆ చిన్నదీవియం దాకట్టడము నిలిచియున్నది. తరువాత మాలికాఫరు కొద్దికాలములోనే చక్రవర్తి పదమును సయితము పొందెను. ఆకాలమునందు నిజముగ మాల్యవంతుఁడు పురుషుఁడే యైనయెడల చోళరాజ్యము మిక్కిలి యున్నతదశలోనికి వచ్చియుండును. అంత మట్టుకు మాలతి యోచించక సాధ్యమైనంత వేగముగఁ దనభర్తతోఁగూడి సుఖించవలెనను కోర్కిమాత్రమే కలదియై యుండెను.

పదునైదవ ప్రకరణము.

మాలతి నిజరూపముతోఁ దన బంధువులం జేరుట.

ఆనాఁటి సాయంకాలమున మాలతీదేవియు నా సావడియందే యిటు నటుఁ దిరుగుచుఁ గాంచీనగరమునకుఁ గల్గిన కష్టములను గురించియు మహారాజు, మహారాణి, ప్రధాని, వారి కుటుంబమువారు నెక్కడనున్నారో, యేమయిరో, వారివార్తయే తెలియకున్నయది, యనియు నీవిషయముల నెఱుఁగని యట్లు మాటలాడుట కారంభించెను. మహారాజు మంత్రియుఁ దమ స్థితు లితరులకుఁ దెలియకుండునట్లు నటించుచుండిరి. సోమయాజి యేమియైన మాటలాడ నుద్దేశించినచో వద్దని మహారాజు సైగఁ జేయుచుండెను. రాఘవుఁడును మారువేషముతోనే యచ్చటనుండెను. అంతట దైవవశముచేత నా వీధిదారి నొకబండి పోవుచుండెను. ఈ సావడియందు వీరాడుచుండెడి మాటలా బండిలోనున్న యొక పురుషుఁడు విని బండి నిలిపించి తాను

దిగివచ్చి ఆ సావడియందుఁ బ్రవేశించెను.

మాలతి— మీది యేయూరు? ఎక్కడికి పోయెదరు?

మాది కాశీదేశము. నేనొక సంస్కృతపండితుఁడను. రామేశ్వరయాత్రకుఁ బోవుచున్నాము. ఈ పట్టణపు రాజుగారి దర్శనము చేసి, కొంచెము సంభావన పొందవలెనని వచ్చితిని; గాని వారికి సంభవించిన యుపద్రవములు విని మిక్కిలి విచారించుచున్నాను. ఇప్పుడేమిచేయఁగలను? దయచేసి యీరాత్రి యిచట నివసించుటకు స్థలమిప్పించవలెను. ఉదయమునందే బయలుదేరిపోయెదము.

మాలతి— మీ రొక్కరేవచ్చినారా మఱెవ్వరైన నున్నారా?

నేనును నాభార్యయుమాత్రము వచ్చినాము.

మాలతి— రండు. ఆ యాసనమునఁ గూర్చుండుఁడు.

అప్పుడు మాలతి యొక పరిచారికనుబిలిచి "నీవా బండియొద్దకుఁబోయి యామెను బిలుచుకొని ప్రక్కదారిని, మన పెరఁటియందలి స్నానపుగది బాగుచేసి యందుఁ బ్రవేశపెట్టుము. ఆమె వంటచేసికొనుటకుఁ దగిన సాధన సామగ్రులను సిద్ధముచేసియుమ్ము." అని యాజ్ఞాపించెను. అట్లు జరిగెను. అంతట వీరన్నమంత్రి వాడుకప్రకారము సైనికులవద్దనుండి వచ్చి తన మనమున "నేఁటితో మన సైనికుల నందరినిగూడఁ గట్టితిని. వారందరు నెంత చెదరియున్నను నేనొక్క శంఖము నూదినంతలో నందరుం జేరుకొనెదరు. రాజుగా రెక్కడనున్నది తెలియకయున్నది, గాని నేడు తెల్లవారగనే మరల యుద్ధమారంభింపవలసినదే. కానిమ్ము. రాజుగారు మారువేషముతో నీగ్రామమునందే యెచ్చటనో యుందురు. నేను మరల కోటను జయించి శ్వేతధ్వజము నెత్తించఁగనే బయల్పడుదురు." అని చింతించుచుఁ దన వాడుకప్రకారము వర్తకవేషముతో నా సావడికివచ్చి, యొకతావునఁ గూర్చుండెను. అప్పుడు వారి కిట్లు సంభాషణజరిగెను.

మాలతి— శత్రుబాధలు సమస్త రాజ్యములకును గలిగినవే. ఇక్కడి రాజమంత్రులును దగిన పరాక్రమముతోనే పోరాడిరి. కాని పెద్దకాలముగానున్న ప్రధానిగారిని యుద్ధమందు విడిచి (చిఱునవ్వుతో) ఆయన కుమారుఁడు యుద్ధముచేయక యెక్కడికో పోవుట యుచితముగలేదు.

రాఘవుఁడు— మీరట్లుచెప్పవద్దు. రాఘవరాజుగారు స్నేహపాత్రులు మిత్రులయం దెడతెగని ప్రేమగలవారు గావున తన స్నేహితునికి సాహాయ్యముచేయుటకై యెవ్వరో చెలికానియింటికిఁ బోయియుందురు. వారిమనస్సు నంత బలవంతముగ నాకర్షించుటచే నాతని మిత్రునిదే తప్పనవలెను.

సోమయాజి—మీరు చెప్పిన వాక్యమునందు 'చెలికాఁడు' అను పురుష వాచ

కమునకు మారు స్త్రీవాచకముఁ బ్రయోగించినచో మీరు చెప్పినది పరమసత్యము, కారణ మేమనఁగా నాయన మనస్సు నాకర్షించినది నీలాచలముకూతురే. అది యొక్కరి నేరముకాదు. ప్రధానియొక్క నేరమని చెప్పవచ్చును.

ప్రధాని— అది యెట్లు ప్రధాని నేరమయ్యెనో దయచేసి కొంచెము వివరించి చెప్పుఁడు.

సోమయాజి— కుమారునికిఁ జిన్ననాడే వివాహము సేయకుండుట పెద్దనేరము.

వీరనమంత్రి— అతిబాల్యవివాహములం జేసికొనియును, ఈడుకాని వివాహములం జేసికొనియును సుఖపడుచున్నవారి ననేకులను జూచుచునేయున్నాము.

మహారాజు— ఆతఁ డెట్టివాఁడైన ఈ మహోపద్రవ సమయమునం దేమియయ్యెనోయని యాతని తల్లిదండ్రు లెంత దుఃఖించుచుందురో.

కాశీదేశపు బ్రాహ్మణుఁడు— ఈ యుపద్రవము రెండు సంవత్సరములక్రిందట ఒరంగల్లునకును సంభవించినది. క్షత్రియకులమునందుఁ బుట్టినవా రనేకులు మహమ్మదీయుల బారిఁ దప్పించుకొనుటకై స్వదేశమును విడిచి యక్కడక్కడ దాగికొనుచున్నారు.

ఆమాటలకు మాలతి మిక్కిలి దుఃఖించి యేమియనుటకు నవకాశము యూరకుండెను. ఆసమయమునం దొక మంగలి దొక చిన్న మగశిశువును బట్టికొని వీధిద్వారము కడకేతెంచి మాల్యవంతుఁడుగారూ! అని పిలిచెను.

మాలతి— నీ వెవతెవు? ఏమిపనిమీఁద వచ్చితివి?

మంగలిది— నేను మంత్రసానిని. తమ సెలవుప్రకారము.—

మాలతి— (ఊరకుండుమని కన్నులతో సైగఁజేసి) ఈ శిశువెవరు?

మంగలిది— ఈపిల్లఁ డొక బాపనమ్మకుఁ బుట్టినవాఁడు. ఆ యమ్మ విధవరాలు గనుక పరమరహస్యముగ నీ శిశువును గని నాచేతికిచ్చి యెవ్వరికిని దెలియకుండునట్లు చంపి పారవేయుమనెను. నేను చంపఁజాలక రహస్యముగా నమ్ముకొనవలెనని యిటు దెచ్చితిని. కొనెదరా?

వీరనమంత్రి— ఆ బాపనమ్మ యెవరో చెప్పఁగలవా?

మంగలిది— అమ్మయ్యో! అట్లు మీరడుగనుగూడదు. నేను చెప్పనుగూడదు.

సోమయాజి— పోనిత్తురూ. అది యెవరైన మనకేమి? ఊరక వినుచుండరాదా?

వీరనమంత్రి— ముసలిదానా! యిక్కడనున్నవారందరును దూరదేశస్థులేకాని యీ గ్రామస్థు లెవ్వరును లేరు. మరియొక యుపద్రవము పుట్టదు. భయములేదు. ఈ శిశువును గన్నతల్లి యెవ్వరో చెప్పుము. చెప్పనియెడల నీయన కొనరు.

పదునొకండవ ప్రకరణము.

ఇంతవరకును లేనిపోని సంగతుల నెన్నింటినో చెప్పి మీమనస్సులను నొప్పించుచు చుంటిని. కాఁబట్టి యో చదువరులారా! నన్ను క్షమింపుఁడు. అట్లు కటకము చేరిన తరువాత నొకనాఁడు విక్రమసేన మహారాజు త్రివిక్రమునిఁగాంచి "అమాత్యా! నేను బహుదినములనుండి నీతో నొకసంగతిఁ జెప్పవలెనని ప్రయత్నించు చుంటిని. కాని నీకు ప్రయాస మీయవలసివచ్చునని మఱల చింతించి యూరకొనుచున్నాను. కావున నీకు సులభముగాఁ దోఁచినయెడల నీకార్యము శిరసావహించవలెను" అనెను. త్రివిక్రముఁ డామాటలను విని వినయముతో నిట్లనియె.

త్రి— మహాప్రభూ! తమ పాదసేవకుఁడను. నాకు సాధ్యమగునంతవరకు దేవరవా రేమి సెలవిచ్చిన నది సేయంగలవాడ. దీనికిఁ దమ రింత సందేహింపవలెనా. తమ చిత్తంబున రుచించినపక నాయందలి కటాక్షముచే నాకు ఏలినవారు ఆపనిని చెప్పి సంతోషపెట్టవలెనని తమ సేవకుఁడు తమకు విన్నవించుచున్నాఁడు.

విక్ర— త్రివిక్రమా! నీవు చెప్పినమాటలవల్ల మాకు నిండా సంతోషం కలిగినది. విజయనగరం మహారాజుగారు మా మేనల్లుడు. ఆయనవద్దనుండి మావద్దకు యెప్పుడూ యేమీ కబురులు రావడంలేదు. కనుక నీవు ఆయనవద్దకు వెళ్లి మేము యిచ్చు బహుమతుల నర్పించి రేపటి దశమినాడు మన యువరాజు మానసారుని వివాహమునాఁటికి దీసికొని రావలెను. నీవు వారి నెఱుఁగుదువుగావున నిన్ను పంపవలెనని మా యుద్దేశము.

త్రి— చిత్తము. తమరు యెప్పుడు బయలుదేరుమన్న నప్పుడే నేను బయలుదేరుటకు సిద్ధముగానున్నాను.

వెంటనే విక్రమసేన మహారాజుగారు తనవద్ది యాభరణములలో నమూల్యములగు నాభరణముల నొకకొన్నింటిని, నింక విజయనగరమునందు దొరకని తన దేశములోని యితర వస్తువుల నొక కొన్నింటిని త్రివిక్రముని చేతికిచ్చి యా నాడే బయలుదేరుమని సెలవొసంగిరి. త్రివిక్రముఁడును తత్క్షణమే తగు మనుష్యులతోఁ బ్రయాణమాయెను.

అట విజయనగరము మహారాజుగా రొకనాఁడు న్యాయస్థానమునకు వచ్చి కూర్చుండిరి. న్యాయాధిపతి మొదలగువారును మహారాజుగారిం బురస్కరించుకొని తమతమ పనులను జాగరూకులై యొనర్చుచుండిరి. అప్పుడొక నేరముచేసినవాఁ డొకఁడు కొందరు జవానులచేఁ బట్టుకొనఁబడి సభామంటపమువద్దకుఁగొనిరాఁబడెను.

వెంటనే న్యాయాధికారి యీ మనుష్యుఁ డెవ్వఁడని యొకసేవకు నడిగెను.

నే— అయ్యా! ఏడుకొడుకునుచంపి, కూఁతురు గొంతుకోయనెంచినక్రూరుఁడు. వీనిని బట్టవలెనని రెండుమాసములనుండి ప్రయత్నించుచుండగా నేడు దొరికినాఁడు.

న్యా— (నేరముచేసినవానితో) ఈవిషయమై మీరేమిచెపుతారు.

నే— అయ్యా! నేనేమీ యెఱుఁగను. నేను నాచేతులారా యెంతమాత్రము చంపలేదు—

న్యా— అయితే యెవరిచేతనైనా చంపించినారా?

నే— అదియును లేదు. నేనేమియు నెఱుఁగను. నా కుమారుఁడు ప్రయాణమై యొక యూరు పోవుచుండ మార్గమధ్యమున పులులు చంపినవఁట! నా కుమార్తె ఊరికి పోయినది. అని చెప్పెను. పాప మీనేరము మోపఁబడినవాఁడు తన చేతులార నేకార్యము నొక దురుద్దేశముతో చేయలేదు. అంతియకాక నేరములోఁ జెప్పఁబడినట్లు కుమారుఁడు చంపఁబడలేదు.

న్యా— (జవానులతో) ఈవిషయములో సర్కారువారే వాదులు కాబోలును.

జవాను ౧— చిత్తము.

న్యాయా— నేరము మోపఁబడిన యితఁడు తానే నేరమును చేయలేదనుచున్నాఁడు. ఇతఁడు నేరముచేసినట్లు సాక్షు లెవ్వరైన నున్నారా?

జవాను ౧— కన్నులార చూచిన నేనేసాక్షిని.

జవాను ౧— ఏలినవారు దోషిని శిక్షించవలెను. నేనొకసాక్షిని.

నేర— మహాప్రభో! ఈవూళ్ళో కోటీశ్వరుల పేరిసెట్టి కుమారుఁడికి నన్నూరికే చదువుచెప్పమని ఆయన అడిగితే నేను చెప్పనన్నాను. మహాప్రభో అందుచేత ఆయన యీజవాన్ల కిద్దరికీ లంచంయిచ్చి నామీఁద నేరం మోపినారు. నాచేత యీ దుష్కార్యముఁ జరపఁబడలేదు; తలఁపఁబడలేదు.

న్యాయా— ఇంతకూ యీ నేరానికి సాక్షు లెందరు.

జవాను ౧— ఇద్దరు మహాప్రభూ. నేను మిరువురము.

న్యాయా— మొదటి జవానూ! నీవాగు. రెండవవాణ్ని అవతలకు తీసుకుపొండి. దూరంగా వాడీసంగతులు వినరాదు.

అంతట నొక నలుగురు సేవకులు ఈ జవానును తీసికొనిపోయిరి.

న్యాయా— మొదటిజవాన్— ఈవిషయమై నీకేం తెలుసును.

౧ జవాను—అయ్యా! యీబ్రాహ్మణుని కిద్దరు కుమారులును ఒక కుమార్తెయు గలదు. అందు మొదటికుమారుఁడు నాలుగునెలలక్రిందటనే మన కచేరీలో విచారింపఁ

బడి జన్మఖైదు శిక్షను పొందినాడు. ఈయన తన పెద్దకుమారునిమీఁద కోపపడి కత్తితో నరికినాడు. నాలుగుమాసములక్రిందట తమరు చూచిన కళేబరం అదే. కూతుర్నికూడా చంపబోతే ఆమె పాఱిపోయినదఁట.

న్యాయా— ఆయన మంచి విద్వాంసునివలె కనఁబడతాడు. నిష్కారణం తన కుమారుని చంపుతాడా? ఇది తప్పుసృష్టి.

౧ జవాన్— 'ప్రమాదో ధీమతామపి' అని శాస్త్రం అండి. ఈయన తన కుమారుణ్ని వేదం చదువుమన్నాడట. ఆమాట వినక యితనికొడుకు వేదం నాకక్కఱలేదు. అని దాన్ని దూషించాడట. దూషిస్తే యితనికి కోపంవచ్చి కొట్టాడట. కొడితే ఆపిల్లవాడు మళ్లాకొట్టాడట. అందుమీద కలహం పెరిగింది. వెంటనే వళ్లుతెలియక యీయన పిల్లవాణ్ని కత్తితో నరికినాడట. అప్పుడు పిల్లవచ్చి యీయనను యేమో అందిట. ఈ కోపంమీద ఆమెను చంపఁబోతే ఆమె పాఱిపోయిందట.

న్యాయా— ఎవరో యీసంగతులు వ్రాసేది. ఈ జవాను చెప్పేది చెప్పేటట్టు వ్రాయండి. ఒకటే "అట" "అట" అని చెప్పడమేకాని తాను స్వయంగా చూచినట్లు చెప్పడు. (జవానుతో) నీవు ఈ కేసు జరిగినప్పుడు దగ్గిరవున్నావా.

జవాన్— చిత్తం మహాప్రభో! మేమిద్దరమూకూడా వున్నాము.

న్యాయా— అయితే "అట" "అట" అని సందేహంగా చెపుతావేమి.

జవా— మహాప్రభో నావల్ల తప్పంటే రెండోవాడివల్ల గ్రహించవచ్చునండి. తపులేదండన విధిస్తే ఆ దండనకు మేము పాత్రులమండి.

న్యాయా— ఈనేరము జరిగేటప్పుడు మీరు దగ్గిరవుంటే నేరం ఎలా జరుగుతుంది. ఎంతమాత్రం జరగదు. మీరు ఏంచేస్తూన్నారు. అతఁడు చంపఁబోతూంటే.

జవాన్— అయ్యా! ఈనేరము జరిగినప్పుడు వీరి వీధితలుపు వేసేయున్నది. అందుచేత మేము లోగా పోలేదు.

న్యాయా— వీధితలుపు వేసివుంటే మీరు చూచినట్లు దగ్గిర వున్నట్లు యెలా చెప్పినారు.

జవాన్— ఇదంతా ఒకగదిలో జరిగింది. ఆ గదిలోనుంచి వీధులోకి ఒక కిటికీవుంది. ఆ కిటికీతలుపు తీసివున్నది. అంచేత మేము చూచినాము.

న్యాయా— ఇది యేవేళప్పుడు జరిగినది.

జవాన్— రాత్రి రెండుజాములప్పుడు.

న్యాయా— ఇంతేనా నీవింకా యేమైనా చెప్పవలసియున్నదా?

జవాన్— ఏమీలేదు మహాప్రభో.

న్యాయాధిపతి వెంటనే యీ జవానును దూరమునకంపి రెండవసాక్షిని విమర్శనము చేసెను. కానివాడును మొదటివానివలెనే చెప్పెను. అంతట న్యాయాధిపతి యపరాధివంక తిరిగి,

న్యాయా— ఈ విషయమై నీవేమిచెప్పెదవు.

నేర— నేను చెప్పవలసినది ముందుగనే చెప్పినాను. తమరు పోలిసెట్టినిగూడ పిలువనంపి తరువాత నాకు శిక్షవిధించవలెను.

న్యాయా— సేవకులారా మీలో నెవరైన పోలిసెట్టిని పిలుచుకునిరండి.

బంట్రో—చిత్తము (అని పోయి కొంతసేపటికి పోలిసెట్టితోఁగూడ ప్రవేశించెను.)

న్యాయా— పోలిసెట్టీ! నీవీబ్రాహ్మణు నెఱుఁగుదువా.

పోలి— నేనెఱుఁగను.

న్యాయా— నిజముచెప్పు. ఈ బ్రాహ్మణుఁడు క్రొత్తగా పడమటనుంచి వచ్చినాడు. యెవరినీ యెఱుఁగడు. ఎక్కడనైనా రెండుదినములు బసదొరికితే యెల్లుండి వెళ్లిపోతాడు. నీకు అటికేసి వర్తకం వున్నదిగనక యీయన నిన్నెఱుగునట.

పోలి— ఈయన నెక్కడో చూచినట్లు జ్ఞాపకంగాని బాగా గుర్తించలేనండి. (అని సమీపించి చూచుచుండెను.)

న్యాయా— మీరు బంట్రోతులకీనాములు విశేషముగా నిస్తారే.

పోలి— అయ్యా తమరామాట సెలవియ్యరాదు.

న్యాయా—(నేరపెట్టబడినవానితో) ఇదిగో ఆయన యేమీయెఱుగనంటున్నాడు.


నేర— ఆపైన తమ చిత్తము. మాభాగ్యము.

న్యాయా— (మహారాజుగారివంకఁజూచి) స్వామీ. తమ యనుగ్రహము. ఈ బ్రాహ్మణుఁడట్టి దుష్కార్యమును జేయునని తోచదు. అయినప్పటికి యిందుకెంతమాత్రము నిదర్శనములేదు. తమసెలవు.

మహా— ఇటువంటి ద్రోహులు మన రాష్ట్రంలో వుండరాదు. వీనిని వెంటనే ఉరిదీయవలెనని మా యభిప్రాయము. (అనిరి)

నేర— స్వామీ. తమ పాదముల కనేక నమస్కారములు. నేఁటితో నా కష్టములు గట్టెక్కినవి. నేను కృతార్థుఁడనైనాను. అని చెప్పెను. ఇంతలో నిర్వురు ఛండాలురువచ్చి యా యపరాధిని వధ్యస్థానమునకు ఊరంతఁద్రిప్పుచుఁ గొనిపోయిరి. ఈ నేరము విమర్శింపఁబడినతరువాత మహారాజుగారు తమ గృహమునకుఁబోఁబోవుచుండిరి. ఇంతలో పూర్వము తమ సభలో నవధానముచేసి కాశికిఁబోవుచు మార్గములోఁ బులివాతఁబడెనని తలఁపఁబడిన త్రివిక్రముఁడు వచ్చుచున్నట్లుకబురువచ్చెను.

కస్తూరిమృగము.



కస్తూరిమృగము మేఁకయంతయుండును. దీనికి కొమ్ములులేవు. పైదౌడయందు రెండువైపుల రెండుమూడంగుళముల పొడుగుగల రెండు కోఱలుండి, అవి క్రింది దౌడ క్రిందికి వ్యాపించి మెలితిరిగియుండును. దీని వర్ణము గోధుమచాయ మొదలు కొని నారింజపండు చాయవఱకును భేదపడియుండును. ఇది గడ్డియు నాకులును మేయును. కస్తూరిమృగములు మందలుగానుండక యొంటిగా వాసముచేయును. ఇవి సాధారణముగా పుష్యమాసమునందు గర్భము ధరించి నూటయిఱువదిదినములు మోచి జ్యేష్ఠమాసములో నొక్కొక్కపిల్లను బెట్టును. జనులు దీనిమాంసమును తిందురు. ఈ మృగముయొక్క కడుపుమీఁద నాభికిసమీపమున మూడంగుళములనిడుపును రెండంగుళముల వెడల్పునుగల యొకతిత్తి సగములోపలికిని సగము వెలుపలికిని వ్యాపించియుండి, దానిలో నూఱెడు ద్రవము కస్తూరిగా మాఱుచుండును. మనము సాధారణముగాఁ జూచెడి కస్తూరి శుద్ధమయినదిగాక యెండినరక్తముతోను ఇతర కల్మషపదార్థములతోను జేరినదయియుండును. కస్తూరిమృగ మెదపోయి యున్నప్పుడు కస్తూరి పూర్ణదశనుపొంది మిక్కిలి పరిమళవంతమైయుండును. అట్టి ఋతుకాలమునం దా మృగము దురదచేత రాళ్ళకును చెట్లకును రాచుకొనఁగా వానికి పట్టిన కస్తూరి సర్వోత్కృష్టమై యత్యంత సువాసనగలదయి యుండును. అట్టి శ్రేష్ఠమైన కస్తూరి దొరకుట యరుదు. కస్తూరి నిమిత్త మీ మృగములను వేఁటాడుదురు. ఒక్కమృగమును జంపినప్పుడు దాని తిత్తిలో నొక్కతులముకంటె నెక్కువకస్తూరి దొరకదు. అందుచేతనే కస్తూరి యంత ప్రియముగా విక్రయింపఁబడును. మంచికస్తూరిని చిన్నముత్తు తెచ్చి బరణెలోవేసి యొక గదియందుంచినపక్షమున, అందలి కస్తూరి యెంతమాత్రమును తగ్గకయే సంవత్సరముల

కొలఁదిని గదియంతయు సదా పరిమళముకలదిగా నుండును. ఈమృగములు హిమవత్పర్వతప్రదేశములయం దున్నవి. కోఱలుగాక వీనికి పదునాఱుపండ్లుండును; వీని వెంట్రుకలు పొడుగుగాను బిరుసుగాను ఉండును; ముట్టె పొడుగుగానుండును.

కూఁకగొఱ్ఱె.

కూఁకగొఱ్ఱె యనునది రెండడుగులకంటెను పొట్టిగానుండు చిన్నజాతిదుప్పి. ఇది కుక్కవలె తన పరిమాణమునకు మించినంత గట్టిగా నఱచును. ఇది కారడవులలో వసించును. నాలుక దీర్ఘమైనదౌటచే దానితో మొగమంతయు నాకుకోఁగలదు. కొమ్ములు వైశాఖమాసములో నూడి మరల శ్రావణమాసమునాటికి పెద్దవగును. ఇది కుక్కలమీఁద తిరుగఁబడి కోఱపండ్లతో కఱచి గాయములుచేయును.

౨. లేడిజాతి.

ఈజాతి మృగముల కొమ్ములు దుప్పికొమ్ములవలె గట్టిగానుండక మేఁకకొమ్ములవలె లోపల బోలుగానుండును. అంతేకాక యివి లోపల నొక యెముకతోఁ జేరియుండునుగనుక దుప్పికొమ్ములవలె నేఁటేట నూడిపోక స్థిరముగా నుండును.



లేడి.

లేడియొక్క రూప మీపటమునందుఁ జూపఁబడియున్నది. లేళ్లు హిందూదేశమునందెల్లయెడలను బయళ్ళలో మందమందలుగాఁ గానఁబడును. లేడి భుజముల వద్ద రెండడుగులు నర యెత్తుండును; తల మొదలుకొని తోఁకవఱకును నాలుగడు

గుల పొడుగుండును. వీని కొమ్ములు మెలికలు తిరిగి తొమ్మిదంగుళములు మొదలు రెండడుగులవఱకును నిడుపుగానుండును. ఎక్కడనోగాని యీ జాతిలో నాఁడు …కు కొమ్ములుండవు. ఇవి కారడవులలోను కొండలలోను వసింపక పచ్చిక …ల్లలోను పొలములలోను వాసము చేయును. ఇవి సామాన్యముగా మధ్యాహ్న వేళను చెట్లనీడలను బరుండి నెమరు వేయుచున్నను కాలనియమము లేక యెల్లవేళలను మనసువచ్చినప్పుడు పోయి మేయుచుండును. ఇవి నీళ్లు త్రాగకయే చిరకాలముండఁ గలవు. కొందఱివి నీళ్లు త్రాగనే త్రాగవని చెప్పుచున్నారు. ఇవి కొన్ని సమయము లందుఁ జల్లపాటు వేళ గుంపులుగుంపులుగా నొకదానివెనుక నొకటిగా చొకళించి దుముకుచు గంతులు వేయును. వీని వేగమును సహనమును మిక్కిలి యాశ్చర్య జనకములు. వీనిని పిల్లలుగా నున్నప్పుడు పట్టుకొని పెంచి మచ్చిక చేయవచ్చును. ఉరులొడ్డియు వలలు పన్నియు వేఁటకాండ్రు లేళ్లను బట్టుకొందురు. సివంగులను విడిచియు వీనిని వేఁటాడుదురు. పెంపుడు లేళ్లకొమ్ముల కుచ్చులు తగిలించి వానిని లేళ్లమందల …ంద విడిచి యవి పోయి పోరాడునప్పుడా యుచ్చులలోఁ గొమ్ములు తగులుకొని …క్కులుపడుచున్న యడవిలేళ్లను దాపునకుఁబోయి పట్టుకొనుటయుఁ గలదు. …డవిలో లేళ్లమందల కొక్కొక్క పోతులేడి యొక్కొక్కమందకు పెద్దగానుండును. అది మఱియొక పోతులేడి నా మందదరికి రానీక తఱిమివేయును. మందకు పెద్దగా నుండు మగలేడి కృష్ణసారమనియు కృష్ణమృగమనియు చెప్పఁబడును. అది చిన్నతనములో తక్కిన లేళ్లవలె నెఱ్ఱచాయగలదిగానే యున్నను, ఏండ్లు ముదిరినకొలఁదిని శరీరముయొక్క యుపరిభాగము నల్లపడుచు రాఁగా చూచుటకు సుందరమయినదిగా నగును. తుపాకి ప్రేల్పులుఁగని స్థలములలోనుండు లేళ్లంతగా బెదరక బండ్లు మొదలైన వానిలోఁ బోవు మనుష్యులకు మార్గముల ప్రక్కలను కనఁబడుచునే యుండును. లేళ్లు మార్గముల ప్రక్కలను బయళ్లలో మేయుచు వింతమనుష్యులనుజూచి పెద్దపెద్ద దాట్లతో పేరెములువాఱునప్పుడవి యెంతయైనను మనోహరముగానుండును. లేడి మాంసము మిక్కిలి రుచ్యమయినదఁట. ఇవి మాఘఫాల్గుణమాసములలో చూలుదాల్చునని చెప్పుదురుగాని పిల్లలు సామాన్యముగా సర్వకాలములయందును గానఁబడును.

మనుఁబోతు.

నీలగోవనునది లేడిజాతిలోనెల్లను మిక్కిలి పెద్దజంతువు. ఇది గుఱ్ఱమంత యుండును. దీనినే తెనుఁగుభాషలో మనుఁబోతనియు సంస్కృతభాషలో ఋశ్యమృగమనియుఁ జెప్పుదురు. ఈ మృగములు భుజములవద్ద నాలుగయిదడుగుల యెత్తుండును. వీనిలో నాఁడువి చిన్నవిగానుండును. ఆఁడువానిని మనుఁబెళ్లందురు.

ఆడువానికిని మగవానికినిగూడ బుగ్గలమీఁద రెండు నల్లమచ్చలుండును. బుశ్య శృంగము లేడెనిమిదంగుళముల పొడుగుండును. ఇవి పలుచని పొదలుగల చిట్టడవులలో నుండును గాని ఘోరారణ్యములలో వసింపవు; పర్వతపు ప్రక్కలను సహివాసము చేయును. ఈబుశ్యమృగములు పది మొదలుకొని యిరువదివఱకును గల మందలుగా నుండును. ఇవి పగటిప్రొద్దు గడ్డిని చెట్లయాకులను మేసి మధ్యాహ్న సమయమున వృక్షచ్ఛాయలు చేరి యందు నెమరువేయుచు శయనించును. బెదరినప్పుడివి గుఱ్ఱమంత వేగముగాఁ బరుగెత్తును. వీనిని బట్టుకొని సులభముగా మచ్చిక చేయవచ్చును. కొందఱు వీనిని పెంచి చిన్న బండ్లను లాగుటకును బరువులు మోయుటకును గుఱ్ఱములవలె నలవాటు చేయుదురు. మనుంబోతులు మధ్య హిందూస్థానమునందు విస్తారముగా నున్నవి. ఇవి యెనిమిది తొమ్మిదిమాసములు గర్భమును ధరించియుండి యొకటి రెండు పిల్లలను బెట్టును. రాజులు మొదలైనవారు వీనిని వేఁటాడి వీనిమాంసమును తిందురు. దుప్పికొమ్ములవలె వీనికొమ్ములు సంవత్సరమున కొకసారి యూడిపోవు


కొండగొఱియ.

నాలుగు కొమ్ములుగల లేడిని మనవారు కొండగొఱియ యందురు. కొండగొఱ్ఱెలు లేళ్ళవలె మందలుగా బయళ్ళయందు వసింపక జంటలుగా నరణ్యములలో నుండును. వీని వెనుకకొమ్ములు మూడు నాలుగంగుళముల పొడుగుగలవయి మనుష్యుల వ్రేళ్ళంత లేసియుండును; ముందటికొమ్ములు మిక్కిలి పొట్టివయి వానిలో సగము పొడుగుండును. ఇవి చిట్టడవులలోను గుట్టలలోను వసించినను, నీటిపట్టును విడిచి దూరముగా నుండవు. ఇవి మిక్కిలి బెదరుగలవి. ఇవి సాధారణముగా వర్షాకాలములో కడుపుతోనుండి యాఱు నెలలు నోచి యొకసారి యొకటి రెండేసిపిల్లలను బెట్టును. వీనిని చిన్నప్పుడు పట్టుకొని పెంచి మచ్చిక చేయవచ్చును. లేడిజాతిలోని యన్నిమృగముల మాంసమును దిని నట్లే మనుష్యులు దీని మాంసమును దిందురు.

బురుడుజింక.

ఈజాతి లేళ్ళలో నాఁడువానికిని మగవానికినిగూడ కొమ్ములుండును. మొగము మీఁద నుభయపార్శ్వములయందును నొక తెల్ల చాఱయుండును. వీని నేత్రములు విశాలములయి సుందరముగా నుండును. వీని యౌన్నత్యము బుజములవద్ద రెండడుగులుండును. ఇవి చిన్నచిన్న మందలుగానుండి పొదలలోను, పలుచని చెట్లుగల యడవులలోను, కొండలలోను వాసముచేయును; పచ్చికను చెట్లయాకులనుగూడ మేయును. ఇవి మహావేగముగలవగుటచేత నెప్పుడో కాని వేఁటకుక్కలు వీనిని వెంబడించి పట్టుకోఁజాలవు. దీని మాంస మత్యంత రుచికరమయినదందురు.

౩. మేఁకజాతి.



అడవి మేఁక.

అడవిమేఁకలలో ననేకజాతులు గలవు. హిమవత్పర్వతములలోనుండెడి యడవి మేఁకల కొమ్ములు నాలుగడుగుల పొడుగుగలవయి వెనుకకు వాలి మెలికలు తిరిగి యుండును. అయిదడుగుల పొడుగుగల కొమ్ములతోడి జంతువులును గొన్ని యుండుటఁ గానఁబడుచున్నవి. మగవానికంటె నాఁడువానికి కొమ్ములు చిన్నవిగానుండును. హిందూదేశములోని యడవిమేఁకల కన్నిటికిని గడ్డములు పెరుగును; అన్నియు మందలుగా నుండును; అన్నియు మిక్కిలి చురుకుతనమును జాగరూకతయుఁ గలవై యెట్టి దుర్గమములైన కొండలనైన నవలీలగా నెక్కఁగలవు. హిమాలయములలో వసించెడి యడవి మేఁకలలో మగవి మూఁడడుగులకంటె నెత్తుగా నుండును; ఆఁడువి మూఁడడుగులకంటెఁ గొంచెము కురుచగా నుండును. ఇవి యైదుమాసముల పది దినములు చూలుదాల్చి తేప కొకటి రెండేసిపిల్లల నీనును. మాంసము నిమిత్తమే కాక కడుపుమీఁదనుండెడు మృదువైన బొచ్చునిమిత్తముకూడ వీనిని వేఁటాడి చంపుదురు. ఆ మెత్తనిబొచ్చుతో వస్త్రముల కంచులను నేయుదురు. నీలగిరులయందుండెడి యడవి మేఁకలు కొన్ని మగవి మూఁడడుగులునర యెత్తుండును; ఆఁడువి దాదాపుగా మూఁడడుగులుండును. వాని నిడివి ముక్కుమొదలుకొని తోఁకవఱకును నాలుగడుగులకంటె హెచ్చుగానుండును. ఈ యడవిమేఁకలకొమ్ము లంతగా పెద్దవికావు. మగవానికొమ్ము లడుగునరకంటె నెక్కువ పొడుగుగానుండవు; ఆఁడువాని కొమ్ము లడుగు లోపుగా నుండును. ఇవి యయిదాఱు మొదలుకొని యేఁబదఱువదివఱకును గూడి మందలుగానుండును. మేఁతమేయునప్పుడు మందకొక ముసలిమేఁక కావలి కాచుచుండును. అది శత్రుభయమును సూచనచేయఁగానే మేఁకలన్నియు మేఁతలు విడిచి కొండలలో సురక్షితమైన స్థలమునకుఁ దత్క్షణమే పాఱిపోవును. అడవివయినను బెంపుడివయినను మేషము లాకులను మేయును. నీలగిరులలోనుండునవి యప్పుడప్పుడు లేఁబచ్చి

కను నైతము తినును. మనుష్యులుమాత్రమే కాక పెద్దపులులు, చిఱుతపులులు, తోడేళ్లు, అడవికుక్కలు మొదలయిన యడవిమృగములును వీనిని దఱుచుగాఁ బట్టిభక్షించును.



పెంపుడు మేఁక.

మేఁకయొక్క రూపము పయిపటమునందుఁ జూపఁబడియున్నది. మన దేశములో మేఁకలను జూడనివారెవ్వరు నుండరుగనుక వానిని వివరించి వర్ణించుట యనావశ్యకము. మేఁకలు గొఱ్ఱెలకంటె నెక్కువ తెలివిగలవి. ఇవి గొఱ్ఱెలవలె నేల మీఁద గడ్డిని మేయక చెట్లయాకులను లేఁతకొమ్మలను దినును. మేఁకతోఁకలు చిన్నవై పయికెత్తి పట్టుకొని యుండును. మన దేశములో ననేకవిధములయిన మేఁకలున్నవి. వానిలో కంచెమేఁకలు పొట్టివి. అవి యిండ్లకప్పులమీఁదికెక్కియు గోడలమీఁద నడచియు దుముకులాడుచు వినోదకరముగా నుండును. ఈ పొట్టిమేఁకలపాలు ఉబ్బు జబ్బుగలవారికి త్రాగనిత్తురు. పెద్దమేఁకలలోఁ గొన్నిటికి మెడను చన్నులుండును. కొన్నిటికి పైతొడల వెలుపలిభాగమునందు బొచ్చుండును. కొన్నిటికి గడ్డములుండును; కొన్నిటికుండవు. మేఁకలవద్ద నొకవిధమైన దుర్గంధము కొట్టును. ఆవులమందలు విశేషముగా నున్నచోట మేఁకల యుపయోగ మంతగా కనఁబడదుగాని, ఆవులకు మేఁత దొరకని పర్వతప్రదేశములయందు మేఁకలు మిక్కిలి యుపయుక్తములయిన జంతువులు. అక్కడ నవి మంచిపాలిచ్చును. ఆపాలతో నక్కడిజనులు జున్ను మొదలైన రుచ్యములైన పదార్థములను జేసికొందురు. అన్నిదేశములయందును జనులు సాధారణముగా మగమేఁకలను జంపి వాని మాంసమును తిందురు. వాని చర్మములు సహితము మిక్కిలి యుపయోగకరములే. అవి చెట్లయాకులను చిగుళ్ళను మేయును

గనుక, తామున్నచోట నెల్లను పొదలను చెట్లను ధ్వంసము చేయును. ఒక తోటలోనికి పశువులను మేకలను దోలినపక్షమున, పశువు లందలి గడ్డిని మేసి తృప్తినొందియుండగను గాని మేక లట్లుగాక తలలు కొటికి తిని మొక్కలను నాశము చేయును. కాశ్మీరదేశము నందలి మేకలకు నిడుపయిన మృదువగు బొచ్చుండును. అచ్చటివారాబొచ్చును బ్రతిసంవత్సరమును కత్తిరించి దానితో మృదువయిన కాశ్మీరశాలువులు మొదలయిన వానిని నేయుదురు. గజము చదరముగల శాలువును నేయుటకు పదిమేకల బొచ్చయినను గావలసియుండును. అందుచేతఁ గాశ్మీరశాలువులు మిక్కిలి ప్రియము.

౮. గొఱ్ఱెజాతి.



గొఱ్ఱెలకు గడ్డమునుమీఁద వెంట్రుకలు పెరుగవు. యూరపుఖండములోనివానికి తోఁకలు పెద్దవిగానున్నను, ఈదేశపు గొఱ్ఱెలకు చిన్నవిగానే యుండును.

అడవి గొఱ్ఱెలు.


హిమాలయపర్వతములలో ననేకజాతుల యడవిగొఱ్ఱెలుకలవు. అడవిమేకల వలె నవి పర్వతశిఖరములయందు వసింపక పర్వతములయం దక్కడక్కడఁ గానఁబడు పచ్చిక బయళ్లలో వాసము చేయును. హిమాచలమున కుత్తరమున తిబితీయ దేశములో నుండెడి యడవిగొఱ్ఱె మెలితిరిగిన గొప్ప కొమ్ములు గలదయి చిన్న యావంత యుండును. గొఱ్ఱెజాతిలోనెల్ల నిదియే పెద్దది. దీని యౌన్నత్యము మూడునర యడుగులు మొదలుకొని నాలుగడుగులవఱకు నుండును. తలమొదలు తోఁకవఱకును దీని నిడివి యాఱడుగులుండును. కొమ్ములు మొదట పదునాఱంగుళముల చుట్టుకొలఁత గలవయి మూడడుగుల పొడుగుండును. వీనిచెవులును దోఁకయు పొట్టివి; బొచ్చును పొట్టిదయి ముతకగా దట్టముగానుండును. ఇది వైశాఖ జ్యేష్ఠ మాసములలో పిల్లలుపెట్టును. పంజాబు సింధుదేశములలోనుండెడి యొకజాతి యడవిగొఱ్ఱెలకు కొమ్ములు సుందరముగా వెనుకకు వంగియుండును. మనదేశములో దెబ్బలాట నిమిత్తమయి పెంచఁబడు గొఱ్ఱెపొట్టేళ్లు వీనిసంతతివని యెంచుచున్నారు. ఇవి స్వేచ్ఛముగాఁ బెంపుడు గొఱ్ఱెలతో సంభోగించును. ఇవియు గొఱ్ఱెజాతు లన్నిటి వలెనే నూట యిఱువదిదినములు చూలుదాల్చి యొకటి రెండు పిల్లలను బెట్టును. వీనియెత్తు భుజములవద్ద ముప్పదిరెండంగుళములు; నిడివి నాలుగడుగులు; తోఁక పొడుగు నాలుగంగుళములు. ఇవి యిరువది ముప్పది వఱకును మందగా కూడి యుండును. ఈ యడవిగొఱ్ఱెలను జనులు మాంసమునిమిత్తమును బొచ్చునిమిత్తమును

వేఁటాడుదురు. నీలవర్ణముగల ఝుంకొాకజాతి యడవిగొఱ్ఱెలు గంగానది పుట్టినచోటికి చేరువను హిమనగ్గిరులలోనున్నవి. ఇవి మేఁకజాతికిని గొఱ్ఱెజాతికిని మధ్యతరగతివని చెప్పవచ్చును. ఇవి మేఁకలవలె కొండలలో నుహోన్నత ప్రదేశముల కెక్కఁగాని గొఱ్ఱెలవలె మేఁతమేసివచ్చి నడుమ నడుమను పరుండుచుండును. ఇవి పది మొదలుకొని నూఱువఱకును మందగాచేరియుండును. వీనిని వేఁటాడుటబహుకష్టము. చిన్నప్పుడు పట్టుకొని పెంచినపక్షమున మచ్చికపడును గాని యివి యెప్పుడును పెంపుడు గొఱ్ఱెలతో సంభోగింపవు. వీనియెత్తు మూఁడడుగులు; నిడివి నైదడుగులు. వీనితోఁక యేడంగుళముల పొడుగుండును. కొమ్ములు రెండడుగులవఱకును పెరుగును.

పెంపుడుగొఱ్ఱెలు.

పెంపుడుగొఱ్ఱెలంతగా తెలివిగల జంతువులుగావు. వీనికి తిండిమీఁద తప్ప మఱి దేనిమీఁదను ధ్యానములేదు. గొఱ్ఱెలు పాలిచ్చినను వీనిని సామాన్యముగా మాంసమునిమిత్తమును బొచ్చునిమిత్తమును తోళ్ళనిమిత్తమును పెంచుదురు. మేఁకలకు వలెఁగాక గొఱ్ఱెలకు దేహమంతయు దట్టమయిన బొచ్చుతో నిండియుండును. ఈ బొచ్చుతో కంబళ్లు మొదలయినవి సేయుదురు. గొఱ్ఱెలవి చితుకముక్కలు.

౫. పశుజాతి.



కారెనుము.

పశుజాతిలో నెల్లను కారెనుము పెద్దది. అది యాఁబోతుకంటెను మిక్కిలి పెద్దదై పెద్దగుఱ్ఱమంత పొడుగుననుండును. ఈ పటమునందుఁ జూపఁబడినది యూరప్పుఖండపు టడవులలోనుండు కారెనుము. లొట్టియవలె నిది గొప్ప మూపురమును కలదయి దానిపయిని సింహకేసరములవంటి జూలుతో భయంకరముగానుండును.

GRAY'S ELEGY.

క. శ్రీ యాంగ్లేయంబున మును । "గ్రే" యను కవివరుఁడు కరుణ గీతా రచనన్
బ్రాయని కీర్తి వహించుట । నా యది యాంధ్రీకరింతు నాదరణేచ్ఛన్. ౧.

వ. అవధరింపుఁడు. ౨.

చ. పవలదె పోవుచున్నదని పల్కెనదో యన ఘంటమ్రోవఁగా
జవమరి రావము ల్సెలఁగ శాద్వలమం దవి మందగ్రాలఁగా
భవనముఁ జేర నత్యలసభావముతో హాలికుండు వోవఁగా
భువనము పోల్చెఁ జీఁకటి సమూహము నేనుఁగు దోఁచునీడగన్. ౩.

గీ. సంజకెంజాయఁ గన్పట్టు జగతినెల్ల । నంధకారంబు క్రమమున నాక్రమించె
దృష్టిపానైను నిర్వాత దేశమయ్యె । నాకసంబెల్ల నిశ్శబ్దమయ్యెనపుడు. ౪.

శా. ఆ నిశ్శబ్ద నిశీథవేళవినఁగానయ్యె న్భ్రమత్షట్పద
ధ్వానంబొక్కటి దూరమందమరు మందన్ గొఱ్ఱెలన్ జోలలన్
గానాళిం గడుఁ జిచ్చికొట్టెననఁగాఁ గన్నూఱ్కుచుక్కు గోకంఠ ఘం
టానాదంబుల మ్రోఁతయొక్కటి పటిష్ఠస్ఫూర్తి నెకొక్కొక్కచోన్. ౫.

ఉ. అల్లదె గోపురాగ్రమున నల్లుకపోయిన తీఁగె యింటిలో
నల్ల వివిక్తిఁ బూర్వ సముపార్జిత సంపదనుండి కౌశికం
బల్లరఁ బెట్టు గోప్య నిలయంబునుఁ జేరెడు వారిఁ గూర్చి తా
నుల్లమునందుఁ జింత శశికొప్పునఁ జెప్పెను నాఁగఁ గూయిడెన్. ౬.

ఉ. ఋక్షములైన యా "యెలుము" వృక్షసమూహము క్రిందనల్ల "యూ"
వృక్షము నీడనెప్పుడు లవిత్ర మెఱుంగక పుట్టి చచ్చి కు
మ్పై క్షితిఁబద్ధశాద్వల చయస్థలమందిట శాశ్వతంబ భూ
పక్షిని సన్నమా గుహలఁ గునిక రమాయిక గ్రామపూర్వజుల్. ౭.

ఉ. సౌరభ సంచయంబు వెదఁజల్లునుషాంగన నిద్రలేపెనన్
దీటున మెల్లఁగా విసరు తెమ్మెర, యల్లని నవ్వఁబోలు నా
పూరిహూటీర కోకరవముం, గడుఖంగను కోడికూఁత, శృం
గోరుసదంబు వారి నిలనుండి ప్రబుద్ధులఁ జేయ వెన్నఁడున్. ౮.

ఉ. వారలకింకఁ బ్రజ్వరిలి వంటలవండెడు పొయ్యదేల త
ద్దారలకున్ దినాంతమునఁ దత్పరిచర్యకు బాములందఁగా
ఘోరము లేదిఁకెన్నటికి బాలురు ముద్దులపల్కు పల్కుచున్
రా రిలుఁ జేరు తండ్రిఁ గనరాదిఁక ముద్దని చంక నెక్కఁగన్. ౯.

చ. కొడవలి చేతఁబట్టుకొని కోసిరి పంటల నెన్నిసారులో
బుడమిఁబగల్చి బిట్టెడలిపోఁ బలుతూరులు చాళ్లదున్నరే
నడిపిరి యెంతొ మోదమున నాగటియెద్దుల నా పొలంబుపై
వడిఁబడె మ్రొక్కినట్లడవి వారి బలిష్ఠ విఘాత తీవ్రతన్. ౧౦.

మ. ఉపయుక్త శ్రమఁజేయువారలను గేహోత్సాహ సంతుష్టులన్
విపరీతాంశ దరిద్రులం దెగడుదే? వేడ్కం దురాశా! నిస
ర్గపటిష్ఠంబగు దీనమానవచరిత్రల్ స్వల్పమై యుంటచేఁ
గపటోక్తిం బరిహాసవైఖరి విన న్నాదో మహౌన్నత్యమా. ౧౧.

మ. ఘనవంశావళి వర్ణనాసరణి యుగ్రప్రాభవాడంబరం
బును సౌందర్య విలాసమంతయు మహాభూతి ప్రయుక్తంబుఁ జూ
డ నవెల్లం గడు వేచియుండునుగదా డంబేది యెవ్వారిచే
తను దప్పింపఁగరాని యా డియ్యకై తథ్యంబు యోచింపఁగన్. ౧౨.

గీ. ఎట్టి మహిమానుపదమైన నెట్టివారి । కెట్టి యుగములయందైన నెంచిచూడఁ
గాటికే త్రోవఁజూపు నా కాలమునకు। వసుధ "జాతస్య మరణం ధ్రువం" బనాఁగ.

చ. శవమును దీర్ఘపార్శ్వములఁ జక్కఁగ దిద్దిన మిద్దెఁ బ్రార్థనా
భవనమున న్విషాద భరభావముతో నటనిల్పి గీతికా
రవముల సంస్తుతుల్సెలఁగ రంజిలఁ బాడఁగ వారిగోరిపై
స్తవములు జ్ఞాపకార్థ రచితంబులు లేమిని దోషమబ్బునే. ౧౪.

గీ. మిగుల గర్వోన్నతిని గన్న మీరువారి । వట్టి గోరిలఁ గనుఁగొని వట్టివార
లనుచు నొక పెద్దలోపంబు నక్రమముగఁ। జను నె యారోపణముఁ జేయ సంభ్రమమున.

ఉ. ఆరయఁ జిత్రమందిరముఁ బ్రాణకళా ప్రతిమాప్రతిష్ఠయున్
భోరున దేహము న్విడిచిపోయెడు దేహముఁ బిల్చితెచ్చి శా
రీర గృహంబున న్మరలఁ బ్రేరణ నిల్పునె చచ్చి దుమ్ముఁగాఁ
దీరినవారి గౌరవము ధీరపదంబుల రేఁపఁజాలునే. ౧౬.

గీ. మఱియుఁ జూడ ముఖస్తుతి మాటలాడ । మృత్యుదేవత చెవిదూఱ మెలపుతోడ
దిబ్బిడులవాపి దేహంబు నుబ్బఁజేసి । యింపుఁ బుట్టింపఁజాలునే యించుకైన.

ఉ. రాగరసానురంజిత పురస్కృతిఁ గానమిఁ బాడుపడ్డ భూ
భాగము క్రింద గుప్తులగు వారలలోపల దివ్యతేజముల్
బాసుగఁ దాల్చువారలును బ్రాభవ దుర్దమ దండధారులౌ
భోగుల వంచిపెట్టఁదగుఁ బూరుషులుండుట పోలదో కనన్.

గీ. జీవమనసున్న పీఠ నాఁ జిత్తమునకు। వేడ్క్వఁబుట్టించుఁ గవివరు వివశుఁజేయఁ
జాలు నభివర్ణ నాపూర సరసమతులు। పోలదే యిటనుండుట బుద్ధిఁదలఁప. ౧౯.

మ. కలకాలాగత సచ్చరిత్ర సమితిం గండోయికిం బాపి యా
తత విజ్ఞాన వివేకహీనులుగ విద్యాలక్ష్మిగావించెఁ బో
హతముంజేసెను బాదులేమి ఘనచిత్తాహంకృతిం జిత్త ప
ర్వత సంజాత విలాస నిర్ఝర పరిస్రావంబు రానైచనన్. ౨౦.

గీ. కడు గభీరవార్ధి గర్భతమోరాశి। విమలరోచిమణులు వేలులేవా?
సుమము లెన్ని యెవరుఁజూడక వికసించి। పరిమళంబులడవి పాలుఁజేయ? ౨౧.

మ. తన కేదారచయంబు బల్మిఁగొనఁగం దాత్పర్యముంగల్గు దు
ష్టుని క్రౌర్యోద్ధతి మాన్పఁజాలెడు మహా శూరత్వము న్సాహసంబు
నెదంబూనినగ్రామ "హంప్డ" ననఁగాఁ బొల్పారు ధైర్యాత్ముఁ డీ
ఖననవ్రాతమునందు లేఁడనుచుఁ బల్క న్శక్యమే యెరికిన్. ౨౨.

క. మానము వదలమి యశమం। గానకయుండుటయ కాక కవివరుఁడని స
న్మానితుఁడగు నా "మిల్టను"। బోని జనుం డిచటనుండఁబోలదె యరయన్. ౨౩.

గీ. తనదు దేశీయులను క్రూరతను వధించు। రక్తవాహినిఁ బఱపు నేరంబుమాత్ర
మెఱుఁగకుండిన "క్రామ్వెలు" లెందఱరయ। నుండిరో పెద్ద నిద్దురఁబండియిచట!

సీ. శ్రద్ధనాలించెడు సభ్యుల నుతిపరి। సభ నుపన్యాసము ల్సలుపలేరో
పీడావినాశము ల్పెద్దఁజేసెదమన్న జంకు లపహాస్య సరణిఁగొనరో
పలుపంటపైరులఁ గలకలనగు దేశసమితి [illegible] విరిఁజల్లలేరో
దేశీయులక్షులు తెఱచి తచ్చరితము ల్సంతోష [illegible]ప్పారఁ జదువలేరో
వారి కట్టి యదృష్టంబు వసుధలోన। నబ్బ నేనియు మఱియు నాయాసుశీల
వర్తనముమాత్రమేకాదు వారి దుష్ట। వర్తనంబును గదుమిత వ్యాప్తిఁగనియె. ౨౪.

వ. అందుఁ గొందఱు. ౨౫.

క. మారణ కర్మంబనియెడు। వారిధిలో నీఁదియీఁది వాంఛితరాజ్య
శ్రీరమఁగొని ప్రజకుఁ గృపా। ద్వారము మూయంగలేరె దశపట్టినచోన్. ౨౬.

గీ. విదిత సత్యంబుఁ బొంకుట వికలమైన। చిత్త సంక్షోభమును మాటుఁజేయుటకును
సహజలజ్జారుణద్యుతు ల్సమయఁజేయఁ। బట్టదాయెను వారికాభాగ్యరేఖ. ౨౭.

గీ. మఱియు నతి భోగగర్వ సన్మానదేవ। పీఠమందు మహాకవి ప్రేరితాగ్ని
కవనవహ్నినిఁ బొగవేయ స్తవములనెడు। ధూపవస్తువులను జేర్ప దొరకదాయె.

ఉ. వారల సాదుకోరిక లపారము దూరము పోవ నేర్వ వా
యూరఁజరించు వెఱ్ఱి మనుజౌఘము నప్పుడు నల్పవాదముం
బోరును బాఁటి; జీవపథముంబడి యెరికి వారె శ్రాంతులై
వారల పొంత నేనడిచి వారు గతించి రనార్భటంబుగన్. ౩౦.

ఉ. ఐనఁ దదీయ భూగత కృశాస్థి తిరస్కృతి రక్షణంబుగా
వాని సమీపభూమి నొక వంకరశిల్పము మొద్దుపద్యముం
బూని తదీయ సంస్కరణముం బ్రకటించెడు చిన్నిగోరి యా
స్థానగపాంథ నిశ్వసన సత్క్రియఁ గోరుచునుండు నిచ్చలున్. ౩౧.

వ. మఱియును. ౩౨.

గీ. విద్య బాగుగనేర్వని వేత్తయొకఁడు । వ్రాసిపెట్టిన తన్నామవత్సరములు
వారి సత్కీర్తిఁ దెలిపెడు పంక్తులయ్యె । శోక కరుణరసముఁదెల్పు సూక్తులయ్యె.

గీ. జానపదియైన జ్ఞానికిఁ జావు నిక్క । మనుచుఁ దెలిపెడు నీతివాక్యములు పెక్కు
లచటఁ గుప్పిరి సద్గిశలంచుఁ గనఁగ । వారి శ్రుతిమూలవాక్యము ల్వారుసన్నుతి.

ఉ. ఏలయనంగ నీపుడమి నెవ్వరు హృద్యవిలాస జీవమున్
గాలున కొప్పగించుతఱిఁ గప్పఁగ విస్మరణంబు మానము
న్నేలగు రశ్మిచే వెలుఁగు మిత్రుని మండల మల్లఁబాఁటి రా
వేళలఁ గాంక్షఁ జిక్కకయు వెన్కటి చింతలుమాని ధీరులై. ౩౫.

గీ. లేచిపోయెడు జీవుండు లీలఁ బాసు । మున్ను కడుఁ బ్రేమఁ బెంచిన పుట్టువండు
భ్రాంతితోనుండు మరి పవిత్రంబులైన । బిందువుల మూఁతఁబడెడు నత్తులందఁగోరు.

గీ. మఱియుఁ బూడిచినట్టి సమాధినుండి । ప్రకృతి నోరె త్తిపల్కిన పగిది మ్రోగు
బూదిగర్భంబులోనైనఁ బూర్వదీప్త । వహ్నులుండుఁ దదంతర వర్తులగుచు. ౩౭.

ఉ. గౌరవదూరులై మృతినిగాంచినవారల నాదరించియున్
వారల శుద్ధవర్తనముఁ బద్యముల న్వివరించినట్టి ని
న్నారసి నీకు నేమగునొయంచు సదాత్మ్యఁడొకండు ధ్యానని
ష్ఠారతిఁ దల్చె నేనిఁ దన స్వాంతములోపల నన్నుఁ జూపుచున్. ౩౮.

గీ. పెరుగుబుద్ధి తెఱంగున శిరము నెరసి । నట్టి జనపదవృద్ధుఁ డిట్లనుచు నతని
తోడ ననుగూర్చి చెప్పంగఁ దొడఁగునట్టి । కాల మొకవేళ విధిచేతఁ గల్గునేమొ.

గీ. తూర్పునఁ బ్రభాతమిలఁ దొంగితొంగిచూడ । గమనవేగంబుచే మంచుఁ గాళ్ళఁజిమ్మి
శైలశాద్వలసాను సుస్థలులభానుఁ । గనుఁగొనఁగఁ బ్రత్యహంబేగఁగంటి మతని.

వ. మఱియును. ౪౧.

తరువాత ౧౮౬౮వ సంవత్సరములో కలకత్తా నగరములోని సింధురపట్టిలో గోపాల మల్లికుగారి గృహమునందు కేశవచంద్రసేనుగారు బ్రహ్మసమాజ స్వాతంత్ర్యాభివృద్ధులగూర్చి యుపన్యసించినప్పుడు బనర్జీగా రచ్చటకువెళ్లి కేశవగారు చెప్పిన యంశములను విని అదివరకు రహస్యముగా తమకుఁగల యభిప్రాయముల వెల్లడిచేసి బ్రహ్మమతము నవలంబించిరి.

నూతన మతావలంబనచే నూతనకష్టము లారంభమయ్యెను. అందువలన పాఠశాలకుకూడ హానికలిగెను.

శశిపాదుగారు పవిత్రమైన జన్నిదమును తీసివేసినప్పుడు వారి గృహమందును పట్టణమందును కలిగిన సంక్షోభ మింతయని చెప్ప నలవిలేదు. పట్టణస్థులందరు నహోరాత్రములు సభలుచేసి బనర్జీగారిని వారిభార్యను పలువిధములయిన కష్టములకు లోఁబరిచిరి. అదివరకు స్నేహితులమని తిరుగువారందరు బనర్జీగారి వీధినైనఁ ద్రొక్కి చూడరైరి. కాని బనర్జీగారును వారి భార్యయు ధైర్యము వదలక సర్వేశ్వరునియందే భారమువైచి ప్రజలు పెట్టు బాధలను లక్ష్యముచేయక, వారికిఁగల దైవభక్తిచేఁ గష్టముల నంటియాపదలనుండి తొలఁగింపఁబడిరి. కాని పాఠశాలమాత్రము చెడిపోయెను. జనానా తరగతిలోని స్త్రీలందరు వారిపుస్తకములు మొదలగువానిని పాఠశాలా మందిరము నందే పారవైచి బడివదలి గృహములకుఁ బోయిరి. అప్పటిస్థితినిగూర్చి ఐరోపాదేశస్థులొకరు 'ఇండియన్ మిర్రర్' అను వార్తాపత్రిక కీ క్రింద తెలియఁజేసిన ప్రకారము వ్రాసియున్నారు. పాఠశాలా స్థాపకులు బ్రహ్మమత మవలంబించుటచే పాఠశాలాభివృద్ధికి భంగము కలిగెను. పట్టణస్థులందరు జనానా తరగతిలోని స్త్రీలను, తక్కిన తరగతులలోని బాలికలను పాఠశాలకుఁ బోకుండచేసి స్వమత భ్రష్టత్వము నొందిన బనర్జీగారింటికిఁ బోఁగూడదని యాంక్షచేసిరి. బాలికలనుకూడ బడికిపోవుట మానిపించి పాఠశాలోపాధ్యాయుని పాఠశాలకుబోయి విద్యగఱపినయెడల కులములోనుండి వెలివేయుదుమని భయపెట్టిరి. పండితుఁ డందులకు వెఱచి విచారగ్రస్తుఁడై శశిపాదుగారి యొద్దకుఁబోయి తా నింక పాఠశాలలోఁ బనిచేయుటకు వీలులేదనిచెప్పెను. వెంటనే బనర్జీగారు కలకత్తా నగరమునకుఁబోయి నూతనోపాధ్యాయు నొకరిని నియమించి పాఠశాలలో తమ మేనగోడలును మరిద్దరు బాలికలు తప్ప తక్కిన బాలికలందరు మానివేసినను పాఠములు క్రమముగా జరుపుచువచ్చిరి. బనర్జీగారి కెన్నికష్టములు వచ్చినను వారికిఁబాఠశాలయందలిశ్రద్ధతగ్గలేదు. పట్టణస్థులందరు పాఠశాల నెత్తివేయించుటకుఁ బ్రయత్నము చేసినను, కలకత్తానుండి తిరిగి క్రొత్తపండితుని పిలిపించుటచే వారి ప్రయత్నములు విఫలములయినందున బలవంతముచే పాఠశాల నెత్తివేయించుటకుఁ

దగిన ప్రయత్నములు చేయ నారంభించిరి. ఒకనా డుదయమున పాఠశాలలోని బల్లలు మొదలగువానిని తీసి దొడ్డిలోఁ బారవైచిరి. ఆగృహ యజమానురాలు తన యింటియందు పాఠశాల నుంచుటకు పెద్దమనుష్యు లంగీకరించలేదనియు, తత్క్షణమే బల్లలు మొదలగునవి తీసివేసి పాఠశాల నక్కడనుండి మార్చవలసినదనియు బనర్జీగారికి వర్తమానము చేసెను. బనర్జీగా రందులకు భయపడక గ్రామమంతయును తిరిగి లేటు ఉమాచరణ్ నందిగారి చిన్న గృహములో నొక గది నద్దెకు పుచ్చుకొనిరి. ఆయన ప్రతికక్షివారెన్ని విఘ్నములు కలుగఁజేసినను, వారి ప్రయత్నములు కొనసాగలేదు. ఆ నూతన గృహమునందు సంవత్సరమువరకు పాఠశాల నుంచుటకు యజమానురాలియొద్ద నద్దెచీటి వ్రాయించుకొని, బల్లలు మొదలగువాని నక్కడకుఁ జేర్చి పాఠశాల మునుపటివలెనే క్రమముగా జరుగుటకు దగిన యేర్పాటులఁ జేసెను. బనర్జీగారి ప్రతిపక్షు లేమియు దోచక లేటు బాబూ కృష్ణమోహన్ ముఖర్జీ జమీదారుగారి యొద్దకుఁబోయి వారి సాహాయ్యమునువేడిరి. ఆయన వెంటనే సదరు గృహ యజమానురాలిని పిలిపించి, తత్క్షణమే పాఠశాల నామె గృహమునుండి తీసివేయించుమని యాజ్ఞాపించిరి. కాని సంవత్సరము వరకు బనర్జీగా రద్దెచీటిని వ్రాయించుకొనుటచే నామె ప్రయత్నములుకొనసాగలేదు.

పాఠశాలకుఁదగిన స్థలము నేర్పరచినవెనుక బనర్జీగారు ప్రతిగృహమునకుఁబోయి బాలికలను తమ పాఠశాలకుఁ బంపుమని యజమానులను కోరుచువచ్చిరి. కాని బాలికలెవరును రాలేదు. పాఠశాల కంతకు నాయన మేనగోడలు తప్ప బాలిక లెవ్వరును లేరు. ప్రతిదినము నొక పరిచారిక నింటింటికి బాలికలకొరకుఁ బంపుచువచ్చిరి. పట్టుదలతో నీప్రకారము జరిగిన కొంతకాలమునకుఁ గ్రమక్రమముగా బాలికలు పాఠశాలకు వచ్చుచుండిరి. ప్రెసిడెన్సీ కాలేజిలోని శాస్త్రపండితులగు ప్రొఫెసరు లాజా దొరవారగ్రాసనాధిపత్యము వహించిన ౧౮౬౬ వ సంవత్సరము డిసంబరు నెల ౧౦ వ తేదిని బహుమతుల నిచ్చుటకై ప్రథమ సాంవత్సరిక సభ జరిగినప్పుడు పాఠశాలయందు ౫౭ గురు బాలికలుండిరి. నాలుగు తరగతులుండెను. ఆ సభకుఁ బోయిన ట్యూడర్ ట్రేవరుగారు బనర్జీగారు పడిన కష్టములను గూర్చియు, అందుల ఫలితమును గూర్చియు నీప్రకారము వ్రాసియున్నారు. ప్రజలు పెట్టు బాధలకు లక్ష్యముచేయక ధైర్య మవలంబించి బనర్జీగారు పాఠశాలను మూసివేయక పట్టుదలతో పనిచేసియున్నారు. వారి యుద్యమములు నిర్విఘ్నములుగా కొనసాగినవనుటకు గడచిన భానువారమున జరిగిన సభయే నిదర్శనము. పట్టణస్థులలో ననేకులును, కొంతమంది యాంగ్లేయదేశస్థులును కూడ పాఠశాలా మందిరమున నాడు జరిగిన సభకుఁబోయి యానందించిరి.

బనర్జీగా రీప్రకారము వారి యుద్యమములో ప్రథమభాగము పూర్తిచేసిరి.

హిందూ సుందరుల విద్యాభివృద్ధికై కంకణముగట్టి, తమ కుటుంబములోని స్త్రీలకును, చుట్టుపట్లనుండు స్త్రీలకును విద్యనేర్పుటకుఁ దగిన యేర్పాటులనుజేసి, అరువదిమంది బాలికలుగల బాలికాపాఠశాలను స్థాపించిరి. పిమ్మట కొంతకాలమునకు మిస్ కార్పెంటరు దొరసానిగారు కలకత్తా నగరమును సందర్శించినప్పుడు బారనగరులో బనర్జీగారు చేసిన స్త్రీవిద్యావిషయ ప్రయత్నములకు మిగుల సంతోషించి ఆమె పదిసంవత్సరములకుఁ దరువాత ననఁగా ౧౮౭౭ వ సంవత్సరములో నామె లోకాంతరగతురాలగువరకు బనర్జీగారితో నుత్తర ప్రత్యుత్తరముల జరపుచు బనర్జీ దంపతులయం దపరిమితమైన ప్రేమానుబంధమును చూపుచువచ్చెను. బనర్జీగారి కామెయందు మాతృభావము. మిస్ కార్పెంటరుగారు హిందూదేశమునుండి స్వదేశమునకుఁబోయిన నాలుగు సంవత్సరములకు బనర్జీగారును వారిభార్యయు, స్వదేశస్థుల యభిప్రాయముల మన్నింపక యింగ్లాండునకుఁబోయి యచ్చట పదిమాసములు నివసించిరి. బ్రిష్టల్ పట్టణములోని తమ గృహమునందు మిస్ కార్పెంటరుగారు బనర్జీ దంపతుల గారవించి, యతిథి సత్కారాదికములఁ గావించెను. బనర్జీగారు ఇంగ్లాండుదేశమంతటను తిరిగి స్త్రీవిద్యావిషయమై యుపన్యసించుచు, నా దేశస్థులకు హిందూ సుందరుల దుస్థితిని వెల్లడించి తాను పూనినపనియందు వారుకూడ సహాయభూతులగునట్లు చేసిరి. తరువాత బారనగరుకువచ్చి, తాము దేశాంతరముఁ బోయినప్పుడు తమ సోదరుని కొప్పగించిన పాఠశాలాధిపత్యమును బనర్జీగారు తిరిగి వహించినపిమ్మట, వారికి నూతన కష్టములు సంప్రాప్తమయ్యెను కాని బనర్జీగా రందులకు లక్ష్యముచేయక మరియొక పాఠశాలను స్థాపించి, మిస్ కార్పెంటరు మొదలగు నాంగ్లేయస్నేహితుల సాహాయ్య సంపదవలన తమ గృహసామీప్యమం దొక చిన్న మందిరమును గట్టించి, పగటిపూట యందు నొక పాఠశాల నుంచుటకు రాత్రులు "కూలివాండ్రసభ" చేయుటకు నుపయోగింపుచుండిరి. కష్టకాలములో మిగుల సహాయురాలై బనర్జీగారికి సహకారిగానుండు భార్య దైవవశమున ౧౮౯౦ వ సంవత్సరములో మరణమునొందెను. ప్రథమ బాలికా పాఠశాలా స్థాపనలో నీమె మిగుల పనిచేసెను. ఆమె మరణమునకు దుఃఖింపనివారు లేరు. తరువాత కొంతకాలమునకు బనర్జీగా రొక వితంతువును వివాహమాడిరి. ఆమె నేషనల్ ఇండియన్ అసోసియేషన్ వారివలన విద్యార్థి వేతనమునందుచు కలకత్తా నగరములో వంగదేశపు సుందరులకొర కేర్పరుపఁబడిన పాఠశాలలో నాకాలమునందు విద్యార్థినిగా నుండెను. బనర్జీగారి భార్య హిందూ వితంతులఁ బుత్రికా ప్రేమతో నాదరించుచు పాఠశాలల యభివృద్ధికై భర్తగారితోకూడ మిగుల పాటుపడుచుండెను. ౧౮౮౯ వ సంవత్సరము మొదలు ౧౮౯౦ వ సంవత్సరమువరకు బనర్జీగారి పాఠ

శాలలు వృద్ధిఁజెందెను. ఇదిబనర్జీగారి చరిత్రలో ద్వితీయభాగము, ఈకాలమునందు బనర్జీగారి కాంగ్లేయ స్నేహితులు పూర్వముకంటె వృద్ధిమైరి. వారి సాహాయ్యసంపద కూడ నతిశయిల్లెను. ఇఁక బనర్జీగారి చరిత్రలో మూడవభాగమునుగూర్చి వ్రాయుచున్నాము. ఈకాలములో వితంతుల కొక వసతి గృహము నేర్పరచి, బనర్జీగారును భార్యయు వారికి విద్యగూడ నేర్పుచుండిరి. ఈగృహమునందుఁ జేరు బాలవితంతులకు బనర్జీ దంపతులు విద్యనేర్పి వారుపాఠశాలలలో నుపాధ్యాయపదము నందుటకు సమర్థురాండ్రుగా నుండునట్లు చేయుచున్నారు.

పైని వ్రాయఁబడిన చరిత్ర ఇండియన్ మాగజీన్ అను పత్రికనుండి వ్రాయఁబడినది. పార్లమెంటులో మెంబరుగానుండిన కెయిన్ దొరగారు బనర్జీగారి విషయమై ౧౮౯౧వ సంవత్సరము అక్టోబరు నెలలోఁ బ్రచురింపఁబడిన "అబుకారీ" యను పత్రికలో నీప్రకారము వ్రాసియున్నారు.

హిందూ వితంతుల వసతి గృహమునుగూర్చియు, హిందూ సుందరుల పాఠశాలాభివృద్ధిని గూర్చియు బనర్జీ దంపతు లిప్పుడు విశేషముగా పాటుపడుచున్నారు. వారి గృహమునం దనేక వితంతులనుజేర్చి వారికి విద్యగఱపుచు, బాలికా పాఠశాలలో నుపాధ్యాయురాండ్రుగా నుండుటకుఁ దగిన సమర్థతను కలుగఁజేయుచున్నారు.

బంగాళాదేశపు లేటు గవర్నరుగారగు సర్ స్టీవర్టు బెయిలీగారు కలకత్తాను విడిచి పోవు సమయమున బనర్జీగారికిఁ దమపటము నంపుచు "స్వదేశపు స్త్రీలకు, ముఖ్యముగా వితంతులకు విద్యనేర్పుటకై మీరు పడిన శ్రమనుగూర్చి నేను శ్లాఘింప నక్కఱలేదు. కాని నేను మీదేశము విడిచిపోక పూర్వము, మీరుచేయు పనియందు నాకుఁగల యనురాగమును, దినదిన ప్రవర్ధమానమగు మీ పాఠశాలలఁ జూచినప్పుడు గలుగు నపరిమిత సంతోషమును బయలుపరుచుచున్నాను." అని యుత్తరము వ్రాసిరి.

బనర్జీగారు ధనవంతులు కారు. పాఠశాలలకుఁ గావలసిన ద్రవ్యము ఇంగ్లాండు నుండి పంపఁబడును. బనర్జీ దంపతులు దైవమునందే భారమునైచి దేశాభివృద్ధికై పాటుపడుచున్నారు.

బనర్జీగారికి విద్యాధికుఁడును, సుగుణసంపన్నుఁడునునగు కుమారుఁడుగలఁడు. ఈయనపేరు ఆల్బియన్ రాజకుమార బనర్జీగారు. వీరి కిరువదిరెండు సంవత్సరముల కన్న నెక్కువ వయస్సులేదు. వీరు పిన్ననాటనుండియు నింగ్లాండునందే పెరిగి, విద్యనేర్చి, యమ్-ఏ- పట్టమునంది సివిల్‌సర్వీసు పరీక్షలోఁ గృతార్థులై ఈసంవత్సరమే మనదేశమునకుఁ దిరిగివచ్చిరి. ఈయన వర్తమానమందు గోదావరి మండలములో అసిస్టాంటు కలెక్టరుగాఁ బనిచేయుచున్నారు.

రాజమహేంద్రవరములోని శ్రీవివేకవర్ధనీ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

కందుకూరి- వీరేశలింగముగారిచే రచియింపఁబడినవి.

నాటకములు

(అంచెకూలితో)

	రు-	అ-	పై
౧. అభిజ్ఞానశాకుంతలము- (కాళిదాసుని నాటకమునకు తెలుఁగు)	౦	౧౩	౦
౨. రత్నావళి-(శ్రీహర్షదేవవిరచిత సంస్కృత నాటకమునకు తెలుఁగు)	౦	౬	౬
౩. మాళవికాగ్నిమిత్రము-(కాళిదాసప్రణీత నాటకమునకు తెలుఁగు)	౦	౬	౬
౪. ప్రబోధచంద్రోదయము- (కృష్ణమిశ్రుని నాటకమునకు తెలుఁగు)	౦	౮	౬
౫. రాగమంజరి- (ఇంగ్లీషున ననుసరించి తెలిఁగింపఁబడిన నాటకము)	౦	౮	౬
౬. కల్యాణకల్పవల్లి (96 పుటలుగల మిక్కిలి రమ్యమయిన నాటకము)	౦	౮	౬
౭. ప్రహ్లాద నాటకము- (భక్తిప్రధానమయిన వచనరూప నాటకము)	౦	౪	౬
౮. చమత్కారరత్నావళి నాటకము-	౦	౪	౬
౯. బ్రాహ్మవివాహము-	౦	౩	౬
౧౦. వ్యవహారధర్మబోధిని-	౦	౩	౬
౧౧. వేశ్యాప్రియప్రహసనము-	౦	౩	౬
౧౨. కౌతుకవర్ధని- (హాస్యప్రధానమయిన చిన్న నాటకము) ...	౦	౨	౬
౧౩. హాస్యసంజీవని, మొదటిభాగము.	౦	౪	౬
౧౪. హాస్యసంజీవని, రెండవభాగము-	౦	౪	౬
౧౫. హాస్యసంజీవని, మూడవభాగము-	౦	౪	౬
౧౬. తిర్యగ్విద్వన్మహాసభ, మూషకాసురవిజయము-(బొమ్మలతో నున్నది)	౦	౨	౬
౧౭. మహారణ్యపురాధిపత్యము- (బొమ్మలతో నున్నది) ...	౦	౩	౬
౧౮. వినీసువర్తకచరిత్రము- (ద్విపద ప్రథమ ద్వితీయాంకములు) ...	౦	౪	౬
౧౯. కలిపురుష శనైశ్చరవిలాసము-	౦	౨	౬
౨౦. వివేకదీపిక-(శ్రీ పునర్వివాహ నాటకము మొదటి మూడంకములు)	౦	౪	౬
౨౧. సత్యహరిశ్చంద్ర నాటకము-	౦	౮	౬

ఇంగ్లీషున ననుసరించిన ప్రహసనములు.

౨౨. అపూర్వబ్రహ్మచర్యప్రహసనము-	౦	౨	౬
౨౩. విచిత్రవివాహప్రహసనము-			

ఉపన్యాసములు.

౮౪. వర్ణము	౦	౨	౬
౮౫. మనుష్యజీవితముయొక్క పరమార్థము, దానినిపొందుమార్గము	౦	౨	౬

వివిధపుస్తకములు.

౮౬. జ్యోతిశ్శాస్త్రసంగ్రహము-౧౨౦పుటలుగలది పటములతోనున్నది	౧	౨	౦
౮౭. శారీరశాస్త్రసంగ్రహము-	౧	౨	౦
౮౮. ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము-౧౫౦పుటలుగలది...	౧	౨	౦
౮౯. ఆంధ్రకవులచరిత్రము, ద్వితీయభాగము-౧౬౦పుటలుగలది...	౧	౨	౦
౯౦. ఉపన్యాసమంజరి-	౦	౬	౬
౯౧. ఆంధ్రతర్కసంగ్రహము-	౦	౧	౬
౯౨. సంగ్రహవ్యాకరణము-	౦	౫	౬
౯౩. కావ్యసంగ్రహము-	౦	౨	౬
౯౪. నీతికథామంజరి ప్రథమభాగము (పటములతో)... ...	౦	౯	౦
౯౫. నీతికథామంజరి ద్వితీయభాగము. (పటములతో) ...	౦	౯	౦
౯౬. నీతిచంద్రిక- విగ్రహము-	౦	౧౨	౬
౯౭. నీతిచంద్రిక, సంధి-	౦	౬	౬
౯౮. రాజశేఖరచరిత్రము-	౧	౨	౦
౯౯. సత్యరాజాపూర్వదేశయాత్రలు మొదటిభాగము- ...	౦	౬	౬
౧౦౦. సత్యరాజాపూర్వదేశయాత్రలు రెండవభాగము- ...	౦	౬	౬

పూర్వకవిప్రణీత గ్రంథములు.

౧. కవిరాజమనోరంజనము- (పురూరవశ్చరిత్ర)	౦	౯	౦
౨. మొల్లరామాయణము-	౦	౧౧	౦
౩. ప్రభావతీప్రద్యుమ్నము-	౦	౧౩	౦
౪. పాంచాలీపరిణయము-	౦	౬	౬
౫. రామాభ్యుదయము- (సంపూర్ణగ్రంథము)	౧	౬	౦
౬. యయాతిచరిత్రము-	౦	౬	౬
౭. విజ్ఞానేశ్వరము (పద్యకావ్యము త్రికాండములు) ...	౦	౫	౬
౮. అథర్వణకారికలు	౦	౨	౬

పదిరూపాయలకంటె తక్కువకాని మొత్తమునకు పుస్తకములు కొన్నపక్షమున నూటికి పదిరూపాయలవంతున పుస్తకములు అధికముగా నియ్యఁబడును.

పయిపుస్తకములు కావలసినవారు, గోదావరిజిల్లా, రాజమహేంద్రవరము శ్రీవివేకవర్ధని ముద్రాక్షరశాల మేనేజరుగారికి వ్రాసి తెప్పించుకోవచ్చును.

చ. తనవగు వృద్ధమూలములు దద్దయుఁ జోద్యములై మహోన్నతం
బునఁ దనచుట్టుఁ జుట్టికొని మూర్ధమునూచెడు "బీచు" చెట్టుక్రిం
దను దన మేనుసాఁచికొని తాపవు మధ్యదినంబువేళ జ
ల్పనమునఁ బాఱు నిర్ఝరవిలాసముఁ జూడఁ బరుండు నచ్చటన్. ౪౨.
ఉ. అల్లదె దవ్వులందుఁ బరిహాసముఁ జేసినరీతి వెక్కినా
జెల్లి వనంబుమార్గముల చెంతను గ్రుమ్మరిచిద్విలాసమున్
మెల్లఁగఁ బల్కుకొంచు నిజమిత్రులఁబాసినమాడ్కి ఖిన్నుఁడై
పొల్లువడ న్వివర్ణుఁడయిపోవు నొకప్డతండు నూడఁగన్. ౪౩.
గీ. మఱియుఁదాపత్రయంబున మగ్నుఁడగుచు।నుండెఁగొన్నాళ్లు సతిగోరియుత్తదగుటఁ
జిత్త విభ్రమమునఁ గదురిత్తఁబోయి। చిటఁబొటలనుండెఁ గొన్నాళ్లు చిత్తమందు.
వ. ఇట్లుండ.
౪౫.
గీ. లీలనెప్పుడు మున్నెక్కు శైలమందు। బయలఁ బల్వలములఁ బ్రియపాదపంబు
చెంత నొకనాఁటిప్రొద్దున నెంతొవెతకి। కాన నాతనిఁ గతమేమొ కానన్ైతి.
గీ. వేగి యప్పుడు మఱునాఁటి వేకువైన। వెతకి వెతకియుఁ గననైతి నతనిదాఁటి
వాగు చెంగటసానువు పైతలమున। వనముపొంతను మున్నటివలెనెనాఁడు. ౪౬.
గీ. అకట మూఁడవప్రొద్దున నతనిశవము। నశుచి వస్త్రంబులను గప్పి యర్హశోక
గీతములతోడ గుడిలోనఁ బాతిపెట్ట। మెల్ల నడచుచుఁ గొంపోవ నల్లఁగనమొ.
గీ. చనుసమీపమునకుఁ గనిపించు నావృద్ధ। కంటకంబుక్రిందఁ గ్రాలుచున్న
శిలను జెక్కినట్టి చిన్నికథనుజూచి। చదువనేర్తుగానఁ జదువుకొమ్ము. ౪౯.
ఉ. అక్కడరాలెఁ బెక్కుతరు లబ్ధముఖోదిత చిత్రసూనముల్
పెక్కు లదృష్టహస్తములు వేడుకమై విరఁజల్లినట్లుగా
నక్కడ రక్తగర్షను విహంగముగూడిడఁబాడ మెల్లఁగాఁ
ద్రొక్కిడఁ జిన్నిపాదములతో నిలనచ్చటఁగోరు వేడుకన్. ౫౦.

గోరిపై శాసనము.

సీ. ఇచటనున్నాఁడిదే యీనేల చేడియ యొడిలోనఁ దలవ్రాల్చిపడి యితండు
భాగ్యభోగ్యఖ్యాతిఁ బడయని కొమరుండు కొద్దివాఁడని విద్య కొఱఁతగనదు
ని వి... తననాఁడని మక్కువ గుఱుతిడె మానకుండ
...కలాత్ముండు తగుఫల మతనికి దైవమొసఁగె
...నదియు సర్వంబు దుర్దశ కప్పగించి
...కరుణ। నంతకకలెను గోరఁ డన్యంబతండు.
...జాలుఁ। దండ్రిగతి సామి తప్పులదాఁచెఁ గుక్షి
యాసపడఁకుచు నటనుంట నవియు నివియు.

అవతారిక.

అవధారు రసికజనాగ్రేసరులారా యొక్క విన్నపంబు ధరాతలంబునం గల నానాదేశంబుల నానాభాషలు ప్రవర్తిల్లుచున్నవి. అందుఁ గొన్ని పరస్పరసంబంధంబులు గలిగియుండిన మరికొన్ని యట్లుండవు. దానం జేసి యొక్కభాష రచించిన గ్రంథంబుల మరియొక్కభాష భాషాంతరంబుఁ జేయుట సుకరంబుగాదు. గీర్వాణ గ్రంథంబుల నాంధ్రీకరించుచోఁ గలుగు సౌలభ్యంబు తక్కుంజోట్ల గలుగదు. ఊహాపోహల నాచారంబుల నడవళ్ల సంబంధ లేశంబులేక కడు దూరదేశంబుల వసియించు కవులు విరచించిన గ్రంథంబులు భావానుసరణంబుగ భాషాంతరంబుఁజేయుట దుస్తరంబు. కావునఁ గడు కీర్తివహించిన "గ్రేసెలిజీ" (Gray's elegy) యను నొక యాంగ్లేయ ప్రబంధంబు నాంధ్రభాష విరచింతునను పూన్కి వెఱ్ఱిదియగునని యెఱింగియు సౌహృదంబుగోరి శక్తికొలంది విరచించితి. ఏతద్గ్రంథంబు సకలభాష రసాలంకారాలంకృతంబైన 'ఫ్రెంచి' (French) భాషాంతరంబు మూలభావంబుఁ జూపట్టంజాలకుండెనని వదంతి వహించెనట్టిచో నాంధ్రంబువిషయంబుఁ జెప్పనేల. 'Elegy' యను ప్రథమపదంబునకే తగుపదంబే యాంధ్ర గీర్వాణంబుల వ్యగ్యంబయ్యెంగావున సత్యాదరణ భావంబున దీనిం గైకొని వలయునెడలఁ దప్పుల నొప్పులఁ గావింపవేడెద.

శిష్టు - జగన్నాథశాస్త్రి.

మాలతి — ఔను చెప్పుము. భయమేల?

మంగలిది — (ఇంకను సోమయాజిని జూడలేదు కాఁబట్టి) యీ పట్టణపు రాజుగారి గురువు సోమయాజులు గారని యున్నారు. ఆయన కుమార్తె.—

సోమ — సరిసరి ఆమె దాసికని యిచ్చెనా?

వీరనమంత్రి — దాసికన్న యెడల నింత రహస్యమేమయ్యా పిచ్చివాఁడా?

మంగలిది — కాదు. కాదు. ఆమెయే కన్నది.

అందరు నొకరిముఖ మొకరు చూచుకొనిరి. సోమయాజి ముఖమున రక్తము లేదు. వీరనమంత్రి బ్రాహ్మణ వివాహములయందలి యక్రమముల విషయమై కొంత యుపన్యసించెను. తర్వాత మాలతి యా శిశువును గొని తనదాసి కొప్పగించి, మిక్కిలి జాగ్రతగాఁ బెంచుమని చెప్పి పంపి, తాను నింటిలోపలికిఁ బోయెను. లోపలికి వాడుకగా వచ్చుచుఁ బోవుచుండుట గలదుగాన రాఘవరాజును ఆవెనుకనే వెళ్లెను. ఇట్లిద్దరును, లోపలిగదియందుఁ గూర్చుండి, కొంచెము సంభాషించినతరువాత, మాలతి “నేఁడభ్యంగనము చేయవలసిన రోజ” ని చెప్పి యందుకుఁగాను వెనుక టింటికిఁ బోయెను. అక్కడ పురుషవేషమునువిడిచి స్త్రీవేషమును ధరించి, కొల్లాయి గుడ్డకై రాఘవరాజు పైకివెళ్ళినను నుద్దేశముతో మరల గదిలోనికివచ్చెను. ఆసమయ మునుజూచి వర్తకుఁడు పెరటిలోనికిఁ బోయియున్నాఁడనియెంచి, రాఘవుఁడు మోహము పట్టింపఁజాలక యొక్కమారుగా లేచి మాలతిని గాఢాలింగనముఁ జేసికొనెను. “అయ్యో! ఇది సమయముకాదు పెరటిలో మీ స్నేహితుఁడు కనిపెట్టుకొని యుండును. ఆయనకు అనుమానము మెండు. ఇప్పుడాలస్యము కారాదు. విడువుఁడు” అని మెల్లగాఁజెప్పి విడిపించుకొని, కొల్లాయిగుడ్డ బట్టుకొని పెరటిలోనికిఁబోయెను. మాధవియుఁ దన పురుషవేషము పెరటింటిలోనే విడిచి స్త్రీవేషమును ధరించి, పెరటిలో దీపముపెట్టి, మాలతీదేవికిఁ దలయంటుట కారంభించెను. గదియందలి రాఘవరాజు ఆ సుఖస్పర్శకు మిక్కిలి యానందించుచు, నెప్పుడు తన కార్యముగునా యని నువ్విళ్ళూరుచుఁ దన కాపదలపై యాపదలు వచ్చుచున్నందుకు దైవమును

చే ... టి భాగ్యము లభించి యీ చిన్నది ధర్మపత్నియైనచో

అని పరిపరివిధములఁ దలపోయుచు “నాకో క్కాలు

క్కవి.” అని మరల నిరాశఁజెందుచు, విరహముచే

ానివలె నూరక కూర్చుండెను. అక్కడ మాలతికిఁ

), తలరుద్దుట, ఒడలుదోముట, స్నానము

గాఁగల వెల్లను స్నానపుగదిలో వండుకొన

చున్న కాశీదేశపు బ్రాహ్మణవనిత తెప్పవెట్టక చూచుచు, మాటిమాటికిఁ బయటికిఁ వచ్చుచుఁ, దనలోఁ దాను వెక్కి వెక్కి యేడ్చుట కారంభించెను. ఆమె పైకి వచ్చునప్పుడెల్ల మాలతియుఁ దప్పక పరికించుచుండెను.

మాలతి— అమ్మా యేల అట్లు యేడ్చుచున్నావు.

బ్రాహ్మణస్త్రీ— ఏమనిచెప్పను. ఒక్కమారు నావద్దకువచ్చి కూర్చుండుము. నా కుమార్తెయు నీవును ఒక్కపోలికగా నున్నారు. నిన్నుఁ జూచి యామె చిన్నదానినిఁ జూచినట్లగుచున్నది. దాని యత్తవారు ఈ యూరనే యున్నారు. (కన్నులనీరొత్తుచు) ఆచిన్నది కొంతకాలము క్రిందట కాలముఁజేసినది.

మాలతి— (తన తపడిన యనుమానమును స్థిరపఱచుకొని చప్పున నామెను గౌఁగిలించుకొని) అమ్మా! నిశ్చయముగ నీవు మాయమ్మవలె నున్నావు. అని కన్నుల నీరు వెట్టుకొనెను.

బ్రాహ్మణస్త్రీ— నీ వెవరిబిడ్డవు? ఎవరికోడలవు? కొంచెము దెలిపి నాకుఁ ఆహ్లానందముఁ జేయుము.

మాలతి— నా పుట్టినింటివారిది ఒరంగల్లు. నా తండ్రిపేరు. పద్మనాభరా—

అనునప్పటికి ఆ ముసలియామె మాలతిని బట్టుకొని హా! కూతురా! యని గొంతెత్తి యేడువఁజొచ్చెను. ఆ యేడుపుతో మాలతియేడ్పునుఁజేరి యొక గొప్ప ధ్వనియయ్యెను. అదివిని యిరుగుపొరుగులనున్న స్త్రీలు పెరటిదారినివచ్చి చుట్టుకొనిరి. వారియందు మహారాణియు, ప్రధానిభార్యయు, మారువేషములతో నున్నారు. ప్రధానిభార్య యీ దుఃఖించునది తన కోడలనియు, రెండవయామె తన వియ్యపురాలనియు వారిమాటలవలనఁ గ్రహించి, తానును వారిని బట్టుకొని విలపింపఁజొచ్చెను. ఇట్లు వీరందరును పెరటిల్లుదాటి నడిమియంగణమునకు వచ్చిరి. ఏమి యీ యుపద్రవము? అని సావడియందున్న వారందరును గదియందున్న రాఘవరాజును. అప్పటికిఁ బరుగెత్తుకొనివచ్చిరి. దుఃఖముల చేతను, ఆశ్చర్యముల చేతను, తుదకు పరమసంతోషము చేతను, బుట్టిన కలకలధ్వని కొంతవరకు విడువకయుండెను. అప్పుడందరిని వారించి వినుండని చెప్పి మాధవి మొదటినుండి— —

విడువక పూసగ్రుచ్చినట్లుచెప్పి, పూర్వ

... రెంటికిని గల తారతమ్యమును గూర్చి

... మె చరిత్రమువలన ...

... ంచెను. వెంటనే ర

రాని ఫలములకాశించి తినని వెతలంగుందు

కోర్కె లభించినందుకుఁ బరమాశ్చర్యమగ్నుఁడై నిలిచి తాను భోగస్త్రీతోఁ బొత్తు చేసినదియు, పటమునందలి తన భార్యరూపముయొక్క కంటిలో మచ్చనుఁ గల్పించి, యీ వెలయాలి నింతమట్టుకు దుఃఖములపాలుచేసినదనియు, వెలయాలి పొందుచేసిన వారి కిదే శిక్షయనియుఁ దన చరిత్రమునే కరువువెట్టి తన తప్పును గ్రహించి బుద్ధి తెచ్చుకొనెను.

తరువాత కాశీదేశపు పండితుఁడు. తనపేరు పద్మనాభరాజనియు, మాలి కాఫరుచే నారంగల్లురాజ్యమపహృతముకాగా, తన కాశ్రయములేక యీవేషమును బూనుటయుఁ దెలిపి, చనిపోయినదని నిశ్చయించుకొనఁబడిన తనయొక్క కుమార్తెను మరలఁ జూడఁగంటినని పరమానందమునొందెను.

పిమ్మట మహారాజు తన స్థితి నెరింగించుచు మాలతిచేసిన యుపకారము జన్మమున్నంతకాలము మరువనని పొగడ నారంభించెను.

ప్రధాని తన కొడుకును గోడలు నన్యోన్యానురాగముతో సుఖించుట చూడఁ గంటిననియు, మాలతియొక్క తెలివితేటలవిషయమైయుఁ గొంత ముచ్చటించెను. వీరనమంత్రి సోమయాజినైపుజూచి "చూచితిరా యుక్తముగ యోచించి వివాహము చేయుట వలని లాభమును గ్రహించితిరా" అని యెత్తి పొడిచి మహారాజుతో "మహాప్రభూ! మన పారిపోయిన సైనికులనుగూడ గట్టి సిద్ధముగ నుంచినాను. మరల మన మిప్పు డాకస్మికముగా శత్రువులమీఁద బడినయెడల మన కోటను మన మాక్రమించుకొనవచ్చును" అని మనవిచేసెను. పిమ్మట కొంచెమేనియు నాలస్యము చేయక రాజమంత్రులును రాఘవుఁడును, ఆయుధపాణులై మాధవి సేవకులు తెచ్చి నిలిపిన గుఱ్ఱములమీఁద నెక్కి యుద్ధమునకు బయలుదేరిరి. వీరనమంత్రి తన గుఱ్ఱమునుఁ బట్టణమంతయుఁ ద్రిప్పుచు శంఖమునుఁ బూరింప నారంభించెను. వెంటనే యనేక గృహములనుండియు, పలుదెరగుల సందుగొందులనుండియు, గుఱ్ఱపు దళములును వీరభటులు నాయుధపాణులై కోటనుఁ జుట్టుకొనిరి. శత్రుసైన్య మెదిరించునని చూచిరిగాని కోటనుండి యొక్క శత్రువును బయటికి రాడయ్యెను. తుదకు చోళ

కోట ... వేశించి, యచ్చట శత్రువులు లేకయుండుట కాశ్చర్యమునొంది,

... వుటాను నరికించి, తన శ్వేతధ్వజము నెత్తించెను.

... టు యలంకరింపంబడెను. రామరాజు తన కోడలి

వేర్చెను. ఆ మరునాడే రాఘవరాజు తనకు

మూలకారణమగు రామామణిని మరచిపోక పట్టి తెప్పించి,

... యదిచేసిన నేరమును వివరించి, తగినశిక్షఁ జేయింపఁ

డని ప్రార్థించెను. రాజుగారు చూచి నురిదీయుటకుత్తరువుఁ జేసిరి. అప్పుడు పరమదయాళుఁడైన రామరాజు తన పుత్రునిమూలముగ నొకస్త్రీకి ప్రాణములు వోవుటకు మిక్కిలి జాలిగలవాఁడై రాజుగారితో "అయ్యా! యీనేరము దీనిది కాదు. దీనితోఁ బొత్తు చేసిన నా కుమారునిది. వీనిమూలముగ దీనిప్రాణములే పుచ్చుకొనుటకు నా శరీరమెంతయుఁ గంపమునొందుచున్నది" అనెను. రాజుగారు "అవును. మీకుమారుని నేరమునకుఁ దగిన శిక్ష కానేయయినది. దాతనిమూఢమూలమున మిక్కిలి బుద్ధిమంతురాలైన మీ కోడలిదుమలంబొందెను. కావున దీనినిం బానిసగా నామె కొప్పగింపుఁడు" అనిరి. వీరనమంత్రి "యీశిక్ష చాలదు. మాలతీదేవియె తన దుఃఖము దీరునట్లు దీనికిం దగిన దండన విధించినయెడల యుక్తముగ నుండునని తలఁచెదను" అనెను. ఈమాట [illegible]రును సమ్మతించిరి. రామామణిని విరిచి కట్లతో మాలతీదేవి సమ్ముఖమునకుం గొనిపోయి, రాఘవుఁడు "ప్రాణనాయకీ! మన కిద్దరకును బరమశత్రువైన దిదియే. దీనికిందగిన శిక్ష విధింపుమని రాజుగారు నీవద్దకే పంపిరి. యిక నీచిత్తము" అనెను. అందుకు మాలతి 'దీనిని వేర దండింపనేల? మరి దీని ముఖముం జూడకుండుటయు, దీని జాతివారివిషయమై వీరనమంత్రిగారేర్పరచిన చట్టముం జక్కగ నవలంబించుటయుం జాలదా? దీనిని క్షమించితిని' అనెను. అప్పుడామెయొక్క దయాస్వభావమున కందరును సంతసించి యనేకవిధములం గొనియాడిరి. మరి కొంతకాలమునకు రాఘవరాజు ప్రధానిపదమునొంది, తన ధర్మపత్నియగు మాలతింగూడి సుఖించుచు, సత్సంతానమువడసి, తన తల్లిదండ్రులకును దనయింటనే నివసించిన తన యత్తమామలకును మిక్కిలి సంతుష్టిం గలుగఁజేయుచు, రాజకార్యములయందు మహారాజువలన నాదరణమును, బ్రజలవలన దీవెనలు నొందుచు, నెల్లకాలము దేశాభివృద్ధికై పాటుపడుచుఁ జిరకాలముండెను.

ఇట్టి దృష్టాంతముం బ్రత్యక్షముగఁ జూచియు సోమయాజి మొదలగు శిష్టాచారపరాయణులు దమ యవివేకములను దెలిసికొనంజాలరైరి.

క. తెలియనివారలకైనం
దెలిసియుఁ బొరబాటు[illegible]
దెలుపఁగవచ్చును. తె[illegible]
దెలియనివారలకుఁ దె[illegible]

సంపూర్ణము.

పండిత బాపు దేవశాస్త్రి సి- ఐ- ఇ-

బాపు దేవశాస్త్రిగారి పూర్వులు అహమదు నగరు మండలములోని టోంకె యను గ్రామములో గోదావరీనదియొడ్డున ఒకకాలము క్రిందట నివాసస్థల మేర్పఱచుకొనిరి. వ్యవహారమువలన ద్రవ్యము సంపాదించి, వారికిగల వేదశాస్త్ర ప్రవీణతచే మిగులఁ బ్రసిద్ధిఁగాంచిరి.

బాపుదేవుగారి తండ్రి సీతారామదేవుగారికి వేదములయందు విశేషప్రజ్ఞ గలదు. ఆయనకు వైద్యమునందును, శిల్పిశాస్త్రమునందును, శృంగార విద్యలయందును గూడ ప్రవేశముగలదు. అప్పటికాలములో సేహూరులో దొరతనమువారి ప్రతినిధిగానున్న విల్కిన్సన్ దొరగారికి శాస్త్రిగారియందు మిక్కిలి తాత్పర్యము. మీరింగ్లాండులో నున్నయెడల మీకు 'సర్' అను బిరుదువచ్చునని శాస్త్రులవారితో చెప్పుచుండేవారు.

బాపుదేవశాస్త్రిగారు ౧౮౨౧ వ సంవత్సరము నవంబరునెల ౧ వ తేదిని పునహాపట్టణములో జనన మొందిరి. పిన్నవయసునందే పాఠశాలయందుఁ బ్రవేశించి వేదము నభ్యసింప నారంభించెను. పదమూడవయేట సంస్కృతభాష నభ్యసించ మొదలుపెట్టి పదునైదు సంవత్సరములు రాకమునుపే మహారాష్ట్ర పాఠశాలలోఁ బ్రవేశించి గణితశాస్త్రము నభ్యసింపదొడగెను. ౧౮౩౭ వ సంవత్సరములో తండ్రిగారితోఁగూడ నాగపురమునకుఁబోయి అక్కడ 'కౌముది' యను సంస్కృత వ్యాకరణము నభ్యసించి లీలావతి, బీజగణితము మొదలగు సంస్కృత గణితశాస్త్రముల శ్రద్ధతోఁ జదివెను. ఆసమయమునందు విల్కిన్సన్ గారు నాగపురమునకు వచ్చి బాపుదేవశాస్త్రిగారి బుద్ధి కుశలతకు మెచ్చి వారి తండ్రిగారి యనుమతిమీఁద శాస్త్రిగారిని తమతోఁగూడ సీహోరుకుఁదీసికొనిపోయిరి. అచ్చట సంస్కృత కలాశాలలో నుదయమందు భాస్కరాచార్య విరచితమగు సిద్ధాంత శిరోమణియను జ్యోతిష గ్రంథము నభ్యసించుచు, మధ్యాహ్నము హిందీ పాఠశాలలోని బాలురకు గణిత

డెను. ఈప్రకారము రెండు సంవత్సరములు

యముచే, శాస్త్రిగారిని కాశీనగరమందలి

ోపాధ్యాయునిగా దొరతనమువారు నియ

ల మొదలు శాస్త్రపాఠశాలలోఁ బ్రవే

బాలురకు బోధించుచుండెను. ౧౮౪౩ వ

సరించి, హిందీభాషలో బీజగణితము

వ్రాసినందుకై అప్పటి రాజ్యప్రతినిధిగారగు థామ్సన్ దొరవారు శాస్త్రిలవారికి రెండువేల రూప్యముల విలువగల ఖిల్లత్ (Khilat) నొకదానిని బహుమతిచేసిరి. శాస్త్రులవారు సంస్కృతభాషలో బీజగణితమును, త్రికోణశాస్త్రమును ప్రచురించిరి. సూర్యసిద్ధాంతము నాంగ్లేయభాషలో భాషాంతరీకరించి విల్కిన్సన్ గారిచేఁ బ్రచురింపఁబడిన సిద్ధాంత శిరోమణియొక్క గోళాధ్యాయమును సటీకతోనున్ను, బీజగణితముయొక్క ద్వితీయభాగము హిందీభాషలోను ప్రచురించి ప్రసిద్ధిఁగాంచిరి. ఈయన వ్రాసిన గ్రంథములను మెచ్చి, అలహాబాదులో జరగిన నిండు కొలువులో పశ్చిమోత్తరరాష్ట్రి రాజ్య ప్రతినిధిగారగు సర్ విలియమ్ మ్యూర్ దొరవారు శాస్త్రిలవారికి పదివందల రూప్యములుగల నొక సంచియు, రెండు శాలువలును బహుమతినిచ్చిరి. పశ్చిమోత్తర పరగణాలలో రాజకీయ విద్యావిషయాధికారియగు కెమ్సన్ దొరవారి కోరికప్రకారము, బాపుదేవుగారు హిందీభాషలో నొక గణిత శాస్త్రమును వ్రాసి రెండుభాగములుగాఁ బ్రచురించి దొరతనమువారివలన మిగుల మెప్పుజెందెను. సంస్కృతభాషలో ననేకపుస్తకమును వ్రాసి ప్రచురించెను. ౧౮౭౫ వ సంవత్సరములో ఇంగ్లాండునందలి రాయల్ ఆసియా సంఘమువారు శాస్త్రిలవారిని వారి సంఘములో నొక సాంఘికుఁడుగా చేర్చరచి గౌరవించిరి. ౧౮౭౬ వ సంవత్సరములో బంగాళాదేశములోని ఆసియా సంఘమువారుకూడ శాస్త్రిలవారికి నట్టి గౌరవమునే జూపిరి. ౧౮౭౭ వ సంవత్సరములో శాస్త్రిలవారిని కలకత్తా కలాశాలా సంఘములో 'ఫెల్లో'గా నియమించిరి. తరువాత శీఘ్రకాలములోనే దొరతనమువారు శాస్త్రిలవారికి సి. ఐ. ఇ. పట్టమునొసఁగి గౌరవించిరి.

బాపుదేవశాస్త్రి సి. ఐ. ఇ. గారికి పలువిధములయిన విద్యలయందుఁ బ్రవేశము గలదు. ఆయన పాండిత్యము జగద్విఖ్యాతమై మిగుల శ్లాఘాపాత్రమైయున్నది.

మహారాణీ శ్యామమోహిని.

దినాజపురరాజుల మందిరము మిగుల వైశాల్యమయిన ... వ

క్షీణదశయందున్నను ఆ రాజగృహమునుబోలు మం...

హరిరామఘోష్ గారి పుత్రుఁడగు శ...

కుటుంబమునకు స్థాపకులై యున్నారు.

దొరతనమువారివలన 'చౌదరి', 'తాల

సంపాదించి, 'రాజా' యను బిరుదుఁ

ప్రకటన.

మతవిషయము, కులాచారవిషయము, గతమాస వర్తమాన సంగ్రహము, ఉపనిషత్తులకు, ధర్మశాస్త్రములకు, కర్మకాండకు, తెనుఁగున ప్రతిపదార్థము, మొదలగు జనోపయుక్తములయిన సమస్త సంగతులు గల మాసపత్రిక, ౧౮౮౫ సం॥ ఆగష్టునెల నుండి, 'హిందూజనసంస్కారిణి' అను పేర, చెన్నపురియందు, ప్రతినెలలోనును, ప్రచురింపఁబడుచున్నది. దానికి సాధారణ చందా సం॥ ౧-కి ముందు ఇచ్చిన రూ ౩—౦—౦. బాకీపడిన రూ ౪—౦—౦ లు. పోషకులకు సం॥ ౧-కి రూ ౧౨—౦—౦ లు. టపాలాకర్చు వేఱుగ నియ్యనక్కఱలేదు. కావలసినవారు, "మన్నవ- బుచ్చయ్యపంతులు, హిందూజనసంస్కారిణి పత్రికాధిపతి, నం॥ ౪౮ వెల్లాళరు వీధి, పరశువాకం, చెన్నపురి" అని జాబులువ్రాసి తెప్పించుకొనవచ్చును.

౧౮౯౩ సం॥ నవంబరు నెల మొదలు, "ఛాందోగ్యోపనిషత్తు"ను, ౧౮౯౪ సం॥ సెప్టంబరు నెల మొదలు "ఋగ్వేదము"ను, ఆ మార్చి నెల మొదలు "యజుర్వేదుల వివాహప్రయోగము"ను, హిందూజనసంస్కారిణి యందు, అర్థముతోఁడ, అచ్చుపడుచున్నవి. వివాహప్రయోగము త్వరలో ముగియనున్నది గనుక అది కాఁగానే "అపరమ్" అర్థముతోఁడ ప్రచురింప ప్రారంభింపఁబడును. కావలసినవారు 'హిందూ జన సంస్కారిణి' కి క్రొత్తచందాదారులు కావలయును.

చెన్నపురి, పరశువాకం, వెల్లాళరువీధి, నెం॥ ౪౮, శ్రీ హిందూ జన సంస్కారిణీ కార్యశాలలో, వెలకుదొరుకు పుస్తకములు:—

౧.	ఈశావాస్యోపనిషత్తు, (పదవిభాగ, ప్రతిపదార్థ, తాత్పర్య, సారాంశములతోఁడ.)	౦	౨	౦
౨.	కేనోపనిషత్తు, ... డిటో ...	౦	౩	౦
౩.	కఠోపనిషత్తు, ... డిటో ...	౦	౮	౦
౪.	ప్రశ్నోపనిషత్తు, ... డిటో ...	౦	౮	౦
౫.	ముండకోపనిషత్తు, ... డిటో ...	౦	౬	౬
౬.	మాండూక్యోపనిషత్తు, ... డిటో ...	౦	౪	౦
౭.	ఐతరేయోపనిషత్తు, ... డిటో ...	౦	౬	౬
౮.	శ్వేతాశ్వతరోపనిషత్తు, డిటో & అవతారికలతోఁడ.	౦	౧౧	౬
౯.	తైత్తిరీయోపనిషత్తు, (శిక్ష, ఆనందము, భృగు, నారాయణములు) ,,	౧	౮	౦
౧౦.	బృహదారణ్యకోపనిషత్తు, (పదవిభాగ, ప్రతిపదార్థ, తాత్పర్యం)	౪	౦	౦
౧౧.	వజ్రసూచికోపనిషత్తు, (తెలుగర్థసహితముగ.)	౦	౧	౦
౧౨.	బ్రహ్మోపనిషత్తు, డిటో ...	౦	౧	౬
౧౩.	పురుషసూక్తము, (పదవిభాగ, ఆంధ్రటీకా, తాత్పర్యములతోఁడ)	౦	౨	౦
౧౪.	సంధ్యావందనమ్, (ప, ప్ర, తా, విశేషార్థములతోఁడ)	౦	౭	౬
౧౫.	వర్ణోత్పత్తివివరణమ్, (తెలుగర్థసహితముగ)	౦	౦	౬
౧౬.	పరాశరస్మృతి, (మాధవాచార్య భాష్యానుసార తెలుగుతాత్పర్యం)	౦	౧౦	౦
౧౭.	వృద్ధపరాశరస్మృతి, (తెలుగర్థసహితముగ) మ-రా-శ్రీ, దివాన రెబిక్- పల్లె- చెంచలరావు పంతులు, సి-ఐ-ఇ. గారి ప్రణీతము.	౦	౨	౦

౧౯.	శాతాతప సంహితా, (తెలుగర్థసహితముగ.)	[illegible]	[illegible]	[illegible]
౨౦.	యాజ్ఞవల్క్యస్మృతి, 3 కాండములు. డిటో	౧	౯	౦
౨౧.	లిఖితస్మృతి, (తెలుగర్థసహితముగ.)	౦	౮	౦
౨౨.	లిఖిత సంహితా, డిటో ...	౦	౨	౦
౨౩.	ఔశనస్మృతి, డిటో ...	౧	౪	౦
౨౪.	దక్షస్మృతి, ... డిటో ...	౦	౫	౦
౨౫.	శంఖలిఖిత ధర్మశాస్త్రము. డిటో ...	౦	౨	౦
౨౬.	శంఖ ధర్మశాస్త్రము. డిటో ...	౦	౯	౦
౨౭.	హారీత ధర్మశాస్త్రము. డిటో ...	౦	౫	౦
౨౮.	బుధ ధర్మశాస్త్రము. డిటో ...	౦	౨	౦
౨౯.	పులస్త్య ధర్మశాస్త్రము, డిటో ...	౦	౨	౦
౩౦.	బృహస్పతి ధర్మశాస్త్రము, డిటో ...	౦	౩	౦
౩౧.	దేవల ధర్మశాస్త్రము, డిటో ...	౦	౩	౦
౩౨.	గౌతమస్మృతి. డిటో ...	౧	౪	౦
౩౩.	ఆశ్వలాయన ప్రవర కాండము. డిటో ...	౦	౨	౦
౩౪.	ఆపస్తంబ ప్రవర కాండము, డిటో ...	౦	౨	౦
౩౫.	ఋగ్వేదుల వివాహప్రయోగము, డిటో ...	౧	౮	౦
౩౬.	యజుర్వేదుల ఆబ్దికమంత్రములు. డిటో ...	౦	౧౦	౦
౩౭.	పండిత మోతుమూలరువారి వేదాంత విషయకోపన్యాసత్రయము.	౧	౨	౦
౩౮.	The Hindu Religion. = హిందూమతమ్.	౦	౨	౦
౩౯.	What is Hindu Religion in English by Dewan Bahadur R. Raghunath Row Garu.	౦	౧	౦
౪౦.	హరిపదధ్యానబోధము. **No I.** ...	౦	౦	౬
౪౧.	హరిపదధ్యానబోధము. **No II.** ...	౦	౦	౬
౪౨.	స్తోత్రపాఠము. **No I.**	౦	౦	౬
౪౩.	స్తోత్రపాఠము. **No II.**	౦	౨	౦
౪౪.	ప్రార్థనను గురించిన యుపన్యాసము. ...	౦	౦	౬
౪౫.	బ్రాహ్మధర్మము, లేక, శ్రుతి స్మృతి సంగ్రహసారము, (వేదవాక్యములు, పదవిభాగ, ప్రతిపదార్థ, దండాన్వయ, తాత్పర్యములతోడ, మహర్షి-దేవేంద్రనాథ ఠాగోరుగారి ప్రణీతము.)	౦	౧౪	౦
౪౬.	బ్రహ్మోపాసనా, (ప-ప్ర-తా-) డిటో	౦	౧	౬
౪౭.	మహర్షి-దేవేంద్రనాథ ఠాగూరువారి యంత్యోపదేశము.	౦	౧	౦
౪౮.	విగ్రహారాధనము, రావుబహద్దరు-కం-వీ-పం-గారి ప్రణీతము.	౦	౧	౬
౪౯.	అభిజ్ఞానశాకుంతలము, (కాళిదాసుని నాటకమునకు తెలుగు) డిటో	౦	౧౨	౦
౫౦.	కామినీదుర్గుణదూషణము, తన్నివారణమార్గములు.	౦	౩	౦
౫౧.	శ్రీకృష్ణార్జున సంవాదంబను భగవద్గీతా యోగశాస్త్రము, పద్యకావ్యము. శ్రీ వేముగంటి-దత్తోజీపండిత ప్రణీతము.	౦	౮	౦
౫౨.	హిందూ మతాచార విషయకోపన్యాసములు. శ్రీ దగ్గిరాల-వేంకట సూర్యప్రకాశరావు పంతులు. బి-ఏ-గారి ప్రణీతము.	౦	౬	౦

... వారు పోస్టేజి మొదలైన కర్చులను